# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 250 | హైదరాబాద్ | సోమవారం 30-03-2026 | పేజీలు : 12 | వెల : 1.00




11లో

తమిళనాడు ఎన్నికలు
యూత్ కోసం విజయ్ స్పెషల్ అజెండా

## గల్ఫ్ దేశాలకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు.. కష్టకాలంలో అండగా నిలిచాయని ప్రశంస


11లో

- పశ్చిమాసియా సంక్షోభంలో భారతీయులను ఆదుకున్న గల్ఫ్ దేశాలు
- విమాన సర్వీసులు నిలిచినప్పుడు తరలింపునకు ప్రత్యేక ఏర్పాట్లు
- బలమైన దౌత్య సంబంధాల వల్లే ఇది సాధ్యమైందన్న ప్రధాని

## కేసీఆర్, హరీశ్ లను సీబీఐ ఇంకా ఎందుకు అరెస్ట్ చేయలేదు?

- కాళేశ్వరం కేసులో కేసీఆర్, హరీశ్‌రావుపై చర్యలు తీసుకోవడంలో కేంద్రం విఫలమైందని విమర్శ
- పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ సీట్లు, ఓట్లు పంచుకున్నాయని రేవంత్ రెడ్డి ఆరోపణ
- అక్రమ మైనింగ్‌పై ఇప్పటికే సీబీసీఐడీ విచారణకు ఆదేశించామని స్పష్టం చేసిన ప్రభుత్వం

11లో



## కృష్ణా తీరం.. విహంగ విహారం.. ప్రకృతి ప్రేమికులకు పండుగే

- పర్యాటకులను కట్టిపడేసే అందాలు
- కృష్ణ, నల్లమల మీదుగా హెలికాప్టర్ ప్రయాణం
- హైదరాబాద్ నుంచి సేవలు

11లో





11లో

## ట్రంప్‌కు వ్యతిరేకంగా 'నో కింగ్స్' నిరసనలు

- ఇరాన్ యుద్ధానికి వ్యతిరేకంగా అమెరికాలో 'నో కింగ్స్' ర్యాలీలు
- మిన్నెసోటాలో ప్రధాన కార్యక్రమం
- పాల్గొన్న ప్రముఖ గాయకుడు బ్రూస్ స్ప్రింగ్‌స్టీన్
- దేశవ్యాప్తంగా 90 లక్షల మంది పాల్గొన్నట్టు అంచనా

## గల్ఫ్ ప్రాంతాన్ని సురక్షితంగా దాటిన రెండు భారత నౌకలు


11లో

- భారత్ తీరం వైపు వస్తున్న రెండు భారీ ఎల్పీజీ నౌకలు
- సుమారు 94,000 టన్నుల ఎల్పీజీతో ప్రయాణం
- గల్ఫ్ ప్రాంతంలో భారత నావికులు, నౌకలు క్షేమంగా ఉన్నారని కేంద్రం ప్రకటన
- ఇప్పటివరకు 942 మంది భారత నావికుల తరలింపు

## ఆ బాధ్యతను లోకేశ్ కు అప్పగిస్తున్నా: సీఎం చంద్రబాబు

- టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం
- మంగళగిరిలో ఘనంగా వేడుకలు
- కార్యకర్తలను దూరంగా పెట్టే నేతలను తాను దూరంగా పెడతానన్న చంద్రబాబు
- పార్టీ కోసం కష్టపడే వారికే ప్రజాప్రతినిధులుగా అవకాశం కల్పిస్తామని హామీ
- కష్టపడే వారిని గుర్తించే బాధ్యతను నారా లోకేశ్ కు అప్పగించిన సీఎం



11లో


## మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలి... గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ నిరసన

- అక్రమ మైనింగ్ ఆరోపణలపై మంత్రి పొంగులేటిని తొలగించాలని బీఆర్ఎస్ డిమాండ్

11లో

## అటవీ భూమిలో 'నమిశ్రీ' అక్రమ సామ్రాజ్యం!

- అమాయకులను నట్టేట ముంచుతున్న వైనం..
- రూ. 1,000 కోట్ల సర్కారు భూమి స్వాహా.. పక్కా స్కెచ్‌తో కబ్జా పర్వం!
- అనుమతులు ఒకచోట.. నిర్మాణాలు మరోచోట.. ఇదీ 'అరియా' లీల!
- ఫోర్జరీ పత్రాలతో హెచ్ఎండీఏకు బురిడీ.. ఎఫ్ఐఆర్ ఉన్నా ఆగని పనులు!
- ముడుపుల మత్తులో మున్సిపల్, ఫారెస్ట్ అధికారులు..
- హైడ్రా రంగనాథ్, మున్సిపల్ శాఖ మాత్యులు సీ.ఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించి ఈ అవినీతి తంతును ఆపాలని స్థానిక ప్రజల డిమాండ్..



9లో






భారత శక్తి®

# భారత్ కు ఫుల్ ఎనర్జీ

గల్ఫ్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇంధన కొరత ప్రపంచ మార్కెట్లను అతలాకుతలం చేసింది. లక్షల కోట్ల సంపద ఆవిరైంది. చమురు, ఎల్‌పీజీ, ఎల్ఎన్‌జీ కొరత ఏర్పడింది. పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ తీవ్ర ఇబ్బందులు పడ్డాయి. మరోవైపు భారత్‌లో చమురు కొరత లేకపోయినా ఎల్‌పీజీ కొరత ఏర్పడింది. దీంతో కేంద్రం గృహ, కమర్షియల్ గ్యాస్ ధరలు పెంచింది. అయినా ఎల్‌పీజీ సరిపడా లేకపోవడంతో కమర్షియల్ సరఫరా నిలిపివేసింది. తాజాగా ఐదు రోజుల యుద్ధ విమరణ, భారత్ ఇరాన్‌తో జరిపిన చర్చలు, ఇరుదేశాల దౌత్య సంబంధాలతో హోర్ముజ్‌లో చిక్కుకున్న భారత నౌకలు భారత్‌కు వస్తున్నాయి. ఈ క్రమంలో భయాలను పటాపంచలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. రాబోయే 60 రోజులకు దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్‌కు ఎలాంటి లోటు ఉండదని, వంటగ్యాస్ (ఎల్‌పీజీ) సరఫరా కూడా యథావిధిగా సాగుతుందని స్పష్టం చేసింది.కేంద్ర పెట్రోలియం శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. దేశంలోని ప్రతీ పౌరుడి అవసరాలకు సరిపడా నిల్వలు ఉన్నాయి. వచ్చే 60 రోజులకు సరిపడా స్టాక్ సిద్ధంగా ఉంది. తర్వాతి రెండు నెలలకు అవసరమైన ముడిచమురు దేశానికి చేరుతోంది. హోర్ముజ్ జలసంధి మూతపడినా, ఇతర మార్గాల ద్వారా 70% క్రూడాయిల్ సరఫరా కొనసాగుతోంది. అమెరికా, రష్యా, ఆస్ట్రేలియా, ఇతర దేశాల నుంచి 8 లక్షల టన్నుల ఎల్‌పీజీ దిగుమతికి ఏర్పాట్లు జరిగాయి. వచ్చే నెల రోజుల వరకు ఎలాంటి ఇబ్బంది ఉండదు.ఇరాన్ యుద్ధం కారణంగా హోర్ముజ్ జలసంధి వద్ద ప్రతికూల పరిస్థితులు ఉన్నా, భారత్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న 41కి పైగా దేశాల నుంచి క్రూడాయిల్‌ను దిగుమతి చేసుకుంటోంది. ఇంతకు ముందు హోర్ముజ్ ద్వారా వచ్చిన దానికంటే ఎక్కువ ముడిచమురు ఇప్పుడు ఇతర మార్గాల్లో వస్తోంది. దేశంలోని అన్ని చమురు శుద్ధి కర్మాగారాలు (రిఫైనరీలు) వందశాతం కన్నా ఎక్కువ సామర్థ్యంతో పనిచేస్తున్నాయి.గ్యాస్ కొరత వస్తుందనే భయంతో ప్రజలు ముందే బుక్ చేసుకోవడం వల్ల తలెత్తింది. గత కొన్ని రోజులుగా డిమాండ్ ఒక్కసారిగా పెరిగింది. దీంతో కొన్ని ప్రాంతాల్లో తాత్కాలిక ఆలస్యం జరిగినా, సరఫరా వ్యవస్థ పూర్తి స్థాయిలో పనిచేస్తోంది. గృహ వినియోగదారులకు వంద శాతం ఎల్పీజీ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వం ధ్రువీకరించిందభారత్ ఇంధన భద్రత కోసం 85 శాతం క్రూడ్ ఆయిల్ దిగుమతిని 41కిపైగా దేశాల నుంచి కొనసాగిస్తోంది. రిఫైనరీలన్నీ వందశాతానికి పైగా సామర్థ్యంతో పనిచేస్తున్నాయి. మరోవైపు 8 లక్షల టన్నుల ఎల్‌పీజీ అమెరికా, రష్యా, ఆస్ట్రేలియా నుంచి వస్తోంది. దీంతో పెట్రోల్ 60 రోజులకు, డీజిల్ 90 రోజులకు సరిపడా నిల్వలు ఉన్నాయి.ప్రపంచంలో ఏం జరిగినా భారత ఇంధన భద్రతకు లోటు లేదని కేంద్రం స్పష్టం చేసింది. పశ్చిమాసియా యుద్ధ కారణంగా ఇంధన సంక్షోభం ఏర్పడింది. పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంకతోపాటు భారత్ కూడా ఇబ్బంది పడుతోంది. ఎల్‌పీజీ, సీఎన్‌జీ, ఎల్ఎన్‌జీ ఇబ్బందులు తలెత్తాయి. ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మూసివేయడంతో చమురు రవాణా ఆగిపోయింది. భారత్ దిగుమతి చేసుకునే చమురులో 40 శాతం ఈ సంధి గుండానే వస్తుంది. యుద్ధం ఇంకా పెరిగి జలసంధి పూర్తిగా మూసివేస్తే చమురు రవాణా పూర్తిగా నిలిచిపోతుంది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ప్లాన్ బి సిద్ధం చేస్తోంది.ఏప్రిల్ నెలకు 6 కోట్ల బ్యారెళ్ల ముడి చమురును రష్యా నుంచి దిగుమతి చేస్తూ భారత్ కొత్త ఒప్పందాలు ఖరారు. అమెరికా మినహాయింపుతో (30 రోజులు) తక్కువ ధరలకు సరఫరా భద్రపరుస్తోంది, ఇది దేశ ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది. దేశంలో 33 లక్షల టన్నులు పైగా చమురు, మార్కెటింగ్ కంపెనీలతో కలిపి 74 రోజుల అవసరానికి సరిపోయే స్టాక్ సిద్ధంగా ఉంది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరత లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది33 కోట్ల కుటుంబాలకు వంటగ్యాస్ అందేలా దేశీయ ఉత్పత్తి 25 శాతం పెంచారు. హోటళ్లు మూతలు, అధిక కొనుగోళ్లకు ప్రజలు ఆందోళన చెందకుండా పర్యవేక్షణ పెంచారు. చమురు దిగుమతి చేసుకునే దేశాల సంఖ్యను కూడా 27 నుంచి 41 దేశాలకు విస్తరించింది. సౌదీ, యూఏఈ పైప్‌లైన్లు, అమెరికా మార్గాలు ప్రత్యామ్నాయాలుగా పనిచేస్తున్నాయి. పీఎన్‌జీ విస్తరణకు ఆదేశాలు జారీ చేసింది.ప్లాన్ బీ వల్ల ఇంధన ధరలు అదుపులో ఉంటాయి. ఆర్థిక స్థిరత్వం కాపాడుకుంటుంది. రష్యా ఆధారం పెరగడం అమెరికా సంబంధాలకు సవాల్. కానీ, దౌత్య నైపుణ్యంతో భారత్ భద్రత పటిష్టం అవుతోంది. భవిష్యత్తులో వైవిధ్యీకరణ దీర్ఘకాల రక్షణగా మారుతుంది.

వ్యూహాత్మక నిల్వలు, వైవిధ్యీకృత దిగుమతి మార్గాలు, పూర్తి సామర్థ్యంతో నడుస్తున్న రిఫైనరీలు దేశాన్ని ఇంధన సంక్షోభం నుంచి కాపాడుతున్నాయి. ప్రజలు ధైర్యంగా ఉండి, పుకార్లకు భయపడకుండా సాధారణ వినియోగం కొనసాగించాలి.

# డీ లిమిటేషన్... ఎవరికి లాభం... ఎవరికి నష్టం

గుంటూరు, మార్చి 29(భారత శక్తి ) :

డీలిమిటేషన్. కేంద్రం ఇచ్చిన ఒకే ఒక్క స్టేట్‌మెంట్‌తో సీట్ల పెంపు ఆశలు పీక్స్‌కు చేరాయి. అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు పెరగడమే కాదు..ఉమెన్ రిజర్వేషన్లు కూడా అమలయ్యే సిచ్యువేషన్ ఉండటంతో..పార్టీల ఈక్వేషన్స్ మారుతున్నాయి. లీడర్ల లెక్కలు తారుమారయ్యే పరిస్థితి ఉందినియోజకవర్గాల పెంపు పొలిటికల్ హీట్‌ను పెంచుతోంది. లోక్ సభతో సహా అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలు పెరగనున్నాయి. ఇప్పటికే నిర్ణయం తీసుకున్న కేంద్రం.. ఈ పార్లమెంట్ సెషన్‌లోనే బిల్లును తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తోంది. వచ్చే ఎన్నికల నాటికి అసెంబ్లీ, ఎంపీ సీట్లు పెరగడం ఒక ఎత్తు అయితే..మహిళా రిజర్వేషన్లు కూడా అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. ఏపీలో నియోజకవర్గాల పునర్విభజనతో ప్రస్తుతమున్న 175 స్థానాలు 263కి చేరనున్నాయి. 25 లోక్‌సభ స్థానాలు 38 అవుతాయి. ఈ లెక్కన జిల్లాల వారీగా పెరిగే సీట్లపై లెక్కలు తెరమీదకు వస్తున్నాయ్.సామాజిక సమీకరణాలు..ఉమెన్ రిజర్వేషన్‌ల అమలు పవర్‌ను డిసైడ్ చేయటంలో కీరోల్ ప్లే చేయనున్నాయి. అధికారంలోకి రావటానికి మ్యాజిక్ ఫిగర్ 132 కానుంది. ప్రతిపక్ష హోదా దక్కాలంటే 26 స్థానాలు రావాల్సి ఉంటుంది. మంత్రివర్గ సభ్యుల సంఖ్య 39 వరకు ఉండనుంది. నియోజకవర్గాల పునర్విభజన, మహిళ కోటా ఇంప్లిమెంటేషన్..ఏపీ పొలిటికల్ సినారియోనే మార్చేయనుంఅదనంగా నియోజకవర్గాలు పెరుగుతున్నాయన్న ఆనందం ఒకవైపు ఉంటే, మహిళా రిజర్వేషన్లు నేతలను టెన్షన్ పెడుతున్నాయట. ఏపీలో అసెంబ్లీ సీట్లు 263కి పెరిగితే, ఇందులో 80 సీట్లు మహిళలకు రిజర్వ్ అయ్యే ఛాన్స్ ఉంది. ఉమెన్ కోటా అమలులోకి వస్తే ప్రస్తుతం ఎమ్మెల్యేలుగా ఉన్న చాలామంది నేతల నియోజకవర్గాల్లో రిజర్వేషన్లు మారే అవకాశం ఉంది. దాంతో నేతలు లెక్కల్లో బిజీ అయిపోయారు. నియోజకవర్గాల్లో జనాభా లెక్కలపై ఆరా తీస్తూ..ఏయే నియోజకవర్గాల్లో మహిళల ఓట్లు అత్యధికంగా ఉన్నాయో..ఎక్కడెక్కడ రిజర్వేషన్లు మారే అవకాశం ఉందో పరిశీలిస్తూ..ఇప్పటినుంచే అలర్ట్ అవుతున్నారట.2011 జనాభా లెక్కల ప్రకారం కేంద్రం డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టనుంది. ఇలా చూసినా పలువురు సీనియర్లు, ముఖ్యనేతల స్థానాలు మహిళలకు రిజర్వ్ అయ్యే పరిస్థితి కనిపిస్తోందని అంటున్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్, వైసీపీ అధినేత జగన్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో మహిళల ఓట్లు అత్యధికంగా ఉండటం ఉత్కంఠ రేపుతోంది.ఏపీలో ఓట్లపరంగా అతిపెద్ద నియోజకవర్గం భీమిలి. ఇక్కడ దాదాపు 3 లక్షల 55 వేల ఓట్లు ఉన్నాయి. ఇందులో సగానికి పైగా అంటే దాదాపు ఒక లక్షా 80 వేల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. గాజువాక, పెనమలూరు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గాలు కూడా ఓట్ల పరంగా భీమిలి తర్వాతి స్థానంలో నిలిచాయి. ఈ నియోజకవర్గాల్లో కూడా మహిళా ఓటర్లు అధికంగానే ఉన్నారని చెబుతున్నారు. డీలిమిటేషన్ తర్వాత గాజువాక, పెనమలూరు, విజయవాడ సెంట్రల్ సెగ్మెంట్లు కూడా మహిళలకు రిజర్వ్ అవుతాయా? అనేది చర్చగా ఉందఇక సీఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో మొత్తం 2 లక్షల 30 వేల మంది ఓటర్లు ఉండగా, ఇందులో మహిళా ఓటర్లు లక్షా 17వేల మంది. ఇక డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నియోజకవర్గం పిఠాపురంలో రెండు లక్షల 34 వేల ఓట్లు ఉంటే ఇందులో మహిళా ఓటర్లు 1.19 లక్షల మంది. మంత్రి నారా లోకేశ్ నియోజకవర్గం మంగళగిరిలో మొత్తం ఓటర్లు 2 లక్షల 95 వేలు. ఇందులో మహిళలు లక్షా 51 వేల మంది. ఇక మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ నియోజకవర్గం పులివెందులలో కూడా పురుషుల కంటే మహిళలే ఎక్కువగా ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. పులివెందులలో 2 లక్షల 34 వేల మంది ఓటర్లు ఉంటే.. అందులో లక్షా 19వేల మంది మహిళలు ఉన్నారు.రాష్ట్రంలోని మొత్త ఓటర్లలో సగం కంటే ఎక్కువగా మహిళలే ఓటర్లుగా ఉండటంతో..సీనియర్ లీడర్లకు రిజర్వేషన్ల జ్వరం పట్టుకున్నట్లు ఇన్‌సైడ్ టాక్. ఏపీలో చాలా నియోజకవర్గాల్లో మహిళా ఓటర్లు పురుషుల కంటే 2 నుంచి 4 శాతం అధికంగా ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. అందుకే సంక్షేమ పథకాలు, రాజకీయ సమీకరణాల్లో మహిళా ఓటు బ్యాంక్‌పై పార్టీలు, నేతలు ఎక్కువ ఫోకస్ చేస్తుంటారని అంటున్నారు. అయితే మహిళలు చట్ట సభలకు ప్రాతినిధ్యం వహించే అవకాశం ఏర్పడటంతో ఓవరాల్ పొలిటికల్ ఈక్వేషన్స్ మొత్తం మారిపోయే పరిస్థితి కనిపిస్తోంది.ఓ వైపు 175 అసెంబ్లీ సీట్లు 263కు పెరుగుతున్నాయన్న ఆనందం..కొత్త వారికి అవకాశం వస్తుందన్న ఆశలు..అలా ఉండగా..ఉమెన్ కోటా పార్టీలకు, లీడర్లకు టెన్షన్ పుట్టిస్తోంది. కంచుకోట లాంటి తమ నియోజకవర్గాల్లో రిజర్వేషన్లు మారితే పక్కనున్న మరో సెగ్మెంట్‌కు షిఫ్ట్ కావాల్సిన పరిస్థితి. అదే జరిగితే మరో నియోజకవర్గానికి మారితే గెలుపు అవకాశాలు అంత ఈజీగా ఉండకపోవచ్చు. పైగా మహిళలకు 80 సీట్లు రిజర్వ్ కానున్నాయి. 80 మంది బలమైన మహిళా నేతలను పోటీలో పెట్టి గెలిపించుకోవడం కూడా పార్టీలకు సవాల్‌గా మారనుంది. ఒకేసారి రెండు కీలక అంశాలు ఎన్నికల రేసును మార్చే పరిస్థితులు కనిపిస్తున్నాయి. డీలిమిటేషన్‌తో ఎవరి సీట్లు గల్లంతు కాబోతున్నాయో? మహిళా రిజర్వేషన్లతో ఎవరి సీటుకు ఎసరు వస్తుందో..? అటు డీలిమిటేషన్..ఇటు ఉమెన్ కోటా ఎన్నికల ఫలితాలను ఎలా డిసైడ్ చేస్తాయో చూడాలి మరి.

# బంగారు తవ్వకాలు షురూ...

కర్నూలు, మార్చి 29(భారత శక్తి ) :

భారతదేశం ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బంగారు వినియోగదారు అయినప్పటికీ, మన దేశీయ ఉత్పత్తి చాలా తక్కువగా ఉంది. ఈ లోటును భర్తీ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య సౌకర్యాలను అభివృద్ధి చేసేందుకు నిర్వాహక సంస్థ కృషి చేస్తోంది. అతిపెద్ద దిగుమతి వస్తువుగా ఉన్న బంగారం విషయంలో భారతదేశం స్వయం సమృద్ధి దిశగా సాగడానికి జొన్నగిరి ప్రాజెక్టు ఒక దిక్సూచిగా నిలవనుంది. కర్నూలు



వేదికగా ఒక చారిత్రాత్మక అడుగు పడబోతోంది. కర్నూలు జిల్లా తుగ్గలి మండలంలోని జొన్నగిరి, ఎర్రగుడి, పగిడిరాయి గ్రామాల్లో విస్తరించి ఉన్న ఈ గని, భారతదేశపు మొట్టమొదటి భారీ ప్రైవేట్ గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టుగా అవతరించింది.ఈ ప్రాజెక్టును జియో మైసూర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చేపట్టింది. ఇందులో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ లో లిస్టెడ్ కంపెనీ అయిన డెక్కన్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ కీలక భాగస్వామిగా ఉంది. 2025 జూన్-జూలై నాటికి అవసరమైన పర్యావరణ అనుమతులు పొందిన ఈ ప్రాజెక్టు, ఇప్పటికే ట్రయల్ రన్ ప్రారంభించింది. నవంబర్ 2025 నాటికి పూర్తిస్థాయి వాణిజ్య ఉత్పత్తి ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుంది.ప్రారంభ దశలో ఏటా సుమారు 750 కిలోల నుంచి 900 కిలోల శుద్ధి చేసిన బంగారాన్ని ఉత్పత్తి చేయాలని భావిస్తున్నారు. రాబోయే 2-3 ఏళ్లలో ఈ సామర్థ్యాన్ని ఏటా 1 టన్నుకు పెంచే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా మొదటి ఏడాదిలోనే దాదాపు 300 నుంచి 350 కోట్ల రూపాయల ఆదాయం సమకూరవచ్చని అంచనా. ప్రస్తుతం భారత్ ఏటా కేవలం 1.5 టన్నుల బంగారాన్ని మాత్రమే ఉత్పత్తి చేస్తోంది. జొన్నగిరి గని అందుబాటులోకి వస్తే దేశీయ ఉత్పత్తి దాదాపు రెట్టింపు అవుతుంది.ఈ ప్రాజెక్టు సక్సెస్ వెనుక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వేగవంతమైన అనుమతులు , మౌలిక సదుపాయాల కల్పన ప్రధాన పాత్ర పోషించాయి. ఓపెన్ పిట్ మైనింగ్ ద్ధతిలో అత్యాధునిక సాంకేతికతను వాడుతూ, పర్యావరణ నియమాలను పాటిస్తూ ఈ తవ్వకాలు జరుగుతున్నాయి. ఈ గని సుమారు 15 ఏళ్ల పాటు నిరంతరంగా బంగారాన్ని ఉత్పత్తి చేసే సామర్థ్యం కలిగి ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానికంగా సుమారు 300 మందికి ప్రత్యక్షంగా, మరో 300 మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. అంతేకాకుండా, గని చుట్టుపక్కల గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, విద్య, జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరి వేదికగా భారీ ఎత్తున బంగారు గనుల తవ్వకం ప్రాజెక్టు పట్టాలెక్కుతోంది. కర్ణాటకలోని కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ తరహాలో, భారతదేశపు తదుపరి అతిపెద్ద బంగారు గనిగా అవతరించబోతోంది. జియో మైసూర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ నేతృత్వంలో సాగుతున్న ఈ ప్రాజెక్టు, అత్యాధునిక సాంకేతికతతో దేశీయంగా బంగారు ఉత్పత్తిని పెంచడమే లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ ప్రాజెక్టుకు సంబంధించి ప్రభుత్వం వేగంగా ఇస్తున్న అనుమతులు , పారదర్శకమైన విధానాలు పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని నింపుతున్నాయి. దశాబ్దాలుగా నత్తనడకన సాగిన ఈ గనుల తవ్వకం అంశంపై, ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి మౌలిక సదుపాయాల కల్పన , అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసింది. ఇది కేవలం ఒక మైనింగ్ ప్రాజెక్టు మాత్రమే కాకుండా .. జాతీయ ప్రాధాన్యమున్న ప్రాజెక్టుగా గుర్తిస్తున్నారు.జొన్నగిరి గోల్డ్ ప్రాజెక్టు ద్వారా ఏటా సుమారు 750 కిలోల బంగారాన్ని ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే, స్థానికంగా వేలాది మందికి ఉపాధి లభించడమే కాకుండా, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు పెద్ద ఎత్తున ఆదాయం సమకూరనుంది. అనుబంధ పరిశ్రమల ఏర్పాటుతో ఈ ప్రాంతం పారిశ్రామిక హబ్‌గా మారే అవకాశం ఉంది. ఈ గోల్డ్ మూమెంట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో పెంచుతోంది. గనుల తవ్వకంలో పర్యావరణ నియమాలను పాటిస్తూనే, పారిశ్రామికాభివృద్ధికి పెద్దపీట వేయడం ద్వారా రాష్ట్రం పెట్టుబడులకు స్వర్గధామంగా మారుతోంది. దేశ అవసరాలకు తగ్గట్టుగా బంగారు దిగుమతులను తగ్గించి, స్వయం సమృద్ధి దిశగా అడుగులు వేయడంలో జొన్నగిరి కీలక పాత్ర పోషించనుందని భావిస్తున్నారు.

# అరవశ్రీధర్ కు నో టిక్కెట్... సింగిల్ టైమ్ ఎమ్మెల్యేలు

కడప, మార్చి 29(భారత శక్తి ) :

రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వ్యవహారాన్నిజనసేన నాయకత్వం పక్కన పెట్టేసినట్లే కనపడుతుంది. అది పూర్తిగా వారి వ్యక్తిగత వ్యవహారంగా పరిగణించి ఇక వదిలేయాలని నిర్ణయించుకున్నట్లు కనపడుతుంది. అరవ శ్రీధర్ పై ఆరోపణలు వచ్చినప్పుడు హడావిడిగా కమిటీని నియమించిన జనసేన నాయకత్వం తర్వాత మాత్రం ఆ ఊసే ఎత్తడం లేదు. వివాహేతర సంబంధాల విషయంలో పార్టీకి ఏం సంబంధం ఉంటుందని అంటున్నారు. అందుకే చూసీ చూడనట్లు వదిలేయాలని నిర్ణయించుకుందని అందుతున్న సమాచారం మేరకు తెలుస్తోంది.ఈ వ్యవహారంపై నియమించిన కమిటీ ఇంత వరకూ పవన్ కల్యాణ్ కు నివేదిక అందించిందో లేదో తెలియదు. పవన్ కల్యాణ్ నియమించిన త్రిసభ్య కమిటీ నెలలు గడుస్తున్నా చర్యలు తీసుకోకపోవడంపై



బయట నుంచి వచ్చే విమర్శలను పెద్దగా పట్టించుకోవడం లేదు. మరొకవైపు అరవ శ్రీధర్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నప్పటికీ, ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఎమ్మెల్యేగా ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనడంలో ఎటువంటి తప్పులేదని, అయితే తాము పార్టీ కార్యక్రమాలకు మాత్రం దూరంగా ఉంచుతున్నామని జనసేన నేతలు చెబుతున్నారు.అరవ శ్రీధర్ పై రోజుకొక వీడియోను ఆ యువతి విడుదల చేస్తూనే ఉంది. పార్టీకి కొంత ఇబ్బందికరంగా మారినప్పటికీ తాము పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని నిర్ణయించామని, ప్రభుత్వ కార్యక్రమాలకు ఎమ్మెల్యే హోదాలో హాజరవుతున్నారని జనసేన నేతలు వాదిస్తున్నారు. జరుగుతున్న పరిణామాలను బట్టి చూస్తుంటే అరవ శ్రీధర్ వ్యవహారాన్ని చూసీ చూడనట్లు ముగించడమే మేలన్న అభిప్రాయం పార్టీ నాయకత్వంలో కనపడుతుంది. అయితే ఈసారి మాత్రం ఎన్నికల్లో దూరంగా ఉంచేందుకు పవన్ కల్యాణ్ నిర్ణయించారని, అప్పటి వరకూ ఓపిగ్గా చూడమని రైల్వే కోడూరు జనసేన నేతలు చెబుతున్నారు.

## పీఎన్ జీ వాడితే లాభం, ఆదాయం

# ప్రమోషన్ ప్రారంభించిన ఏపీ సర్కార్

విజయవాడ మార్చి 29(భారత శక్తి ) :

అమెరికా, ఇరాన్ యుద్ధం ప్రభావంతో ముడిచమురుతో పాటు ఎల్పీజీ సిలిండర్ల సరఫరాకు అవాంతరాలు తలెత్తాయి. ఈ పరిస్థితుల్లో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎల్పీజీ కనెక్షన్ల నుంచి పీఎన్జీ కనెక్షన్లకు మారేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్న చంద్రబాబు ప్రభుత్వం తాజాగా వారికి సబ్సిడీ బెనిఫిట్స్ అందించాలని నిర్ణయం తీసుకుంది. ఖౌఊ కనెక్షన్‌కు మారినప్పటికీ లబ్ధిదారులకు దీపం పథకం వర్తింపజేసి నగదు వారి ఖాతాల్లో రూ.2400 జమచేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. పీఎన్జీ కనెక్షన్‌కు మారుతున్నందుకు కేంద్రం ఇచ్చే రూ.500 రాయితీ కూడా లభించనుంది. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా రానున్న నెల రోజుల్లో లక్షకు పైగా పైప్డ్ నేచురల్ గ్యాస్ కనెక్షన్లు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. వెలగపూడి సచివాలయంలో జరిగిన మీడియాతో ఆయన మాట్లాడుతూ.. విజయవాడ, గుంటూరు, నెల్లూరు, కాకినాడ, విశాఖపట్నం, తిరుపతి వంటి ప్రధాన నగరాల్లో ఎల్పీజీ సిలిండర్ల వినియోగదారులను పీఎన్జీ వైపు మళ్లించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని వివరించారు. ఈ నగరాల్లో 10 లక్షల పీఎన్జీ కనెక్షన్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. అపార్ట్‌మెంట్లు, పారిశ్రామిక యూనిట్లు ఈ సౌకర్యాన్ని వినియోగిస్తే కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహకాలు కూడా లభిస్తాయని పేర్కొన్నారుప్రముఖ పుణ్యక్షేత్రాలైన తిరుమల తిరుపతి, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం, శ్రీకాళహస్తి, సింహాచలం, అన్నవరం దేవస్థానాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్న క్యాంటీన్లకు కూడా ఖౌఊ కనెక్షన్లు మంజూరు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు, దరఖాస్తు చేసుకున్న 24 గంటల్లోనే అపార్ట్‌మెంట్లు, హోటళ్లు, పారిశ్రామిక యూనిట్లకు కనెక్షన్లు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని, అవసరమైతే ఇందుకోసం 'ఆటోమేటిక్ పర్మిషన్ సిస్టమ్'ను తీసుకువస్తామని స్పష్టం చేశారు.గత ప్రభుత్వ హయాంలో జీఎస్టీని 5 శాతం నుండి 25 శాతానికి పెంచడం వల్లే పీఎన్జీపై ప్రజలు ఆసక్తి చూపలేదని మంత్రి నాదెండ్ల మనోహర్ విమర్శించారు. ఇకపై 'దీపం' పథకం కింద ఇచ్చే సబ్సిడీని పీఎన్జీ వినియోగదారులకు కూడా వర్తింపజేస్తామని ప్రకటించారు. ఖౌఊ వినియోగదారులకు నిబంధనల మేరకు 2 నెలలకు ఒకసారి సబ్సిడీ ప్రయోజనం అందే విధంగా మార్పులు చేయనున్నట్లు వెల్లడించారు. ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లకు సమానమైన రూ. 2400 నగదును పీఎన్జీ వినియోగదారుల ఖాతాల్లోకి డీబీటీ ద్వారా జమ చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 94 లక్షల మంది దీపం పథకం లబ్ధిదారులు ఉన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న గ్యాస్ కొరత వార్తలను మంత్రి తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ఎక్కడా గ్యాస్ కొరత లేదని, ప్రతిరోజూ సుమారు 2.70 లక్షల నుండి 2.80 లక్షల సిలిండర్లు సరఫరా అవుతున్నాయని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. వదంతుల కారణంగా ప్రజలు అనవసరంగా గ్యాస్ బుక్ చేయడంతో కొంత ఒత్తిడి పెరిగిందని, ప్రస్తుతం పరిస్థితి చక్కబడిందని ఆయన వివరించారు. ఎవరైనా బ్లాక్ మార్కెట్‌కు పాల్పడినా లేదా అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరవ్ గౌర్ కూడా పాల్గొన్నారు.

=================

# కంట్రోల్ తప్పుతున్న కొలికపూడి


విజయవాడ, మార్చి 29(భారత శక్తి ) :



కొలికపూడి శ్రీనివాసరావు పార్టీ కంట్రోల్ తప్పారు. ఎన్నిసార్లు హెచ్చరించినా ఆయనలో మార్పు రావడం లేదని పార్టీ నాయకత్వం భావిస్తుంది. తిరువూరులో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, పార్లమెంటు సభ్యుడు కేశినేని చిన్నిల మధ్య వార్ కు ఫుల్ స్టాప్ పడనట్లే కనిపిస్తుంది. తన నియోజకవర్గంలో బెల్ట్ షాపులు నడుపుతున్నారని, మద్యం దుకాణాల యజమానులు సిండికేట్ గా ఏర్పడి లిక్కర్ బాటిల్ పై ఎమ్మార్పీ కంటే ఇరవై నుంచి ముప్పయి రూపాయలకు మద్యం దుకాణాల్లో అమ్ముతున్నారని, బెల్ట్ షాపుల్లో క్వార్టర్ బాటిల్ యాభై రూపాయలకు పైగానే విక్రయిస్తున్నారని ట్వీట్ చేయడం మరొకసారి పార్టీలో చర్చనీయాంశంగా మారింది.ఇది ఎంపీ అనుచరులను ఉద్దేశించి చేసిన ట్వీట్ అని ప్రత్యర్థులుకూడా చెబుతున్నారు. ఎక్సైజ్ అధికారులు కూడా తిరువూరు నియోకవర్గంలో మద్యం దుకాణాల యజమానులతో కుమ్మక్కయ్యారని ఆయన ఆరోపించారు.ఒక రకంగా ప్రభుత్వ వైఫల్యాలను కొలికపూడి చేస్తున్న విమర్శలు తెలుగుదేశం పార్టీని ఇరకాటంలోకి పెడుతున్నాయి.అలాగే పార్టీ పరువును మరింతగా బజారున పడనుంది. ఎప్పటికప్పుడు తాను మారానని, తాను హైకమాండ్ చెప్పినట్లే నడుచుకుంటానని చెబుతూనే కొలికపూడి కంట్రోల్ తప్పుతుండటం మరోసారి చర్చనీయాంశమైంది.కొలికపూడి శ్రీనివాసరావు విషయంలో చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడాన్ని కూడా కొందరు నేతలు సోషల్ మీడియా వేదికగా తప్పుపడుతున్నారు. ఎన్నిసార్లు హెచ్చరించినా అప్పటికప్పుడు తగ్గినట్లే కనపడుతూ మళ్లీ చెలరేగి పోతుండటంతో పార్టీ నాయకత్వం కూడా ఏమీ చేయలేకపోతుందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. కొలికపూడిని ఇలా వదిలేస్తే మిగిలిన నేతలకు భయం లేకుండా పోతుందని కొందరు వ్యాఖ్యానిస్తుండగా, కొలికపూడి శ్రీనివాసరావు చేసిన కామెంట్స్ లో తప్పేముందని మరికొందరు ప్రశ్నిస్తున్నారు. జరుగుతున్న తప్పులను ప్రభుత్వం సరిదిద్దుకుంటే వచ్చే ఎన్నికల్లో విజయం లభిస్తుందని కూడా మరికొందరు సూచిస్తున్నారు. మొత్తం మీద కొలికపూడి వ్యవహారం మరోసారి టీడీపీలో హాట్ టాపిక్ గా మారింది.

# భారంగా మారుతున్న రోజా

తిరుపతి, మార్చి 29(భారత శక్తి ) :



మాజీ మంత్రి ఆర్కే రోజా వంటి వారితో వైసీపీకి లాభం కంటే నష్టమే ఎక్కువగా జరుగుతుంది. ఇటీవల ఆమె చంద్రబాబు సతీమణి భువనేశ్వరి పై చేసిన వ్యాఖ్యలతో పార్టీకి నష్టమేనంటున్నారు. రోజా ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారన్నారని, ఆమెను అదుపులో పెట్టాల్సిన పార్టీ నాయకత్వం చూసీ చూడనట్లు వ్యవహరిస్తే మరింత డ్యామేజీ కాక తప్పదని హెచ్చరిస్తున్నారు. అనవసర విషయాల్లో వేలుపెట్టడం రోజాకు అలవాటు. సినిమా డైలాగుల్లా రాజకీయనేతలు మాట్లాడితే అవి వికటిస్తాయని అంటున్నారు. పాలు పితకడం వంటి వ్యాఖ్యలతో వైసీపీకి మరింత నష్టం చేకూరిందని అంటున్నారు.వైసీపీకి మాజీ మంత్రి రోజా రోజురోజుకూ భారంగా మారుతున్నారు. నేతల అరెస్ట్ లతో కాస్తో కూస్తో వైసీపీకి సానుభూతి లభిస్తుందని భావిస్తే, రోజా తరచూ చేస్తున్న వ్యాఖ్యలతో అవి కనపడకుండా పోతున్నాయని, రోజా వ్యాఖ్యలను ఎవరూ హర్షించకపోవడమే కాకుండా ప్రజలను పార్టీకి మరింత దూరం చేసే విధంగా ఉందని అంటున్నారు. రోజా లాంటి నేతల నోళ్లను కొన్నాళ్లపాటు అదుపులో పెట్టకపోతే జగన్ కు వచ్చే ఎన్నికల్లోనూ తీరని నష్టం జరుగుతుందన్న విశ్లేషణలు కూడా వెలువడుతున్నాయి. కానీ రోజా విషయంలో జగన్ ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో ఆమె మరింత రెచ్చిపోతున్నారు.ఆర్కే రోజా తొలుత తనను అరెస్ట్ చేస్తారేమోనని భయపడి కొన్నాళ్లు రాజకీయాలకు దూరంగా ఉన్నారు.కానీ తనపై ఎలాంటి కేసులు నమోదు కాకపోవడంతో పాటు కూటమి ప్రభుత్వం కూడా చూసీ చూడనట్లు వదిలేయడం వల్ల రోజా ఇష్టారాజ్యంగా చెలరేగిపోతున్నారని అంటున్నారు. అధికార పార్టీ కొద్దో గొప్పో వస్తున్న వ్యతిరేకతను రోజా లాంటి నేతలు తమ మాటలతో కప్పిపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్న అభిప్రాయం వైసీపీ నేతల్లోనూ వ్యక్తమవుతుంది. ఇప్పటికైనా జగన్ రోజాను కట్టడి చేయకపోతే వైసీపీకి రానున్న కాలంలో మరింత ఇబ్బందులు తప్పవంటున్నారు.

=================

# జనగణనకు అంతా సిద్ధం

హైదరాబాద్, మార్చి 29(భారత శక్తి ) :

దేశవ్యాప్తంగా త్వరలో ప్రారంభం కానున్న జనగణన 2027 ప్రక్రియపై కేంద్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ భారీ ప్రక్రియలో పాల్గొనే అధికారులు, ఎన్యుమరేటర్లు ప్రజలతో ప్రవర్తించే తీరుపై రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (ఆర్జీఐ) కఠినమైన నిబంధనలను విధించింది. ముఖ్యంగా ప్రజలను వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టేలా లేదా అభ్యంతరకరమైన ప్రశ్నలు వేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించిందజనగణన సమయంలో ఉద్దేశపూర్వకంగా ప్రజలను అసంబద్ధమైన, ఇబ్బందికరమైన లేదా అభ్యంతరకరమైన ప్రశ్నలు అడిగే అధికారులకు జైలు శిక్ష తప్పదని రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్ మృత్యుంజయ కుమార్ నారాయణ్ హెచ్చరించారు. ఈ మేరకు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేశారు. జనగణన చట్టం ప్రకారం.. విధుల్లో ఉండి ప్రజలను వేధించేలా ప్రవర్తించే అధికారులకు రూ.1,000 జరిమానాతో పాటు మూడేళ్ల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉందని ఆయన గుర్తు చేశారు. నేరం తీవ్రతను బట్టి జరిమానా, శిక్ష, కొన్ని కేసుల్లో రెండూ విధించే అవకాశం ఉందని తెలిపారు.సాధారణంగా జనగణన సమయంలో అధికారులు అడిగే కొన్ని ప్రశ్నలు ప్రజలను అసౌకర్యానికి గురి చేస్తాయనే ఫిర్యాదులు గతంలో వినిపించాయి. ఈ నేపథ్యంలోనే జనగణన ప్రక్రియ పారదర్శకంగా, హుందాగా సాగాలని కేంద్రం భావిస్తోంది. అధికారులు కేవలం నిర్దేశించిన ఫారమ్‌లలో ఉన్న ప్రశ్నలను మాత్రమే అడగాలని, వ్యక్తిగత విమర్శలు లేదా అనవసరమైన ఆరా తీయడం వంటివి చేయకూడదని ఆదేశాలు జారీ చేసింది.

జనగణన ద్వారా సేకరించిన సమాచారం అత్యంత వ్యక్తిగతమైనదని, దీనిని కాపాడాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని కేంద్రం స్పష్టం చేసింది. కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాల ముందస్తు అనుమతి లేకుండా.. సేకరించిన సమాచారాన్ని బయటి వ్యక్తులకు లేదా సంస్థలకు బహిర్గతం చేయడం తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుందని పేర్కొంది. సమాచార గోప్యతను ఉల్లంఘించే అధికారులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్జీఐ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.మరోవైపు తొలిసారిగా జనగణనలో కుల గణనను కూడా చేర్చనున్న సర్కారు.. వీటి నిర్వహణ కోసం రూ. 11,718 కోట్ల బడ్జెట్‌ను ఆమోదించింది. స్వాతంత్ర్యం తర్వాత జరగనున్న 16వ జనాభా గణన పూర్తిగా డిజిటల్ పద్ధతిలో జరగనుండగా.. పౌరులకు స్వీయ గణన ఎంపికను కూడా అందిస్తోంది.

# గెలుపు నిర్ణయించేది వారే...

కోల్ కత్తా, మార్చి 29(భారత శక్తి ) :

సరిగ్గా నెల రోజుల తర్వాత ఎన్నికలు జరుగనున్నాయి. తృణమూల్ కాంగ్రెస్ నాలుగోసారి విజయం సాధించాలనిచూస్తోంది. బీజేపీ తృణమూల్‌కు బ్రేక్ వేయాలని చూస్తోంది. బెంగాల్ రాజకీయాలను శాసించే కీలకమైన శక్తి ముస్లిం సమాజం. బెంగాల్ రాజకీయాలను ఏడు దశాబ్దాలుగా శాసిస్తున్నారు.పశ్చిమ బెంగాల్‌లో ముస్లిం జనాభా 1951లో 19.6 శాతం ఉండేవారు. ప్రస్తుతం 33 శాతానికి పెరిగారు. అంటే దాదాపు రెంట్టింపు అయ్యారు. 85 స్థానాల్లో వీరే విజేతలను నిర్ణయిస్తారు, మరో 30?40 సీట్లలో ప్రభావం చూపుతారు. మొత్తం 120 నియోజకవర్గాల్లో వారి ఆధిపత్యం రాజకీయాలను శాసిస్తుంది.ముర్షిదాబాద్‌లో 46 శాతం, మాల్దాలో 51 శాతం, పశ్చిమ దినాజ్‌పూర్‌లో 50 శాతం, వీర్‌భూమిలో 50 శాతం, దక్షిణ 24 పర్గణాల్లో 30 శాతం ముస్లిం ఓటర్లు ఉన్నారు. ఈ ప్రాంతాల్లో 85 స్థానాల్లో ముస్లిం అభ్యర్థులనే పార్టీలు బరిలో దింపుతాయి. వారే గెలుస్తారు. మరో 30 స్థానాల్లో ముస్లింల మద్దతుతో ఇతర మతాల అభ్యర్థులు గెలుస్తారు. ముస్లింలు ఓట్లు వేయకుంటే ఓడిపోతారు.దేశ విభజన తర్వాత కాంగ్రెస్, తర్వాత కమ్యూనిస్టుల వైపు ముస్లిం ఓట్లు మళ్లాయి. భూసంస్కరణలు, పాఠ్యపుస్తకాల మార్పులు, ఓబీసీలో 66 ముస్లిం కులాలు చేర్చడం ద్వారా వారిని బలోపేతం చేశారు. 2011 నుంచి తృణమూల్ వైపు మళ్లారు. ఇటీవల 36 ఉపకులాలను బీసీలో చేర్చి 35 ముస్లింలవి, ఉ ర్దూ రెండో అధికారిక భాషగా గుర్తింపు, ఇమామ్‌లకు వేతనాలు ప్రకటించింది. 2006లో కమ్యూనిస్టులు 102, 2021లో ఖీఓఇ 95 సీట్లు ఈ ఓట్లతోనే గెలిచాయి.ఎంఐఎం, ఐఎస్ఎఫ్ (ఇమామ్ అబ్బాస్), ఆల్ జనతా ఉనయన్ (మాజీ ఎంపీ ప్రారంభం) పార్టీలు ఈసారి అభ్యర్థులను పోటీలో దించాయి. ముస్లిం బలంగా ఉన్న ప్రాంతాల్లో వీటి ప్రభావం టీఎంసీ సీట్లను 20 వరకు తగ్గించే అవకాశం ఉంది.ఈసారి ఎన్నికల్లో టీఎంసీకి బీజేపీ బ్రేక్ చేయాలని చూస్తోంది, ముస్లిం ఓట్ల చీలిక ఇందుకు దోహదపడే అవకాశం ఉంది. 20 మంది ముస్లింలు గెలిస్తే ఫలితాలు మారతాయి. ముస్లిం పార్టీల పోటీ ఓటు బ్యాంకును విభజించి, బెంగాల్ రాజకీయాల్లో కొత్త అధ్యాయం రాస్తాయి.

=================

## గాలివాన బీభత్సం.. అగ్ని ప్రమాదం

అదిలాబాద్ మార్చి 29(భారత శక్తి ) :, ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం రాత్రి వీచిన బలమైన గాలుల కారణంగా, టీచర్స్ కాలనీలోని హనుమాన్ మందిరంలో రామనవమి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం వద్ద అగ్నిప్రమాదం సంభవించింది. సాయంత్రం సమయంలో గాలి దుమారం తీవ్రమవడంతో, అన్నదాన కార్యక్రమం కోసం ఏర్పాటు చేసిన పొయ్యిలోని నిప్పురవ్వలు ఎగిసిపడి, అక్కడ ఉన్న టెంటు పూర్తిగా అగ్నికి ఆహుతైంది. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక శాఖ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని తెలిసింది.

## యుద్ధం... పర్యాటకానికి ఊతం

హైదరాబాద్, మార్చి 29(భారత శక్తి ) :

భారత్ అత్యంత సుందరమైన దేశం. మన దేశంలో చారిత్రక, పర్యాటక ప్రదేశాలు చాలా ఉన్నాయి. ఏటా లక్షల మంది మన దేశానికి పర్యాటకులుగా వస్తున్నారు. మన దేశీయులు కూడా ఏటా సెలవుల్లో పర్యాక, పుణ్యక్షేత్రాల దర్శనానికి వెళ్తుంటారు. మన దేశం నుంచి కూడా విదేశాలకు వెళ్తుంటారు. అయితే తాజగా పశ్చిమాసియా యుద్ధ భయాలు గల్ఫ్ దేశాల సందర్శనలకు బ్రేక్ పడింది. 40?50 శాతం పర్యాటకులు తగ్గారు. భద్రతా ఆందోళనలతో విమాన టికెట్లు, హోటళ్ల రద్దులు పెరిగాయి. దీని ప్రభావంతో భారతీయుల వేసవి ప్రణాళికలు మారుతున్నాయహిమాచల్, ఉత్తరాఖండ్, లద్దాఖ్ ప్రాంతాల్లో బుకింగులు 30 శాతం పుంజుకున్నాయి. రిషికేశ్, షిల్లాంగ్, మనాలీలో చల్లని వాతావరణం వేసవి సెలవులకు ఆకర్షణగా మారాయి. 65% పర్యాటకులు దేశీయ ప్రదేశాలను ఎంచుకుంటున్నారు.దేశంలో 23 శాతం మంది ఆధ్యాత్మిక కేంద్రాల వైపు మొగ్గు చూపుతున్నారు. హరిద్వార్, బద్రీనాథ్, కైలాస్ మానసరోవర్ మార్గాలు జనాదరణ పొందుతున్నాయి. ఈ మార్పు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలకు పునరుజ్జీవనం తీసుకొస్తోంది.ఇక విదేశాలకు వెళ్లాలనుకునేవారు గల్ఫ్ దేశాలకు ప్రత్యామ్నాయంగా వియత్నాం, నేపాల్, శ్రీలంక, థాయ్‌లాండ్, ఇండోనేసియా వెళ్లేందుకు ప్లాన్ చేసుకుంటున్నారు. దీంతో ఆయా దేశాలకు టూర్ డిమాండ్ 25 శాతం పెరిగింది. ట్రావెల్ ఏజెన్సీలు ఈ దేశాల్లో ప్యాకేజీలను తగ్గించి, భారతీయులను ఆకర్షిస్తున్నాయి.స్వదేశ పర్యటన పెరుగుదల హోటళ్లు, రవాణా, స్థానిక వ్యాపారాలకు రూ.15 వేల కోట్ల ఆదాయం వస్తుంది. గల్ఫ్ రద్దులు దేశీయ టూరిజానికి బూస్ట్ ఇచ్చింది. టోల్ ఫీజు పెరుగుదల, మొహర్ ప్రమాదాలు సవాళ్లుగా మిగిలాయి. దీర్ఘకాలంలో ఇది టూరిజం వైవిధ్యీకరణకు దారి తీస్తుంది.

## ఆ సింగిల్ రోడ్డు లో పొంచివున్న ప్రమాదాలు

ఏలూరు మార్చి 29(భారత శక్తి ) :

ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గ పరిధిలో జీలకర్రగూడెం మొక్కజొన్న ఫ్యాక్టరీ నిర్లక్ష్యం కారణంగా మొక్కజొన్న లోడుతో వచ్చిన లారీలకు ఎటువంటి పార్కింగ్ సదుపాయం కల్పించకుండా నిర్లక్ష్యంగా లారీలను జీలకర్రగూడెంనుండి కామవరపుకోట రహదారి వెంబడి వందల కొద్ది లారీలను నిలుపుదల చేస్తున్నారు. అటుగా వస్తున్న వాహనదారులకు అసౌకర్యాన్ని కలుగుతోంది. సింగిల్ లైన్ రోడ్ కావడంతో ఎదురుగా వస్తున్న వాహనాలను ఒక పక్కకు వెళ్లే అవకాశం లేకుండా వరుసగా లారీలు ఉండడం వలన ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది అంతేకాకుండా రాత్రి వేళల్లో ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉంది. కనీసం అధికారులు కన్నతైన చూడటం లేదు ఇకనైనా అధికారులు చర్యలు తీసుకొని వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.

## మద్యం మత్తులో గొంతు కోసుకున్న యువకుడిని కాపాడిన 108 సిబ్బంది

అసిఫాబాద్ మార్చి 29(భారత శక్తి ) :, తాగిన మైకంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడి గొంతు కోసుకున్న దుర్గం వెంకటేష్ అనే యువకుడిని 108 అంబులెన్స్ సిబ్బంది చాకచక్యంగా కాపాడారు.

# టెన్త్ ఎగ్జామ్స్ యథావిధిగా ఉంటాయి

## క్లారిటీ ఇచ్చిన విద్యా కమిషన్

హైదరాబాద్, మార్చి 29(భారత శక్తి ) :

తెలంగాణలో టెన్త్ బోర్డ్ ఎగ్జామ్స్ జరుగుతున్న సమయంలో వచ్చే ఏడాది నుంచి వీటిని రద్దు చేస్తారని సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. తెలంగాణలో సెకండరీ స్కూల్ సర్టిఫికేట్ పరీక్షలను రద్దు చేస్తున్నారనే వదంతులపై తెలంగాణ విద్యా కమిషన్ క్లారిటీ ఇచ్చింది. ప్రభుత్వ పరిశీలనలో అటువంటి ప్రతిపాదనేదీ లేదని ఎఇఅ సభ్యుడు ప్రొఫెసర్ విశ్వేశ్వర్ రావు పేర్కొన్నారు. తెలంగాణ విద్యా విధానం 2026 విధాన పత్రాన్ని విడుదల చేసిన తర్వాత తెలంగాణలో ూూఅ పరీక్షల రద్దుపై పుకార్లు మొదలయ్యాయి. ఆ డాక్యుమెంట్‌లో ఎస్ఎస్‌సి బోర్డును ఇంటర్మీడియట్ బోర్డుతో విలీనం చేయడం వంటి సంస్కరణలను సూచించారు. పదో తరగతి బోర్డు పరీక్షలను రద్దు చేయాలని ఎక్కడా సూచించలేదు. అయితే, కొన్ని ప్రైవేట్ స్కూల్స్ 11, 12 తరగతులను స్కూల్లో మొదలుపెట్టాయి. దాంతో టెన్త్ బోర్డ్ ఎగ్జామ్స్ రద్దు అని వదంతులు త్వరగా వ్యాపించాయి.తెలంగాణ రాష్ట్రంలో మార్చి 14న ప్రారంభమైన పదో తరగతి బోర్డు పరీక్షలు ఏప్రిల్ 16 వరకు జరగనున్నాయి. ఈ పరీక్షలను ప్రభుత్వం 6 పేపర్ల విధానంలో నిర్వహిస్తోంది. ప్రతి రోజూ ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు (3 గంటల పాటు) పరీక్షలు జరుగుతాయి. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 2,676 ఎగ్జామ్ సెంటర్లలో సుమారు 5,28,239 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారు. నిబంధనల విషయానికి వస్తే, విద్యార్థులకు కేవలం 5 నిమిషాల ఆలస్య అనుమతి మాత్రమే ఉంటుంది. పరీక్షలు ముగిసిన అనంతరం, ఫలితాలను ఏప్రిల్ చివరి వారం లేదా మే 2026లో విడుదల చేసే అవకాశం ఉ




ంది.తెలంగాణ విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల స్పష్టం చేశారు. రాష్ట్ర విద్యా రంగాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన ప్రకటించారు.జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా రాష్ట్రంలో ప్లస్ టూ (+2) విద్యా విధానాన్ని మరింత పటిష్టం చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. విద్యా సంస్కరణలపై నియమించిన కమిటీ ప్రస్తుతం అధ్యయనం చేస్తోందని, వారు సమర్పించేది ప్రాథమిక నివేదిక మాత్రమేనని, అది తుది నిర్ణయం కాదని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.ప్రస్తుతం పదో తరగతి బోర్డు పరీక్షల రద్దుపై ప్రభుత్వం ఎటువంటి అధికారిక ఉత్తర్వులు (ఉూ) జారీ చేయలేదు. విద్యాశాఖ కమిషన్ ఇచ్చే సిఫార్సులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటుంది. తెలంగాణలో టెన్త్ పరీక్షల రద్దుపై వస్తున్న పుకార్లను నమ్మవద్దని, విద్యార్థులు తమ ప్రిపరేషన్‌ను యథావిధిగా కొనసాగించాలని సూచించారు.

# చీలిన ఓట్లు... ఎవరికి తూట్లు

హైదరాబాద్, మార్చి 29(భారత శక్తి ) :

తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు ఒక పెను సంచలనం ముంచుకొస్తోంది. కల్వకుంట్ల కవిత తన సొంత రాజకీయ అస్తిత్వం కోసం తెలంగాణ ప్రజా జాగృతి పేరిట కొత్త పార్టీని ప్రకటిస్తున్నారు. ఈ పరిణామం కేవలం ఒక కొత్త పార్టీ ఆవిర్భావం మాత్రమే కాదు, బీఆర్ఎస్ పార్టీ పునాదులను కదిలించే ఒక వ్యూహాత్మక చీలికగా చెప్పుకోవచ్చు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి ఉన్న అత్యంత బలమైన ఓటు బ్యాంకులో చీలిక తేవడమే కవిత ప్రధాన వ్యూహంగా కనిపిస్తోంది. ఒక కొత్త పార్టీగా కవిత కేవలం 4 నుండి 5 శాతం ఓట్లను



చీల్చగలిగినా, అది బీఆర్ఎస్ ఉనికికే ప్రమాదకరంగా మారనుంది. ఇప్పటికే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో దెబ్బతిన్న బీఆర్ఎస్, ఇప్పుడు కవిత రూపంలో ఎదురవుతున్న ఈ ఇంటి పోరు ను తట్టుకోవడం కష్టతరమే. ముఖ్యంగా తెలంగాణ సెంటిమెంట్, సాంస్కృతిక అంశాలపై పట్టున్న కవిత, బీఆర్ఎస్ కోర్ ఓటర్లను తనవైపు తిప్పుకుంటే ఆ పార్టీ కోలుకోవడం అసాధ్యం కావచ్చు.బీఆర్ఎస్ పార్టీలో ప్రస్తుతం కేటీఆర్ ఆధిపత్యం పెరిగిందని, సీనియర్లకు ప్రాధాన్యత తగ్గటంపై లోలోపల తీవ్ర అసంతృప్తి నెలకొంది. కేసీఆర్ మౌనం, హరీష్ రావు ఇరకాటం వంటి పరిస్థితులతో .. పార్టీలో గుర్తింపు లేని ద్వితీయ శ్రేణి నాయకులు, టిక్కెట్లు దక్కని ఆశావాహులు ఇప్పుడు కవిత వైపు చూస్తున్నారు. కవిత పార్టీ ప్రకటన వెలువడగానే, బీఆర్ఎస్ నుండి భారీగా వలసలు ఉంటాయని ప్రచారం జరుగుతోంది. అవకాశాలు రాని నేతలకు కవిత ఒక ప్రత్యామ్నాయ వేదికగా మారడం బీఆర్ఎస్ క్యాడర్‌ను నిలువునా చీల్చనుంది.కేటీఆర్, హరీష్ రావుల తీరుపై గుర్రుగా ఉన్న కవిత, తనపై జరిగిన రాజకీయ కుట్రలకు ప్రతీకారంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేటీఆర్ కవితతో సర్దుకుపోయే ప్రసక్తే లేదని సంకేతాలిస్తుంటే, అటు తండ్రిగా కేసీఆర్ వారించలేక, ఇటు పార్టీని కాపాడుకోలేక మౌనం వహిస్తున్నారు. ఈ అంతర్గత కలహాలు బీఆర్ఎస్ బలహీనపడటానికి ప్రధాన కారణం కానున్నాయి. కవిత పార్టీ పెట్టడం వెనుక ఉన్న బలమైన ఉద్దేశ్యం అధికారం కంటే కూడా, తనను దూరం పెట్టిన బీఆర్ఎస్ నేతలకు ఒక గట్టి పాఠం చెప్పడమేనని అర్థమవుతోంది.కవిత చేయబోయే అధికారిక ప్రకటనతో తెలంగాణలో సరికొత్త సమీకరణాలు మొదలవుతాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్ నుండి బయటపడిన తర్వాత బాధితురాలిగా ప్రజల్లోకి వెళ్లాలని ఆమె యోచిస్తున్నారు. వ్యక్తిగా వెళ్తున్నాను.. రాజకీయ శక్తిగా తిరిగి వస్తాను అన్న ఆమె నినాదం ఇప్పుడు బీఆర్ఎస్ అధినాయకత్వానికి కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. కవిత చీల్చే ప్రతి ఓటు కూడా బీఆర్ఎస్ విజయవకాశాలను దెబ్బతీస్తూ, పరోక్షంగా ప్రత్యర్థి పార్టీలకు లాభం చేకూర్చే అవకాశం ఉంది. ఈ సమస్యను అధిగమించే పరిష్కారం బీఆర్ఎస్ వద్ద కనిపించడం లేదు.

============

# కారు వరుస కష్టాలెన్నో...

హైదరాబాద్, మార్చి 29(భారత శక్తి ) :

తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ రానున్న ఎన్నికల్లో ఎన్నో సవాళ్లను ఎదుర్కొనాల్సి ఉంటుంది. కేవలం ప్రత్యర్థులతో మాత్రమే కాదు.. ఇంటి పార్టీ నుంచి కూడా కారు పార్టీకి కొంత ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడనున్నాయి. అలాగే కాంగ్రెస్ కూడా బలంగా కనిపిస్తుంది. రెండో సారి కూడా తమదే అధికారమన్న ధీమాతో ఆ పార్టీ నాయకత్వం ఉంది. బీజేపీని తక్కువగా అంచనా వేయడానికి వీలులేదు. ప్రతి రాష్ట్రంలో వరసగా అధికారాన్ని చేజిక్కించుకుంటూ వస్తున్నకమలం పార్టీ ఈసారి కారు పార్టీకి గట్టి ఛాలెంజ్ ను ఎదుర్కొనాల్సి ఉంటుంది.ఇక కల్వకుంట్ల కుటుంబం నుంచి కవిత బయటకు వచ్చేశారు. వచ్చే నెల 25వ తేదీన కొత్త పార్టీని ప్రకటించనున్నట్లు కవిత తెలిపారు. దీంతో ఆమె కాంగ్రెస్ తో పాటు బీఆర్ఎస్, బీజేపీలనుకూడా లక్ష్యంగా చేసుకుంటుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు ఇప్పటికే అధికారంలో ఉండటంతో ఆ రెండు పార్టీలపై విమర్శలను ఒకవైపు చేస్తూనే, తాను తెలిసిన, తాను ఎరిగిన బీఆర్ఎస్ పాలనలో అవినీతిని కవిత ఎన్నికల వేళ బయటపెట్టే అవకాశాలున్నాయి. మిగిలిన పార్టీల విమర్శల కంటే కవిత చేసే విమర్శలు వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ను రాజకీయంగా ఇబ్బంది పెట్టనున్నాయి.పక్కన పెడితే మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జనంలోకి ఇప్పటి వరకూ రాలేదు.



ప్రజా సమస్యలపై పెద్దగా స్పందించింది లేదు. ఆయన ఫామ్ హౌస్ దాటి బయటకు రావడం లేదు. గతంలో మాదిరిగా తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన వ్యక్తిగా ఉన్న ఇమేజ్ వచ్చే ఎన్నికలకు ఉండదనేది విశ్లేషకుల అంచనా. ఈ సారి ఎన్నికల్లో అనేక కారణాలు ఓటర్లపై ప్రభావం చూపుతాయి. సంక్షేమ పథకాలు ఎప్పుడూ మొదటి స్థానంలోనే నిలిచినా, అభివృద్ధితో పాటు అధికార పార్టీపై సహజంగా వెలువడే వ్యతిరేకతను సొమ్ము చేసుకోవాలంటే ఖచ్చితంగా కేసీఆర్ యాక్టివ్ కావాల్సిందేనన్నది రాజకీయ విశ్లేషకుల మాట. మరి కేసీఆర్ ఎన్నికల సమయానికి జనం ముందుకు వస్తే అది పెద్దగా సత్ఫలితాలనివ్వకపోవచ్చు.

# 31నే గణపతి లొంగుబాటు

వరంగల్, మార్చి 29(భారత శక్తి ) :

మావోయిస్టు అగ్రనేత గణపతి త్వరలో లొంగిపోనున్నట్లు గత కొంత కాలంగా ప్రచారం జరుగుతుంది. ఆయన అనారోగ్యంతో బాధపడుతూ నేపాల్ లో ఉన్నారని నిఘా వర్గాల నుంచి సమాచారం. అయితే ఇటీవల కాలంలో ఆపరేషన్ కగార్ ను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన తర్వాత వందల సంఖ్యలో మావోయిస్టు నేతలు హతమయ్యారు. అనేక మంది అగ్ర నేతలు, తమ అనుచరులు, ఆయుధాలతో సహా లొంగిపోయారు. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులకు లొంగుబాటు కోసం విధించిన గడువు ఈ నెలాఖరుతో ముగియనుంది. అంటే ఇంకా నాలుగు రోజులు మాత్రమే సమయం ఉంది.అయితే ఇప్పటి వరకూ లొంగిపోయిన అగ్రనేతలు చాలా వరకూ తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. వారికి పునరావాసం కల్పించేందుకు ప్రభుత్వం ముందు?కు వచ్చింది. అయితే మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు అగ్రనేత రామన్న అలియాస్ గణపతి అలియాస్ లక్ష్మణరావు ఈ నెల 31వ తేదీన లొంగిపోనున్నట్లు తెలిసింది. ఈ మేరకు తెలంగాణ పోలీసులకు ముందుగానే గణపతి సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. ఆయనపై కోట్ల రూపాయల రివార్డు ఉంది. పలు కీలక కేసుల్లో నిందితుడిగా ఉన్న గణపతి లొంగితే మావోయిస్టు పార్టీ దాదాపుగా తుడిచిపెట్టుకు పోయినట్లేనని పోలీసు వర్గాలు భావిస్తున్నాయి.కేంద్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న గడువు ఈ నెలాఖరుతో ముగియనుండటంతో గణపతి నేరుగా నేపాల్ నుంచి హైదరాబాద్ కు చేరుకుని తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయే అవకాశాలున్నాయని తెలుస్తోంది.



ఇప్పటికీ ఒడిశా, ఛత్తీస్ గఢ్, తెలంగాణ, మహారాష్ట్ర ప్రాంతాల్లో ఆపరేషన్ నిర్వహిస్తుంది. సాయుధ బలగాలు జల్లెడ పడుతూనే ఉన్నాయి. ఈ నాలుగు రోజుల్లో ఎన్ కౌంటర్లతో పాటు లొంగుబాట్లు కూడా ఉంటాయని చెబుతున్నారు. మిసిర్ బిస్రా అలియాస్ భాస్కర్ ఝార్ఖండ్ లో ఉన్నారని గుర్తించిన పోలీసులు గాలింపు చర్యలు చేపట్టాయి. కేంద్ర ప్రభుత్వ వరాల నుంచి అందుతున్న సమాచారమ మేరకు గణపతి లొంగిపోయేందుకు తన అంగీకారాన్ని తెలిపినట్లు చెబుతున్నారు.

## వార్ ఎఫెక్ట్

# పీఎన్జీకి పెరుగుతున్న డిమాండ్

హైదరాబాద్, మార్చి 29(భారత శక్తి ) :

ఇరాన్ యుద్ధం మొదలై మూడూ వారాలు దాటిపోయింది. మనంసిలెండర్ గ్యాస్ సిలిండర్లు బుక్ చేసుకుని వాటి కోసం ఎదురు చూస్తూ.. రెండు వారాలు దాటిపోతోంది. అయినా కొన్ని చోట్ల సిలిండర్లు డెలివరీ అవ్వలేదు. యుద్ధం పుణ్యమా అని ముందు ముందు పరిస్థితి ఎలా ఉండబోతోందో కూడా తెలీడం లేదు. ప్రభుత్వం కూడా నెమ్మదిగా అసలు విషయాన్ని చెబుతోంది. రాబోయే రోజుల్లో సిలెండర్ సరఫరాకు ఇబ్బంది అవుతుందని ప్రజలు ప్రత్యామ్నాయాల వైపు వెళ్లాలంటోంది.. అందులో భాగంగా పైపుల ద్వారా సరఫరా చేసే సహజవాయివు ఉపయోగించాలని సూచిస్తోంది. ఇంతకీ హైదరాబాద్‌లో పైప్ నేచురల్డ్ గ్యాస్ కనెక్షన్ ఎలా పొందాలి... ఈ తరుణంలో సగటు మధ్యతరగతి యజమానికి వచ్చే ప్రధాన సందేహం ఒక్కటే.. "అసలు ఈ పైప్ గ్యాస్ కనెక్షన్ తీసుకోవడం వల్ల మనకేమైనా పైసా ఆదా అవుతుందా? లేక ఉన్న సిలిండరే బెటరా?" భాగ్యనగరంలో ఇప్పుడు అక్కడక్కడా రోడ్ల పక్కన పసుపు రంగు పైపులు కనిపిస్తున్నాయి. ఇళ్ల ముందర మీటర్లు బిగిస్తున్నారు. అవును.. నగరంలో పైప్డ్ నేచురల్ గ్యాస్ నెమ్మదిగా విస్తరిస్తోంది. హైదారబాద్‌లో పీఎన్జీ కనెక్షన్లు పొందాలంటే ... ఉన్న ఒకే ఒక్క ఆప్షన్ భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్. ఇది గెయిల్ హెచ్‌పీసీఎల్ సంయుక్త సంస్థ.పైప్డ్ గ్యాస్ కనెక్షన్ పొందడానికి ముందు మనం చూసుకోవాలసింది. ఆ ప్రాంతంలో సహజవాయి పైప్‌లైన్లు ఉన్నాయా? లేదా..? అని.. మీ ప్రాంతంలో పైపులైన్ ఉన్నట్లైతే భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్‌లో అప్లై చేయాలి. కనెక్షన్ మొత్తానికి సరిపడా డిపాజిట్ చెల్లిస్తే..ఇన్‌స్టేషన్ పూర్తయ్యాక.. గ్యాస్ కనెక్షన్ యాక్టివ్ అవుతుంది. మీరు అపార్ట్‌మెంట్‌లో నివసించేట్లైతే.. దానికి ఆ అపార్ట్‌మెంట్ అసోసియేషన్ పర్మిషన్ కావాలి.

అవసరమైన డాక్యుమెంట్లు:

ఆధార్ / ఐడీ ప్రూఫ్

అడ్రస్ ప్రూఫ్

ఇల్లు మీద హక్కు పత్రం లేదా అద్దెదారైతే ఓనర్ ూౖఅ

సాధారణంగా ఖౌఉ కనెక్షన్ కోసం:

మొత్తం ఖర్చు: ?6,000 ? ?7,000 మధ్య ఉంటుంది.

సెక్యూరిటీ డిపాజిట్: ?5,000 ? ?6,000 (రిఫండబుల్)

వినియోగ డిపాజిట్: ?1,000 (రిఫండబుల్)

ఇతర చార్జీలు: ఊూ/రిజిస్ట్రేషన్

కొన్ని సందర్భాల్లో ఇంటి లోపల పైప్‌లైన్ వేసే పని ఉంటే అదనంగా ?5,000 ? ?10,000 వరకు ఖర్చు కావచ్చు.

అయితే, ఇప్పటికీ సిటీలో ఒఖఉ సిలిండర్లే ఎక్కువ ఉన్నాయి. మొత్తం గ్యాస్ కనెక్షన్‌లలో ఖౌఉ ఉన్నవి కేవలం 9-10శాతం మాత్రమే. నగరంలో 33లక్షల ఒఖఉ సిలిండర్లు ఉంటే.. ఖౌఉ కనెక్షన్లు సంఖ్య ఓ 3లక్షల వరకూ ఉంది. అయితే ఇప్పుడే నెమ్మదిగా ఇది విస్తరిస్తోంది.

| కనెక్షన్ రకం | కనెక్షన్ల సంఖ్య (సుమారు) | మార్కెట్ వాటా (%) |
| --- | --- | --- |
| (సిలిండర్) | 33,00,000+ | 90% |
| (పైప్డ్ గ్యాస్) | 3,16,000+ | 10% |
| మొత్తం | ది36,16,000 | 100% |

సిలెండర్ వర్సెస్ పీఎన్జీ రెండింట్లో ఏది బెస్ట్..?

ప్రస్తుతం ఉన్న యుద్ధ పరిస్థితుల కారణంగా దిగుమతులు కష్టమై.. ప్రభుత్వం అందరికీ వేగంగా సిలిండర్లు ఇవ్వలేకపోతోంది. ప్రస్తుతం ఉన్న నిల్వలు అయిపోతే.. ముందు ముందు పరిస్థితి తీవ్రం కావొచ్చు. అందుకే ప్రభుత్వం ఖౌఉ కనెక్షన్లు ప్రోత్సహిస్తోంది. ఎల్పీజీతో పోల్చితే దానిపై ఒత్తిడి తక్కువ. ప్రభుత్వం సరఫరా కష్టాలను తప్పించుకోవడానికి జనాలను ఖౌఉ తీసుకోమని చెబుతోంది. మరి అది తీసుకోవడం వల్ల ఏంటి లాభం. అది ఏమైనా ఒఖఉ కన్నా తక్కువుకు వస్తుందా.. ఓ మధ్యతరగతి కుటుంబానికి ఇది భారమా..? బెస్ట్ చాయిసా.. అంటే అందుకు చాలా లెక్కలు ఉన్నాయి

ఎల్పీజీ లెక్క: ప్రస్తుతం హైదరాబాద్‌లో ఒక సిలిండర్ ధర సుమారు ?1000. చిన్న కుటుంబానికి ఇది రెండు నెలలు వస్తుంది అనుకుంటే.. నెలకు అయ్యే ఖర్చు ?500

పీఎన్‌జీ లెక్క: పైప్ గ్యాస్ ధర యూనిట్ కు సుమారు ?45-50 మధ్య ఉంటుంది. ఒక ఎల్పీజీ సిలిండర్ ఇచ్చే శక్తిని పొందాలంటే సుమారు 22-23 యూనిట్ల పీఎన్‌జీ వాడాలి. అంటే నెలకు దీని ఖర్చు కూడా ?450 నుంచి ?600 మధ్యలో ఉంటుంది. .మీరు రెండు ఒకే సిలిండర్ వాడే చిన్న కుటుంబం అయితే, రెండింటి మధ్య ఖర్చులో పెద్దగా తేడా ఉండదు. కానీ, వంట ఎక్కువగా చేసే పెద్ద కుటుంబాలలోకైతే ఖౌఉ వల్ల నెలకు ఒక వంద రూపాయల వరకు ఆదా అయ్యే అవకాశం ఉంది.

డబ్బు కంటే 'సౌకర్యం' ముఖ్యం!

ఖర్చు విషయంలో పెద్ద తేడా లేకపోయినా, పీఎన్‌జీ వైపు మొగ్గు చూపడానికి ప్రధాన కారణం 'కంఫర్ట్'.

బుకింగ్ గోల లేదు:గ్యాస్ అయిపోతుందనే టెన్షన్ ఉండదు. అయిపోయాక బుక్ చేసి, డెలివరీ బాయ్ కోసం వెయిట్ చేయాల్సిన అవసరం లేదు.

వాడినంతే బిల్లు: ఎలక్ట్రిసిటీ బిల్లు లాగే, మీరు ఎంత గ్యాస్ వాడితే అంతే బిల్లు వస్తుంది. ఒకేసారి వెయ్యి రూపాయలు తీసి పక్కన పెట్టక్కర్లేదు.భద్రత: సిలిండర్లతో పోలిస్తే పైప్ గ్యాస్ తక్కువ ఒత్తిడితో సరఫరా అవుతుంది, కాబట్టి ప్రమాద తీవ్రత తక్కువ.అన్నీ బాగున్నా కొన్ని మైనస్ పాయింట్లు కూడా ఉన్నాయి. పీఎన్‌జీ కనెక్షన్ ఒకసారి తీసుకుంటే అది ఆ ఇంటికే పరిమితం. మీరు ఇల్లు మారితే సిలిండర్‌లాగా వెంటనే పట్టుకెళ్లలేరు. అలాగే, ఇన్‌స్టాలేషన్ సమయంలో రోడ్లు తవ్వడం, అపార్ట్‌మెంట్ అసోసియేషన్ నుంచి పర్మిషన్లు తీసుకోవడం వంటివి కొంచెం విసుగు తెప్పిస్తాయి.

- గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా ఉన్న ప్రధాన ప్రాంతాలైన శంషాబాద్, మేడ్చల్, కుత్బుల్లాపూర్, బాలానగర్, మరియు కూకట్‌పల్లి పరిసరాల్లో ఈ నెట్‌వర్క్ బలంగా ఉంది.

-కేవలం ఇళ్లే కాకుండా, సుమారు ××500 పైగా వాణిజ్య సంస్థలు మరియు ××150 వరకు పారిశ్రామిక ( యూనిట్లు ఈ గ్యాస్‌ను వాడుతున్నాయి.గడిచిన రెండు మూడేళ్లలో ఖౌఉ డిమాండ్‌లో గణనీయమైన మార్పు వచ్చింది.

ప్రతి ఏటా కొత్త కనెక్షన్ల కోసం వచ్చే దరఖాస్తుల సంఖ్యలో 15% నుండి 20% వృద్ధి కనిపిస్తోంది.ఎల్పీజీ సిలిండర్ ధరలు పెరిగిన ప్రతిసారీ, ప్రత్యామ్నాయంగా ఎంక్వైరీలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా కొత్తగా నిర్మిస్తున్న గేటెడ్ కమ్యూనిటీలు, హై-రైజ్ అపార్ట్‌మెంట్‌లు 100% పైప్డ్ గ్యాస్ సిస్టమ్‌నే కోరుకుంటున్నాయి.

# అన్నా క్యాంటీన్లలో మరింత నాణ్యత పెరగాలి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, మార్చి 29(భారత శక్తి ) : జిల్లాలో నిర్వహణలో ఉన్న అన్న క్యాంటీన్లు అన్న క్యాంటీన్లో మరింత నాణ్యత పెంచాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులకు సూచించారు.

కడప జిల్లా పరిషత్ ఆవరణలో ఉన్న అన్న క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆహార పదార్థాలకు వాడే కంటెయినర్లు, డైనింగ్ శుభ్రత, నీటి సదుపాయం, భోజనం రుచి, శుచి వంటి అంశాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. కాంటీన్ నిర్వహణ, భోజనము వడ్డించడం వంటి విషయాలను క్యాంటీన్లో భోజనానికి వచ్చిన ప్రజలను కూడా అడిగి తెలుసుకున్నారు. ఆహారం రుచిగా, శుచిగా బాగుంది అని తెలపగా క్యాంటీన్ పరిసరాల్లో కొంత పారిశుధ్య లోపాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ సంబందిత అధికారులను మందలించారు. అన్న క్యాంటీన్ లను మరింత శుచిగా,



ఆరోగ్యకరంగా నిర్వహించాలన్నారు. మన ఇళ్లలో ఎలా అయితే అత్యంత శుభ్రంగా వంటశాల, డైనింగ్ లను ఉంచుకుంటామో అలాగే అన్న క్యాంటీన్ లను కూడా అత్యంత స్వచ్ఛంగా ఉంచాలని సంబంధిత నిర్వాహకులు, అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# కళ్యాణ వేదిక ను,హెలిప్యాడ్,ఆలయం వద్ద ఏర్పాట్లు ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

కడప, భారత శక్తి ప్రతినిధి, మార్చి 29: ఒంటిమిట్ట శ్రీ కోదండ రామ స్వామి వారికి కల్యాణోత్సవం సందర్భం గా రాష్ట్ర ముఖ్యమంత్రి పట్టు వస్త్రాలు సమర్పించనున్న నేపథ్యంలో కళ్యాణ వేదిక ను,హెలిప్యాడ్,ఆలయం వద్ద ఏర్పాట్లు ను జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు.

ఏప్రిల్ 5 వరకు జరగనున్న శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఏప్రిల్ 01 న శ్రీ కోదండ రామ స్వామి వారి కళ్యాణం నకు సంబంధించి కళ్యాణ వేదిక వద్ద జరుగుతున్న ఏర్పాట్ల ను మరియు హెలిప్యాడ్ ను ముఖ్య మంత్రి పర్యటనల సమన్వయ కర్త పెందుర్తి వెంకటేష్,జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి,టిటిడి అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, జేఈఓ వి.వీరబ్రహ్మం, సి వి ఎస్ ఓ మురళీ కృష్ణ,ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, జేసి డా.నిధి మీనా పరిశీలించారు.

ఏప్రిల్ 01 న కల్యాణోత్సవం లో భాగంగా రాష్ట్ర ముఖ్య మంత్రి పట్టు వస్త్రాలు సమర్పించ నున్న నేపథ్యం లో




కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పై అధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో రాజంపేట సబ్ కలెక్టర్ భావన, ఏఎస్పి మనోజ్ రామ్నాథ్ హెడ్గే ,టిటిడి మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఫుడ్ పాయిజన్ ఫంక్షనాలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలింపు
# 41 మంది వాంతులు విరోచనాలతో అస్వస్థత
## మెదక్ జిల్లా నర్సాపూర్ లో ఘటన

మెదక్, భారత శక్తి న్యూస్, మార్చి 28 : మెదక్ జిల్లా నర్సాపూర్ కు చెందిన హవెజ్ హల్ది ఫంక్షన్ లో భోజనం చేసిన 41 కి వాంతులు విరొచనాలతో అస్వస్థకు గురయ్యారు. వారిని మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. నలుగురు చిన్నారులను మెరుగైన వైద్యం నిమితం సంగారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించినట్టు డాక్టర్ అనిత తెలిపారు. ఆమె మాట్లాడుతూ 40 మంది అర్థరాత్రి వాంతులు విరోఛానా తో అస్వస్థకు గురికాగా వెంటనే స్థానికులు ఆసుపత్రికి తరలించారని. అందులో నలుగురు చిన్నారుల పరిస్థితి విషమంగా ఉండడంతో సంగారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారని చికిత్స



పొందుతున్నారు అని తెలిపారు.

# విద్య తోనే మహిళా సాధికారిక: ఐకెపి ఏపిఎం సంగమేశ్వర్



నర్సాపూర్ (భారత శక్తి న్యూస్) మార్చి 29:

మెదక్ జిల్లా నర్సాపూర్ తాలూకా ఐకెపి ఆధ్వర్యంలో వివిధ మండలాల్లో భారత ప్రభుత్వ విద్యా అక్షరాస్యత మంత్రిత్వ శాఖ ద్వారా ఉల్లాస్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మకు అక్షర మాల పేరుతో చదువుకోని మహిళల్లో అక్షరాస్యత ను పెంపొందించడానికి వాలంటీర్ల ద్వారా చదువు నేర్చుకున్న మహిళలకు మూల్యాంకన పరీక్షను మండల వ్యాప్తంగా అన్ని గ్రామ సంఘాల్లో నిర్వహించారు. నర్సాపూర్ మండలంలో చిప్పలదుర్తి గ్రామంలో నిర్వహించిన పరీక్ష కేంద్రాన్ని ఐకెపి ఏపీఎం సంగమేశ్వర్ సందర్శించారు.

# రామేశ్వరంబండ సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చెరువు (భారత శక్తి న్యూస్) మార్చి 29:ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరంబండ సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం సాయంత్రం రామేశ్వరంబండ పరిధిలోని ఇంద్రపురి కాలనీలో పది లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో రామేశ్వరంబండ పరిధిలోని నాలుగు వార్డుల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు భారీ విజయాన్ని అందించడం పట్ల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ప్రతి హామీ నెరవేర్చేందుకు ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయించడంతోపాటు నిర్దేశించిన లక్ష్యంలోగా పనులు పూర్తి చేస్తామని తెలిపారు.రాబోయే రోజుల్లోనూ మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రమీల,మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, వైస్ చైర్మన్ హరీష్ రెడ్డి,కౌన్సిలర్లు అంతిరెడ్డి, రమేష్, వంకదోత్ రమేష్,మాజీ ప్రజా ప్రతినిధులు,కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ -- 2026" రాష్ట్ర స్థాయి యువ పార్లమెంట్ కార్యక్రమం

విజయవాడ, మార్చి 29(భారత శక్తి ): సిద్ధార్థ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో "వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ -- 2026" రాష్ట్ర స్థాయి యువ పార్లమెంట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. "యూనియన్ బడ్జెట్ 2026: వికసిత భారత్ 2047 వైపు భారత యువత పథాన్ని బలోపేతం చేయడం" అనే అంశంపై ఈ కార్యక్రమాన్ని మై భారత్, విజయవాడ సంస్థ, సిద్ధార్థ డీమ్డ్ టు బి యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్లతో సంయుక్తంగా 28-03-2026న నిర్వహించారు.



కార్యక్రమ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రో వైస్ చాన్సలర్ డా. ఏ. వి. రత్న ప్రసాద్ యూనియన్ బడ్జెట్ ప్రాముఖ్యతను వివరించారు. యువత దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలన్నారు.

అతిథులుగా పాల్గొన్న రిజిస్ట్రార్ డా. ఎం. రవిచంద్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా. జే. శివ రామ్ ప్రసాద్ యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించే ఇలాంటి కార్యక్రమాల అవసరాన్ని వివరించారు.

ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మై భారత్ (మేరా యువ భారత్) డైరెక్టర్ అంసుమాన్ ప్రసాద్ దాస్ అధ్యక్షత వహించారు. జిల్లా యువజన అధికారి సుంకర రాము యువత దేశ నిర్మాణంలో ముందుండాలని తమ ప్రసంగంలో తెలిపారు.

రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి జిల్లా స్థాయి యువ పార్లమెంట్‌లో ఎంపికైన ప్రతీ జిల్లా నుండి టాప్ 5 మంది ప్రతిభావంతులు, మొత్తం 100 మంది యువత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు ప్రతి ఒక్కరూ 3 నిమిషాల పాటు తమ అభిప్రాయాలను వ్యక్తపరుస్తూ చర్చలో పాల్గొన్నారు.

ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన ముగ్గురు విజేతలు జాతీయ స్థాయికి ఎంపికయ్యారు:

1. ఎం. వెంకట సాహిత్య -- గుంటూరు జిల్లా
2. వి. తన్మయ -- అన్నమయ్య జిల్లా
3. టీ. యోగ విష్ణు రాజ్ -- తిరుపతి జిల్లా

ఈ ముగ్గురు విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమం ద్వారా యువతలో ప్రజాస్వామ్య విలువలు, చర్చా నైపుణ్యాలు మరియు దేశ అభివృద్ధి పట్ల అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషించిందని నిర్వాహకులు తెలిపారు.

# నేడు మండల కేంద్రంలో కూరగాయల సంత వేలం పాటలు: గోరి కొత్తపల్లి సర్పంచ్ నిమ్మల శంకర్

రేగొండ,మార్చి29(భారత శక్తి): గోరి కొత్తపల్లి మండలం దినదిన అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో మండల కేంద్రంలో ప్రజా ఉపయోగానికి కూరగాయల, ఇతర వ్యాపార సముదాయల సంత (మార్కెట్ )వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ నిమ్మల శంకర్ పేర్కొన్నారు. ఈ మేరకు సర్పంచ్ శంకర్ కార్యదర్శి బాలవేణి రాంబాబు ప్రకటన విడుదల చేస్తూ మండల కేంద్రంలో 30న (సోమవారం) ఉదయం 10 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర కూరగాయల మార్కెట్ సంత బహిరంగ వేలం నిబంధనలు వర్తిస్తాయి పాటలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కూరగాయల సంత మార్కెట్ లో విక్రయాలు జరుపుకునే ఆసక్తిగల వారు రూ.10000 డిపాజిట్ చేసి వేలంపాటలో పాల్గొనాలని సర్పంచ్ నిమ్మల శంకర్, కార్యదర్శి రాంబాబు కోరారు. పాట దక్కించుకున్న వారు మార్కెట్ సంత దుకాణాలలో రూ 50 లకు ఎక్కువ వసూలు చేస్తే అనుమతి రద్దు చేస్తామని సర్పంచ్ కార్యదర్శి పేర్కొన్నారు.



# మృతురాలి కుటుంబానికి పరామర్శ



రేగొండ, మార్చి 29(భారత శక్తి): ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మృతురాలి కుటుంబాన్ని పరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ పరామర్శించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మైస బిక్షపతి, మైస బాలయ్య తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా వారిని పరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ పరామర్శించి ఓదార్చారు. మృతురాలు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పరకాల మున్సిపల్ కౌన్సిలర్లు బండి శ్రీధర్, పోయాడా శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పోరండ్ల వేణు, గొడుగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఖాసీంపేట బేతెస్థ చర్చిలో ఘనంగా మట్టల ఆదివారం
## -క్రైస్తవ్యం మతం కాదు ఒక మార్గం:బిషప్ దుర్గం హెప్సిబా ప్రభాకర్

సూర్యాపేట(భారత శక్తి జిల్లా ప్రతినిధి)మార్చి 29:

సూర్యాపేట పట్టణ కేంద్రం 4వ వార్డు ఖాసీంపేట బేతెస్థ మినిస్ట్రీస్ – ప్రార్థన మందిరం లో బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా ఘనంగా మట్టల పండుగను బేతెస్థ ఖాసీంపేట, కాల్వపల్లి చర్చిలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రైస్తవులు భక్తి, శ్రద్ధలతో జరుపుకునే అత్యంత ప్రముఖమైన పండుగలో మట్టల ఆదివారం ఒకటి అనీ దీనిని పామ్ సండే అని కూడా అంటారనీ, శ్రమలకాలం (లెంట్ డేస్?) లో దీనిని జరుపుకుంటారనీ అన్నారు. ఈత, ఖజ్జుర, తాటి ఆకులను విజయం, శాంతి, నిత్యజీవం కు సంకేతంగా భావిస్తారనీ యేసును రాజుగా కాకుండా ఆధ్యాత్మిక రక్షకుడిగా క్రైస్తవులు స్వీకరించిన రోజునే పామ్ సండే అంటారని తమ పాపాలను రక్షించడానికి యేసు క్రీస్తూ భూలోకమునకు వచ్చి చనిపోయి మళ్ళీ తిరిగి లేచారనేది గుర్తు చేసుకుంటూ పామ్ సండేననీ సెలబ్రేట్ చేసుకుంటారనీ చర్చ్?లను ఈత మట్టలతో డెకరేట్ చేస్తారనీ, వీటిని పట్టుకుని ఊరేగిస్తూ యేసు క్రీస్తూ ప్రవచనాలు చెప్తూ పాటలు పాడతారనీ మట్టల ఆదివారం అనేది ఈస్టర్‌కు ముందు వచ్చే ఆదివారం, యేసుక్రీస్తు యెరూషలేములోకి విజయవంతంగా ప్రవేశించిన జ్ఞాపకార్థం క్రైస్తవులు జరుపుకునే పవిత్ర దినం ప్రజలు యేసును రాజుగా ఆహ్వానించిన సంఘటనకు ఇది ప్రతీక అనీ ఇది పరిశుద్ధ వారానికి ప్రారంభం మరియు లెంట్ కాలంలో ఆరవ ఆదివారం మట్టల ఆదివారం యేసు క్రీస్తూ గాడిద మీద యెరూషలేములోకి ప్రవేశించినప్పుడు, ప్రజలు తమ దుస్తులను, తాటి కొమ్మలను దారిలో పరిచి "హోసన్నా" అని నినాదాలు చేస్తూ ఊరేగింపులు జరుపుతూ చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్చ్ బిషప్ మర్రికంటి పీస్ హై హివ్ మోసెస్,పాస్టర్ కొమ్ము హోసన్నా,కాల్వపల్లి సర్పంచ్ సంద్రపంగు వెంకన్న, బుడిగే నాగరాజు, పిల్లి నాగేశ్వర రావు, ఆదిమాళ్ళ బాబు,మామిడి యాకోబు, వల్లెపు సురేష్, కళింగరెడ్డి,మీసాల తీతు,ఉపేందర్, కుంచం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# కక్షలను, కోపాలను పక్కన పెట్టి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలి: జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద

సూర్యాపేట(భారత శక్తి జిల్లా ప్రతినిధి)మార్చి 29:

కోర్టుల్లో పలు రకాల కేసులు వేసినవారు కక్షలు కోపాలు పక్కనపెట్టి ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికి రాజీమార్గమే రాజా మార్గమని ఇందుకోసం నేషనల్ లోక్ అదాలత్ తో సత్వర న్యాయం అని లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మి శారద తెలిపారు.అదేవిధంగా నేషనల్ లోక్ అదాలత్ ను ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి లోక్ అదాలత్ లో కేసులను రాజీ చేసుకోవడం ద్వారా సత్వర న్యాయాన్ని పొందినట్లు అవుతుందని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ పి. లక్ష్మీ శారద అన్నారు. నేషనల్ లోక్ అదాలత్ ను పురస్కరించుకొని న్యాయస్థానంలో ఈ నెల 28న జరిగిన కార్యక్రమంలో కక్షిదారులను ఉద్దేశించి మేడం మాట్లాడారు. లోక్ అదాలత్ లో కేసులను రాజీ చేసుకోవడం వల్ల ఇరుపక్షాలు విజయం సాధించినట్లు అవుతుందనీ ఇరుపక్షాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు బలపడతాయన్నారు. అదేవిధంగా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఫర్వీన్ కౌసర్ కోర్టులలో పెరుగుతున్న పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడానికి నేషనల్ లోక్ అదాలత్ లే శరణ్యమన్నారు. అదేవిధంగా మోటార్ యాక్సిడెంట్ లో చనిపోవడం వలన జిల్లా ప్రధాన న్యాయస్థానం నందు మోటార్ యాక్సిడెంట్ నష్ట పరిహారం కేసుని ఫైల్ చేయడం జరిగింది.అట్టి నష్ట పరిహారం కేసు నెంబర్ ఎం వీ ఓ పి నెంబర్ 99/2025 ఈరోజు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోర్టు నందు ఈ యొక్క కేసులో శ్రీరామ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ నుండి ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్ కుటుంబానికి (కోటి 25 లక్షలు) 1,25,00,000 అవార్డు పాస్ చేయడం జరిగింది. ఈ యొక్క కేసులో లోక్ అదాలత్ మెంబర్ ఆర్. ఉప్పలయ్య, పిటిషనర్ తరపు న్యాయవాది గొండ్రాల అశోక్ వాదించారు.

సివిల్ కేసుల 97 మొత్తం రూ 4,05,00,00/-,

క్రిమినల్ కేసులు కేసులు1602 మొత్తం 55,00,000/-,

పి ఎల్ సి కేసులు 150 మొత్తం రూ 7,65,000/- ,

సూర్యాపేట మొత్తం కేసులు 1849 మొత్తం రూ 4,67,65,000/-

పరిష్కారం అయినాయి కక్షిదారులు రాజీపడగా వాటిని న్యాయమూర్తులు కొట్టివేశారు. జరిమానాగా విధించిన రూపాయిలను కక్షిదారులు ఆ మొత్తాన్ని న్యాయస్థానానికి చెల్లించారు. జరిమానా పైకాన్ని ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ పి. లక్ష్మీ శారద ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఫర్వీన్ కౌసర్, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి రజిత గోపు, మొదటి అదనపు జిల్లా జూనియర్ సివిల్ జడ్జి అపూర్వ రవళి, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఏం.మమత, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొంపల్లి లింగయ్య, అడ్వకేట్లు, తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 3890 కేసుల పరిష్కారం

## -ప్రజలకు త్వరిత న్యాయం అందించడమే లక్ష్యం- జిల్లా ఎస్పీ నరసింహ



సూర్యాపేట(భారత శక్తి జిల్లా ప్రతినిధి)మార్చి 29: ఈ నెల 28 న జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా కేసులను వేగవంతంగా పరిష్కరించడంలో పోలీస్ శాఖ, న్యాయ విభాగం మరియు ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో విశేష ఫలితాలు సాధించబడినవి. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే ప్రధాన లక్ష్యంగా ఈ లోక్ అదాలత్ నిర్వహించబడిందిని సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మొత్తం 3890 కేసులు పరిష్కరించబడినవి. ఇందులో ఎం.వి యాక్ట్, డిడి కేసులు : 1845, ఈ పెట్టి కేసులు1463, ఐపీసీ కేసులు 498, ఎస్ ఎల్ ఎల్ కేసులు 84 పరిష్కరించబడింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు మాట్లాడుతూ, జాతీయ లోక్ అదాలత్ వంటి కార్యక్రమాలు ప్రజలకు త్వరిత న్యాయం అందించడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న చిన్నచిన్న కేసులను పరస్పర అవగాహనతో, చట్టబద్ధంగా పరిష్కరించడం ద్వారా ప్రజల సమయం మరియు ఖర్చు కూడా ఆదా అవుతుందని అన్నారు.

అదేవిధంగా, ప్రజలు తమ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవడం వల్ల దీర్ఘకాలిక న్యాయ ప్రక్రియల నుంచి విముక్తి పొందగలరని, భవిష్యత్తులో నిర్వహించే లోక్ అదాలత్ కార్యక్రమాలు కూడా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది, న్యాయవాదులు మరియు సంబంధిత శాఖల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ స్థాయిలో కేసుల పరిష్కారం సాధ్యమైందని జిల్లా ఎస్పీ అభినందించారు.

# జిల్లా అభివృద్ధి కి ప్రజాప్రతినిధులు, అధికారులు బాటలు వేయాలి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

వై ఎస్ ఆర్ కడవ, మార్చి 29(భారత శక్తి ): ప్రజాప్రతినిధులు, అధికారులు అంకిత భావంతో అడుగులేసి ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జెడ్పి చైర్మన్ రాంగోవిందరెడ్డి అధ్యక్షతన వైఎస్ఆర్ కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల జడ్పి సర్వ సభ్య సమావేశం జరిగింది.

ఈ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిధులుగా వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, ఎమ్మెల్సీలు రాంగోపాల్ రెడ్డి, పి. రామసుబ్బా రెడ్డి, రామచంద్రా రెడ్డి, రమేష్ యాదవ్, బద్వేలు ఎమ్మెల్యే డా. సుధ, డీసీఎంఎస్ చైర్మన్ జయప్రకాష్, డిసిసిబి చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి, జెడ్పి సీఈఓ ఓబులమ్మ, ఉమ్మడి జిల్లాల జెడ్పిటిసిలు, ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది వేసవి, ఖరీఫ్ సీజన్ లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయ, తాగునీటి అవసరాలకు సరిపడా నీరు రిజర్వాయర్లలో అందుబాటులో ఉందన్నారు. చాలా మండలాల్లో భూగర్భ జలాలు కూడా సంతృప్తి కరం గా ఉన్నాయన్నారు. మైక్రో ఇరిగేషన్ పథకం ద్వారా అధికంగా పంటల విస్తీర్ణాన్ని పెంచేంసీదుకు అన్ని రకాల పంటలకు ఎకరాకు 30-40 వేల రూపాయల వరకు సబ్సిడీతో సూక్ష్మ సేద్య పరికరాలను అందివ్వడం జరుగుతోందన్నారు.ప్రతి గ్రామానికి రోడ్డు సదుపాయం కల్పించే విధంగా జిల్లాలోని పీఆర్, ఎన్ఆర్ఈజిస్ ద్వారా పనులను పూర్తి చేసేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. అతి త్వరలోనే అన్ని రహదారులు కూడా నిర్వహణలోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. అందుకు సంబంధించి ఎక్కడా కూడా ఈ అంశంలో కూడా ఎలాంటి టెండర్లు, పనులు, నిధులు పెండింగ్ లేకుండా సంపూర్తి చేయడం జరుగుతుందన్నారు.జిల్లాలో ఎక్కడైనా రైతుల భూముల ఆక్రమణ, విద్యుత్ మోటార్లు, సంబందిత సామగ్రి దొంగతనం, విద్యుత్ పంపిణీ లో రైతులకు ఇబ్బందులు ఎదురవ్వడం వంటి సమస్యలపై ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం నిక్కచ్చిగా వ్యవహరిస్తుందన్నారు. మనకు అందుబాటులో ఉన్న వనరుల దృష్ట్యా ఉద్యాన పంటల సాగుకు విశిష్టమైన అనుకూలతలు జిల్లాలో ఉన్నాయన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకుంటూ అధిక ఆదాయాన్ని, అర్థిక ఎదుగుదలను అందించే ఉద్యాన పంటల వైపు దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా రైతుల ఆలోచనా విధానంలో మార్పు రావాలని సూచించారు. తక్కువ ఖర్చుతో ఒకే పంట కాకుండా బహుళ పంటలను సాగులోకి తేవడం ద్వారా నష్టాలను అరికట్టవచ్చన్నారు. రైతులు అధిక లాభాపేక్షతో అధిక ఎరువులను వాడకుండా, వ్యవసాయ, ఉద్యాన అధికారుల సూచనల మేరకు అవసరమైన మోతాదులోనే ఎరువులను వాడాలని, ఆ విధంగా రైతులను ప్రోత్సహించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలా మంచి చేసేందుకే అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రజలకు సంతృప్తి కరమైన కనీస, మౌలిక సదుపాయాలను కల్పించే దిశగా సమస్యలు లేని జిల్లాగా తీర్చిద్దేందుకు జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలన్నారు. ఇప్పటి వరకు చేపట్టిన అన్ని అభివృద్ధి పనులను, గతంలో చేపట్టి ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న పనులను కూడా ప్రణాళిక ప్రకారం పూర్తిచేసేలా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. అలాగే ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో అధికారులతో పాటు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పనిచేయాలన్నారు. సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. వచ్చే సమావేశం నాటికి అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి వైఎస్సార్ కడప జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు.అంతకుముందు అజెండా అంశాల వారీగా వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికను సమర్పించగా పలువురు సభ్యులు లేవనెత్తిన అంశాలపై అధికారులు సమాధానాలిచ్చారు.చాలా మంది అర్హులైన కుటుంబాలకు కూడా ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకం అందడం లేదని, అలాగే గురుకుల విద్యాలయాల్లో పని చేసే శానిటరీ వర్కర్లకు, పాఠశాలల్లో వంట చేసే వారికి ప్రభుత్వ పథకాలు అందడం లేదన్నారు. వారికి లబ్ది చేకూర్చలేక పోతే శానిటేషన్ నిర్వహణ ఇబ్బంది కరంగా మారుతుందని.. అలాంటి వారికి ప్రభుత్వ సాయం అందేలా చూడాలని సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు.జిల్లాలో పలు శాఖలలో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు కల్పించే కారుణ్య నియామకాలను చేపట్టడంలో అలసత్వం వహిస్తోందని పలువురు ప్రజాప్రతినిధులు సభా దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశానికి వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు.




# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏప్రిల్ 01న జిల్లా కు రాక

## రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించ నున్న సీఎం.



వై ఎస్ ఆర్ కడప,మార్చి 29(భారత శక్తి ):

కడప జిల్లా లోని చారిత్రక పుణ్యక్షేత్రం ఒంటి మిట్టలో వెలసిన శ్రీ కోదండ రామస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన శ్రీ సీతారామ కల్యాణోత్సవానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. రాష్ట్ర ప్రజల తరపున స్వామివారికి పట్టువస్త్రాలు,ముత్యాల తలంబ్రాలను సమర్పించి, మొక్కులుచెల్లించుకోనున్నారు.

ఏప్రిల్ 01 న రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ ఆర్ కడప జిల్లా పర్యటన : డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

ముఖ్యమంత్రి పర్యటన ప్రణాళిక ప్రకారం బుధవారం (ఏప్రిల్ 1) సాయంత్రం 4:15 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ఒంటిమిట్టలోని కోదండరామస్వామి ఆలయ సమీపంలో ఉన్న హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడి నుండి రోడ్డు మార్గంలో ప్రయాణించి సా. 4:30 గంటలకు టీటీడీ అతిథి గృహానికి చేరుకుంటారు.స్వామివారి సేవలో సా. 6:05 గంటలకు అతిథి గృహం నుండి బయలుదేరి 6:10 గంటలకు ఆలయానికి చేరుకుంటారు. సా. 6:15 నుండి 6:30 గంటల వరకు శ్రీ కోదండరామస్వామి వారికి ప్రభుత్వం తరపున అధికారికంగా పట్టువస్త్రాలను సమర్పిస్తారు. అనంతరం ఆలయ సమీపంలోని కల్యాణ వేదిక వద్దకు చేరుకుంటారు.వైభవంగా సీతారామ కల్యాణంరాత్రి 6:45 గంటల నుండి 8:30 గంటల వరకు అత్యంత వేడుకగా జరిగే శ్రీ సీతారామ కల్యాణోత్సవంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు.ఈ సందర్భంగా స్వామివారికి ముత్యాలు మరియు తలంబ్రాలను అందజేస్తారు.కల్యాణ వేడుక అనంతరం రాత్రి 8:40 గంటలకు టీటీడీ అతిథి గృహానికి చేరుకుని రాత్రి బస చేస్తారు.గురువారం (ఏప్రిల్ 2) ఉదయం 8:40 గంటలకు ముఖ్యమంత్రి ఒంటిమిట్ట నుండి హెలికాప్టర్ ద్వారా తన తదుపరి పర్యటనకు బయలుదేరి వెళ్తారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటన లో తెలిపారు.

# ఒంటిమిట్ట కళ్యాణోత్సవ ఏర్పాట్లపై క్షేత్రస్థాయి పరిశీలన

కడప, భారత శక్తి ప్రతినిధి, మార్చి 29: ఏప్రిల్ 1వ తేదిన ఒంటిమిట్టలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనున్న శ్రీ సీతారాముల కళ్యాణం ఏర్పాట్లపై టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ సచికేత్ విశ్వనాథ్, టీటీడీ సీవీఎస్వో మురళీకృష్ణలతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.




కళ్యాణోత్సవం సందర్భంగా ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి వారికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించనున్న నేపథ్యంలో కళ్యాణ వేదిక, హెలిప్యాడ్, ఆలయం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు.

అనంతరం అదనపు ఈవో, జిల్లా కలెక్టర్ కలిసి టీటీడీ, జిల్లా అధికారులతో ఆలయ సమీపంలో ఉన్న సమావేశ మందిరంలో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు ఈవో అధికారులతో మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయం చేసుకుని సమిష్టిగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. భక్తులకు ఎలాంటి సమస్య తలెత్తకుండా కమాండ్ కంట్రోల్ రూమ్ సమర్థవంతంగా పని చేయాలని చెప్పారు.ఏర్పాట్లపై భక్తుల నుండి విభాగాల వారీగా అభిప్రాయాలు సేకరిస్తామని తెలిపారు. ప్రతి చిన్న సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కార్యాచరణ సమర్థవంతంగా ఉండేలా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉంటూ శ్రీ సీతారాముల కళ్యాణాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు.ఈ సందర్భంగా ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్, పోలీసు, ఫైర్, ఎన్డీఆర్ఎఫ్, వైద్య, ఏపీఎస్ఆర్టీసీ, ప్రజా సంబంధాల శాఖ తదితర వివిధ విభాగాల అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కళ్యాణోత్సవానికి పూర్తి సన్నద్ధతతో సమాయత్తంగా ఉండాలన్నారు.ఎండ తీవ్రతకు భక్తులు డీహైడ్రేషన్ కు గురయ్యే అవకాశం ఉండటంతో వైద్యులు ముందు జాగ్రత్తగా అందుకు తగిన విధంగా మందులు, అంబులెన్సులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. భక్తులకు అన్న ప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ పంపిణీ చేసేందుకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టీటీడీ, జిల్లా మరియు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, మార్చి 29(భారత శక్తి ) : పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా లక్షలాది మంది పేదలకు హౌసింగ్ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం లబ్ది చేకూర్చుతోందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్నారు. కడప నగర పరిధిలోని లక్ష్మీ నగర్ లో నిర్మాణాలు పూర్తయి గృహ ప్రవేశాలను సిద్ధంగా టిడ్కో బహుళ అంతస్థుల భవన సముదాయాలను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు.రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో అన్ని రకాల.మౌలిక సదుపాయాలు, హంగులతో నిర్మించిన టిడ్కో గృహాలను లబ్ధిదారులకు త్వరలో పంపిణీ చేసి.. గృహ ప్రవేశాలు చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి త్వరలో చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రంలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న టిడ్కో హౌసింగ్ భవన సముదాయాలను కూడా ప్రారంభించేందుకు సంబంధించి ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్లు లేని పేదలకు సొంతింటి కలను సాకారం చేయడంలో ప్రభుత్వం చేపడుతున్న విధానాలు, లబ్ధిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రంలోని ఫేస్ -1 లో భాగంగా లక్ష్మీ నగర్ లో 300 చదరపు అడుగుల కేటగిరీలో 15 బ్లాకుల్లో 480 యూనిట్లు, 365 చదరపు అడుగుల కేటగిరీలో 4 బ్లాకులలో 128 యూనిట్లు, 430 చదరపు అడుగుల కేటగిరీలో 12 బ్లాకులల్లో 384 యూనిట్లు కలిపి.. మొత్తం అన్ని కేటగిరీలలో 31 బ్లాకులలో 992 యూనిట్లు నిర్మాణాలు, అన్ని రకాల మౌలిక సదుపాయాల కల్పనతో ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయన్నారు.మంచినీటి పథకం ట్యాంకు పరిశీలన..అంతకు ముందు నగర పరిధిలోని అలంఖాన్ పల్లెలోని మంచినీటి పథకంకు సంబంధించి నగరానికి నీటి సరఫరా చేసే వాటర్ ట్యాంక్ ను పరిశీలించారు. ఇది వరకు కడప నగరానికి రోజు మార్చి రోజు తాగునీటిని సరఫరా చేయడం జరిగేది. నగరవాసులు మంచినీటి అవసరాల దృష్ట్యా ప్రస్తుతం ప్రతి రోజు మున్సిపల్ వాటర్ సరఫ చేయడం జరుగుతోంది. అందులో భాగంగా అలంఖాన్ పల్లెలోని మంచినీటి పథకం ద్వారా పరిసర ప్రాంతాల్లోని సాటిలైట్ సిటీ, మూడు డివిజన్లకు నీటి సరఫరా నిర్వహణను జిల్లా కలెక్టర్ పరిశీలించి నగర కమిషనర్ కు పలు సూచనలిచ్చారు.ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో మురళి, కెఎంసి కమిషనర్ రాకేష్ చంద్రం, కెఎంసి ఎస్ఈ చెన్నకేశవ రెడ్డి, టిడ్కో ఈఈ బలరామయ్య, కడప తహసీల్దార్ మహబూబ్ చాంద్ హౌసింగ్, టిడ్కో సిబ్బంది పాల్గొన్నారు.



# వీరశైవ లింగాయత్ సమాజ సమస్యలు పరిష్కారానికి కృషి: టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, మార్చి 29 :



సంగారెడ్డి జిల్లా పోతిరెడ్డిపల్లిలో ఆదివారం నిర్వహించిన వీరశైవ లింగాయత్ సమాజ సమావేశం రాజకీయ, సామాజిక ప్రాధాన్యతను సంతరించుకుంది. పీఎస్ఆర్ గార్డెన్ వేదికగా జిల్లా అధ్యక్షుడు ఇప్పపల్లి నర్సింలు అధ్యక్షతన, అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సమాజ సమస్యలపై స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వీరశైవ లింగాయత్ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. సమాజ అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ముఖ్యంగా బసవ భవనం నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

సమాజ ఐక్యతే అభివృద్ధికి మూలమని పేర్కొంటూ, అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. శైవ సంప్రదాయాలకు ప్రతీక అయిన బసవేశ్వరుడు చూపిన మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు మరెల్లి అడవప్ప, వెన్న చక్రేశ్వర్, అశోక్, మహిళా విభాగానికి చెందిన అరుణ, శారద, కోశాధికారి సంతోష్ పాటిల్, అణిశెట్టి జయప్రకాష్, జిల్లా అధికార ప్రతినిధి శరత్ బాబు, మీడియా ఇన్‌చార్జ్ మల్లేశం, మండల తాలూకా అధ్యక్షులు శివకుమార్, నాగేశ్వర్, సతీష్ పాటిల్, మాటూరి సంతోష్, ప్రసాది రవిశంకర్, నవీన్, మహిళా సర్పంచులు, కౌన్సిలర్లు మరియు వీరశైవ సమాజ సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ కేసులకు త్వరితగతిన పరిష్కారం : జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లా కోర్టులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవాని చంద్ర, గౌరవ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ లోక్ అదాలత్ వేదికగా పెండింగ్‌లో ఉన్న వివాదాలను సులభంగా, వేగంగా పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన, కుటుంబపరమైన వివాదాలు, వైవాహిక సమస్యలు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ వంటి కేసుల్లో ఇరువర్గాలు పరస్పరం చర్చించుకుని రాజీకి రావచ్చని తెలిపారు.

దీంతో కోర్టు విచారణలు, దీర్ఘకాల న్యాయ ప్రక్రియల వల్ల కలిగే ఇబ్బందులు తగ్గుతాయని పేర్కొన్నారు. చిన్న చిన్న వివాదాలపై కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు వృథా చేసుకోవడం కంటే పరస్పర అంగీకారంతో సమస్యలను పరిష్కరించుకోవడం ఉత్తమ మార్గమని సూచించారు. పెండింగ్ కేసులను గుర్తించి, ఇరువర్గాలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవాని చంద్ర మాట్లాడుతూ లోక్ అదాలత్‌లు ప్రజలకు త్వరిత, తక్కువ వ్యయంతో న్యాయం అందించే సమర్థవంతమైన వేదికలని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లాకు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జిగా సేవలందిస్తున్న ఆమె, ఇరువర్గాలు పరస్పర అంగీకారంతో వివాదాలను పరిష్కరించుకోవడం ద్వారా కోర్టులపై భారం తగ్గడమే కాకుండా సామరస్య వాతావరణం నెలకొంటుందని అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, జిల్లా అధికారులు, బ్యాంకు ప్రతినిధులు, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# భద్రత గమ్యం సురక్షిత ప్రయాణం



ములుగు జిల్లా ప్రతినిధి, మార్చి 29 (భారత శక్తి) : ప్రజలందరూ భద్రత గమ్యం సురక్షిత ప్రయాణం చేయాలని ములుగు ఎస్సై ఉపేందర్ రావు అన్నారు.

ములుగు జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామ్నాద్ ఆదేశాల మేరకు ఎస్ఐ ఉపేందర్ రావు నేతృత్వంలో సేఫర్ రోడ్స్ అవేర్‌నెస్ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు.

రోడ్డు ప్రమాదాలు తగ్గాలంటే... హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరి. స్పీడ్ లిమిట్ పాటిస్తూ, మద్యం సేవించి, ఫోన్ చూస్తూవాహనాలను నడుపరాదని తెలిపారు.

ప్రజలందరూ జాగ్రత్తగా ఉండి, సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని మా విన్నపం. అందరూ ఒక్కటై ప్రమాదాలను ఆపుదాం.

# స్టార్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్

సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, మార్చి 29:



సంగారెడ్డి పట్టణంలోని పీఎస్ఆర్ గార్డెన్‌లో వీరేశైవ సమాజం జిల్లా అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక సేవలో భాగంగా స్టార్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం విశేషం. ఈ హెల్త్ క్యాంప్‌ను స్టార్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సతీష్ పాటిల్, డాక్టర్ బిందు ఆధ్వర్యంలో నిర్వహించారు. వైద్య బృందం సుమారు 100 మంది రోగులను పరిశీలించి, అవసరమైన చికిత్స అందించడంతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో ఒక మంచి ప్రయత్నంగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# నేడు కలెక్టరేట్ లో ప్రజావాణి - గిరివాణి : జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ములుగు జిల్లా ప్రతినిధి, మార్చి 29 (భారత శక్తి) : జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి - గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం ఐటీడీఏ ఏటూరు నాగారం లో నిర్వహించే గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నేడు (సోమవారం) కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని గిరిజనులు, గిరిజనేతరులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకొని తమ అర్జీలను సమర్పించాలని, జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# సంత ప్రారంభించిన సర్పంచ్ కోతి స్రవంతి ప్రవీణ్




జనగామ ప్రతినిధి(భారత శక్తి)మార్చి29:

దేవరుప్పుల మండలం లోని కోలుకొండ గ్రామం లో ప్రతి ఆదివారం సంత నిర్వహించడం జరుగుతుంది అని కోలుకొండ గ్రామ సర్పంచ్ కోతి స్రవంతి ప్రవీణ్ అన్నారు. ఆదివారం సంత ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఆదివారం సంత నిర్వహించుటకు గ్రామపంచాయతీ, గ్రామసభ సమావేశం ద్వారా ఆదివారం సంత నిర్వహించుకొనుటకు తీర్మానం చేయడం జరిగిందని అన్నారు. సంతలో కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, దినుసులు, మేకలు, గొర్రెలు ఇతర వస్తువులు విక్రయించడానికి అవకాశం కల్పించడం జరుగుతుందని అన్నారు. ఇట్టి అవకాశాన్ని కోలుకొండ గ్రామ ప్రజలు, పరిసర గ్రామాల రైతులు, చిరు వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ చింత జయమ్మ, వార్డు సభ్యులు మిట్ట స్వరూప బిక్షపతి, వాసర్ల బీరప్ప,భాషంపల్లి జ్యోతి, కన్నబోయిన చిన్న నరసయ్య, గనుపాక ఆగయ్య,రచ్చ శ్రావణ్, మమ్మద్ షాబుద్దీన్, మాచర్ల అరుణ, గనుపాక నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం

జనగామ ప్రతినిధి(భారత శక్తి)మార్చి29:



దేవరుప్పుల మండలం, కోలుకొండ గ్రామంలో బొడ్రాయి వద్ద, గ్రామ సర్పంచ్ కోతి స్రవంతి ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో, అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు.

ఈ పవిత్ర కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్స్, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు, వివిధ రాజకీయ నాయకులు, యువజన నాయకులు, గ్రామ ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని, భక్తిశ్రద్ధలతో శ్రీ సీతారాముల వారి దివ్య కళ్యాణాన్ని వీక్షించి ఆశీర్వాదాలు పొందారు. బ్రాహ్మణుల వేదమంత్రాల నడుమ, మంగళ వాయిద్యాల మధ్య నిర్వహించిన ఈ కళ్యాణ మహోత్సవం గ్రామానికి ఆధ్యాత్మిక వాతావరణాన్ని తీసుకువచ్చి, అందరికీ ఆనందాన్ని పంచింది.

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన, సహకరించిన ప్రతి ఒక్కరికీ గ్రామ ప్రజల తరఫున గ్రామ సర్పంచ్ కోతి స్రవంతి ప్రవీణ్ గౌడ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# సరస్వతీ పుత్రులు పద్మశ్రీ డాక్టర్ పుట్టపర్తి నారాయణాచార్యులు

## జిల్లా రెవెన్యూ అధికారి సి.వెంకటనారాయణమ్మ

కర్నూలు ,(భారత శక్తి)మార్చి29:సరస్వతీ పుత్రులు పద్మశ్రీ డాక్టర్ పుట్టపర్తి నారాయణాచార్యులు అని జిల్లా రెవెన్యూ అధికారి సి.వెంకట నారాయణమ్మ ఆయన జన్మదిన సందర్భంగా పేర్కొన్నారు. శనివారం ఉదయం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పుట్టపర్తి నారాయణాచార్యుల జన్మదిన వేడుకలలో జిల్లా రెవెన్యూ అధికారి సి.వెంకట నారాయణమ్మ పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ...పుట్టపర్తి నారాయణాచార్యులు కవిగా, పండితునిగా, అవధానిగా, విమర్శకునిగా, వ్యాఖ్యాతగా, వక్తగా, అనువాదకునిగా, వాగ్గేయకారునిగా అనేక సాహిత్య ప్రక్రియలలో గొప్ప పాత్ర పోషించారు.

# శైవ లింగాయత్ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా: ఎంపీ రఘునందన్ రావు – బసవ భవనం నిర్మాణానికి నా వంతు కృషి

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, మార్చ్ 29 :



సంగారెడ్డి జిల్లా పోతిరెడ్డిపల్లిలో ఆదివారం జరిగిన వీరశైవ లింగాయత్ సమాజం సమావేశం రాజకీయ, సామాజిక ప్రాధాన్యతను సంతరించుకుంది. పీఎస్ఆర్ గార్డెన్ వేదికగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ సమావేశంలో మెదక్ ఎంపీ ఎంపీ రఘునందన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని సమాజ సమస్యలపై స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వీరశైవ లింగాయత్ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. సమాజ అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ముఖ్యంగా వీరశైవ లింగాయత్ భవన నిర్మాణానికి సంబంధించిన అంశంపై స్పందిస్తూ, మరో ఎంపీ సురేష్ షెట్కార్‌తో కలిసి సహకారం అందిస్తానని తెలిపారు. సమాజ ఐక్యతే అభివృద్ధికి మూలమని పేర్కొంటూ, అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. శైవ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బసవేశ్వరుడు చూపిన మార్గంలో నడవాలని సూచించారు. కంది మండలంలోని కాశీపూర్ గ్రామంలో భవన నిర్మాణానికి కేటాయించిన భూమి విషయంలోనూ ఎంపీ స్పష్టత ఇచ్చారు. ఆ భూమికి సంబంధించిన లీగల్ అంశాలు సక్రమంగా ఉంటే, అన్ని విషయాలను తానే చూసుకుంటానని, ఎట్టి పరిస్థితుల్లోనూ భవన నిర్మాణం పూర్తి చేయించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో మహిళల భాగస్వామ్యం విశేషంగా కనిపించింది. మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో మహిళల పాత్రను గుర్తించడంతో పాటు, వారి సమస్యలపై కూడా చర్చించారు. సమాజ నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొత్తంగా, ఈ సమావేశం వీరశైవ లింగాయత్ సమాజ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే దిశగా కీలకంగా మారింది. ఎంపీ ఇచ్చిన హామీలు సమాజంలో కొత్త ఆశలను రేకెత్తించాయి.

# ధురంధర్ వసూళ్లు: ఏంటి రూ.500 కోట్లు వాళ్లకు ఇవ్వాలా?

బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ లీడ్ రోల్ లో దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన ధురంధర్ సిరీస్ చిత్రాలు వరల్డ్ వైడ్ గా చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా పాకిస్థాన్ లోని కరాచీ నగరంలోని లియారీ ప్రాంతం నేపథ్యంలో రూపొందిన ఆ సినిమాలు అక్కడి ప్రజల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తించాయని చెప్పాలి. అయితే అక్కడ రెండు మూవీలు కూడా రిలీజ్ అవ్వలేదన్న సంగతి తెలిసిందే. 2025 డిసెంబర్ లో విడుదలైన ధురంధర్ మొదటి భాగం బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సాధించగా, దాని సీక్వెల్ ధురంధర్ 2 రీసెంట్ గా విడుదలై భారీ వసూళ్లతో ప్రస్తుతం అదరగొడుతోంది. ఇప్పటికే ఆ సినిమా రూ. 1000 కోట్ల మార్క్ దాటి దూసుకుపోతోంది. ఈ నేపథ్యంలో లియారీ ప్రాంత ప్రజల రెస్పాన్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. సినిమాలో తమ ప్రాంత జీవన విధానాన్ని చూపించిన తీరు పట్ల లియారీ ప్రజలు ఆసక్తికర వ్యాఖ్యలు చేస్తున్నారు. ముఖ్యంగా సినిమా లాభాల్లో తమకు షేర్ ఇవ్వాలని డిమాండ్ చేయడం నవ్వులు పూయిస్తోంది. కొన్ని వైరల్ వీడియోల ప్రకారం, సినిమా కలెక్షన్స్ లో 80 శాతం తమకే ఇవ్వాలని వారు పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఇంకా కొందరు స్థానికులు మరింత సెటైరికల్ గా స్పందిస్తూ, ధురంధర్ 2 రూ. 1000 కోట్లకు పైగా వసూలు చేసిన నేపథ్యంలో, అందులో కనీసం



రూ. 500 కోట్లు తమ ప్రాంత అభివృద్ధికి ఇవ్వాలని కోరుతున్నారు. ఆ డబ్బుతో లియారీ ప్రాంతంలో రోడ్లు, మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేసుకుంటామని వారు చెబుతున్నారు. అయితే, ఈ వ్యాఖ్యలు పూర్తిగా ఫన్నీగా చేసినవేనని వీడియో చూస్తే అర్థమవుతోంది. అయినప్పటికీ ఆ వీడియో సోషల్ మీడియాలో ఫుల్ గా షేర్ అవుతూ ట్రెండింగ్‌లో నిలిచింది. లియారీ ప్రజల రెస్పాన్స్ కు నెటిజన్లు నవ్వుకుంటున్నారు. అదే సమయంలో, సినిమాలో తమ ప్రాంతాన్ని గ్యాంగ్ వార్లు, డ్రగ్స్, హింసకు కేంద్రంగా చూపించడంపై కొంతమంది అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. లియారీకి మంచి యాంగిల్ కూడా ఉందని, భవిష్యత్తులో తమ ప్రాంతాన్ని పాజిటివ్ గా చూపించాలని కోరుతున్నారు. అయినా కూడా.. ధురంధర్ సినిమాతో తమ ప్రాంతం ఇంటర్నేషనల్ రేంజ్ లో గుర్తింపు పొందిందని వారు అభిప్రాయపడుతున్నారు. తమ లైఫ్ స్టైల్ ను ప్రపంచానికి చూపించినందుకు దర్శకుడు ఆదిత్య ధర్ ను ప్రశంసించడం కూడా వైరల్ అవుతున్న వీడియోలో కనిపిస్తోంది. మొత్తానికి ఒక సినిమా విజయంతో దాని కథా నేపథ్యం ఉన్న ప్రాంతం ఇలా చర్చకు రావడం ఆసక్తికరంగా మారింది. లియారీ ప్రజల వినూత్న డిమాండ్లు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ హాట్ టాపిక్ గా మారాయి.

## “అల్లు అర్జున్ ఇంత గొప్ప డాన్సర్ కావడానికి నేనే కారణం”: రాధిక ఫన్నీ కామెంట్స్



సీనియర్ నటి రాధికా శరత్‌కుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌పై చేసిన సరదా వ్యాఖ్యలు సోషల్ మీడియాలో నవ్వులు పూయిస్తున్నాయి. అల్లు అర్జున్ ఇంత గొప్ప డ్యాన్సర్ కావడానికి పరోక్షంగా తానే కారణమని ఆమె చమత్కరించారు. ప్రస్తుతం ఆమె న్యాయనిర్ణేతగా వ్యవహరిస్తున్న ఒక డ్యాన్స్ రియాలిటీ షోలో ఈ ఆసక్తికర సంభాషణ జరిగింది. షోలో భాగంగా ఒక కంటెస్టెంట్ ‘పుష్ప’ సినిమాలోని పాటకు అద్భుతంగా డ్యాన్స్ చేశాడు. ఆ ప్రదర్శన చూసిన అనంతరం రాధిక మాట్లాడుతూ.. “అల్లు అర్జున్ అంత మంచి డ్యాన్సర్ అవ్వడానికి కారణం నేనే” అని అన్నారు. దీంతో అక్కడున్న వారంతా ఆశ్చర్యపోయారు. దీనికి ఆమె వివరణ ఇస్తూ, “చాలా ఏళ్ల క్రితం గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో నేను ఒక సినిమా చేశాను. ఆ సినిమాలో ఒక చిన్న పిల్లాడిని ఎత్తుకుని రైల్వే ట్రాక్‌పై పరుగెత్తే సన్నివేశం ఉంది. ఆ అబ్బాయి ఎవరో కాదు, చిన్నప్పటి అల్లు అర్జున్. బన్నీని అలా ఎత్తుకుని డ్యాన్స్ ఎలా చేయాలో నేనే నేర్పించాను” అంటూ నవ్వుతూ పాత జ్ఞాపకాన్ని పంచుకున్నారు. ప్రస్తుతం ‘పుష్ప’ చిత్రాలతో పాన్ ఇండియా స్టార్‌డమ్ అందుకున్న అల్లు అర్జున్, దర్శకుడు అట్లీతో ఒక భారీ ప్రాజెక్ట్ చేస్తున్నారు. ఈ సమయంలో రాధిక చేసిన ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అయ్యాయి. ఆమె చేసిన ఫన్నీ కామెంట్స్‌ను అల్లు అర్జున్ అభిమానులు కూడా సరదాగా ఆస్వాదిస్తూ షేర్ చేస్తున్నారు.

## వచ్చే నెలలోనే ముహూర్తం



విజయోత్సాహంలో ఉన్న అగ్ర కథానాయకుడు చిరంజీవి తన కొత్త సినిమా కోసం రంగంలోకి దిగేందుకు సిద్ధమయ్యారు. వచ్చే నెల 20 నుంచే చిత్రాన్ని పట్టాలెక్కించేలా ప్రణాళికలు సిద్ధమయ్యాయి. బాబీ దర్శకత్వంలో ఆ చిత్రం రూపొందనుంది. విజయవంతమైన ‘వాల్తేరు వీరయ్య’ తర్వాత చిరంజీవి బాబీ కలయికలో రూపొందుతున్న చిత్రమిది. ఈసారి పూర్తిస్థాయి యాక్షన్ ప్రధానమైన కథని సిద్ధం చేశారు బాబీ. భారీ హంగులతో రూపొందనున్న ఆ చిత్రం కోసం కథానాయికలు, ఇతర ప్రధాన తారాగణం ఎంపికపై కసరత్తులు జరుగుతున్నట్టు తెలుస్తోంది. సంక్రాంతికి ‘మన శంకర వరప్రసాద్‌గారు’తో ఘన విజయాన్ని అందుకున్నారు చిరంజీవి.

## ‘చిచ్చుబుడ్డి’లా తళుక్కుమన్న బ్యూటీ.. ఎవరీ జోనితా గాంధీ?

ఇన్నాళ్లు తాను తెరపై డ్యాన్స్ చేయలేదనే లోటును భర్తీ చేసుకున్నారు నటుడు అడివి శేష్. తన కొత్త సినిమా ‘డెకాయిట్’లోని ‘చిచ్చుబుడ్డి’ పాటతో అదరగొట్టారు. రీసెంట్‌గా విడుదలైన ఈ వీడియో సాంగ్‌లో ఆయనతో కలిసి స్టెప్పులేసిన ఓ బ్యూటీ కూడా అందరి దృష్టిని ఆకర్షించారు. ఆమె మరెవరో కాదు గాయని జోనితా గాంధీ. ఈ ‘చిచ్చుబుడ్డి’ పాటను కూడా ఆమే పాడారు. జోనితా ఇంతకుముందు తెలుగులో పాడిన పాటలేవి? ఆమె నేపథ్యమేంటి..?

**ఆల్బమ్స్‌తో సినీ ఛాన్స్..**

జోనితా దిల్లీలో పుట్టారు. తొమ్మిది నెలల వయసులో కుటుంబం టొరంటోకి షిఫ్ట్ అయింది. ఆమె అక్కడే చదువుకొన్నారు. ఏడేళ్ల వయసులోనే సంగీతంపై ఆసక్తి నెలకొంది. అలా పాటలు పాడడం హాబీ అయింది. ఒకవైపు సాధన చేస్తూనే తాను క్రియేట్ చేసిన మ్యూజిక్ ఆల్బమ్స్‌ను యూట్యూబ్‌లో పెట్టేవారు. వాటికి ఆదరణ దక్కడంతో సింగర్‌గా స్థిరపడాలని నిర్ణయించుకున్న కొన్నాళ్ల తర్వాత భారత్‌కు తిరిగొచ్చారు.

# సినిమా

## సాంప్రదాయాన్ని గౌరవిస్తూనే..



బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్ట్ అమీర్ ఖాన్ తన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ తాజాగా కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలు పంచుకున్నాడు. వెండితెరపై ఎన్నో వైవిధ్యమైన పాత్రలు పోషించిన ఆయన నిజ జీవితంలో మాత్రం చాలా కట్టుబాట్ల మధ్య పెరిగాడట. తన కుటుంబ చాలా సాంప్రదాయబద్ధమైనది కావడంతో కొన్ని రకాల సినిమాలు చూసేందుకు ఆయనకు అవకాశం కూడా ఉండేది కాదట. ముఖ్యంగా రొమాంటిక్ సినిమాల విషయంలో చాలా కఠినమైన నిబంధనలు ఉండేవని గుర్తు చేసుకున్నాడు. అప్పట్లో బాలీవుడ్ లేదా హాలీవుడ్ లో వచ్చే ప్రేమ కథా సినిమాలను చూడటానికి తనకు అనుమతి ఉండేది కాదట. సినిమాలంటే కేవలం వినోదం మాత్రమే కాదని, అవి పిల్లల మనస్తత్వంపై ప్రభావం చూపుతాయని పెద్దలు భావించేవారట. ఇంట్లో ఇన్ని కట్టుబాట్లు ఉన్నప్పటికీ సినిమాలపై తనకున్న మక్కువ తగ్గలేదని చెప్పాడు. ఒకవైపు సంప్రదాయ విలువలను గౌరవిస్తూనే మరోవైపు కళ పట్ల తనకునన్ ఆసక్తిని పెంచుకున్నాడట.

## నాన్న కోసం



గ్లామర్ ప్రపంచంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటి మాళవిక నాయర్. తెలుగులో చేసింది తక్కువ సినిమాలే అయినా గుర్తుండిపోయే పాత్రలతో ప్రేక్షకుల మనసుల్లో సుస్థిర స్థానాన్ని ఆక్రమించుకుంది. ప్రస్తుతం శర్వానంద్ సరసన బైకర్ చిత్రంతో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతుంది. ఢిల్లీలో పుట్టి కొచ్చిలో పెరిగిన ఈ కేరళ కుట్టికి చిన్నప్పటి నుంచి చదువంటే ప్రాణం. సైన్స్ సబ్జెక్ట్ మంచి మార్కులు సాధించే ఆమె ఒకప్పుడు ఆస్ట్రోనాట్ కావాలని కలలు కందట. నిజానికి సినిమాల్లోకి రావడం వెనుక తన తండ్రి శశి నాయర్ ప్రోత్సాహం ఎంతో ఉందట. ఆయనకు నటుడు కావాలనే కోరిక తీరక పోవడంతో తన కుమార్తెను వెండితెరపై చూడాలని ఆశ పడ్డాడట. ఆ విధంగా బాల నటిగా మోడలింగ్‌లో కెరీర్ ప్రారంభించి సినిమాల్లోకి అడుగుపెట్టింది. మాళవిక ఫొటోలు చూసిన దర్శకుడు నాగ్ అశ్విన్ స్వయంగా ఫోన్ చేసి ఎవడే సుబ్రహ్మణ్యం కథను పంపాడట. ఆ కథ విన్న ఆమె తండ్రి కచ్చితంగా చేయాలని పట్టు బట్టడంతో తెలుగు తెరకు పరిచమైందట.

## బాలయ్య సరసన డింపుల్ హయాతి



గోపీచంద్ మలినేని దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ ఒక భారీ యాక్షన్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో నటిస్తున్న విషయం తెలిసిందే. వీరసింహారెడ్డి వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఒక ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ నగర్‌లో చక్కర్లు కొడుతోంది. ముంబై బ్యాక్‌డ్రాప్ లో సాగే ఈ పవర్‌ఫుల్‌యాక్షన్ చిత్రంలో ఇప్పటికే నయనతార మెయిన్‌హీరోయిన్‌గా నటిస్తుండగా.. రెండో హీరోయిన్‌గా యంగ్ బ్యూటీ డింపుల్ హయాతిని ఎంపిక చేసినట్లు సమాచారం. సినిమా సెకండ్ హాఫ్‌లో వచ్చే కీలకమైన మలుపుల్లో ఆమె పాత్ర ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంటుందని టాక్. దీనిపై త్వరలోనే చిత్ర యూనిట్ నుంచి అధికారిక ప్రకటన వెలువడనుంది.


# అటవీ భూమిలో 'నమిశ్రీ' అక్రమ సామ్రాజ్యం!












NAMISHREE PROJECTS

TO WHOMSOEVER IT MAY CONCERN

Please find appended below the list of encumbrances on the land of the under-construction project **"ARIA"** situated at Survey 121/part, situated at Tatianaram Village, Abdullapurment Mandal, (Previously Hayathnagar Mandal, Ranga Reddy District). We undertake that the below disclosure is to the best of our knowledge and as per the information available with us as on date.

**Disclosure:**

The promoter has obtained financial assistance by way of Construction Finance of Rs.**100,00,00,000**/-(Rupees **One Hundred Crore Only**) from Bajaj Housing Finance Limited and has opened collection account for depositing project receivables with the account title "**NAMISHREE PROJECTS ARIA COLLECTION ACCOUNT**", having account no. **250002011978**, IFSC code **INDB0000006** with IndusInd Bank.

For Namishree Projects

Partner

15th Floor, T19 Towers, Ranigunj, Secunderabad-500003.
Ph: 040-29557744, Email : namishreeprojects@gmail.com, www.namishree.com

హైదరాబాద్, మార్చి 29 (భారత శక్తి): నిబంధనలంటే సామాన్యుడికి గుదిబండలు.. బడా రియల్టర్లకు మాత్రం రబ్బరు బ్యాండ్లు! అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తట్టిఅన్నారంలో 'నమిశ్రీ అరియా' ప్రాజెక్టు పేరుతో సాగుతున్న భూ దందా చూస్తుంటే ఇది అక్షరాలా నిజమనిపిస్తోంది. అటవీ శాఖకు చెందిన పచ్చని భూములను, ప్రభుత్వానికి చెందిన కోట్లాది రూపాయల ఆస్తులను మింగేస్తూ.. కాంక్రీటు కోటలు కడుతున్నా యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. సర్వే నంబర్ల మాయాజాలంతో, ఫోర్జరీ డాక్యుమెంట్లతో సాగుతున్న ఈ 'రియల్' మాఫియా వెనుక ఉన్నది ఎవరు?

**1. అనుమతుల మాటున 'అటవీ' కబ్జా!**

నమిశ్రీ సంస్థ అరియా ప్రాజెక్టు కోసం సర్వే నంబర్ 121లో అనుమతులు పొందింది. RERA రిజిస్ట్రేషన్ నంబర్: 02400061375 HMDA బిల్డింగ్ పర్మిషన్ (BP) నంబర్: 001610/BP/HMDA/0341/g1/GHT/2023 కానీ గ్రౌండ్ రియాలిటీ చూస్తే విస్తుపోవాల్సిందే. అక్కడ ఉన్నది కేవలం 2 ఎకరాల 35 గుంటలే అయితే.. పక్కనే ఉన్న సర్వే నంబర్ 117/6కు చెందిన 4 ఎకరాల అటవీ భూమిని, సర్వే నంబర్ 122లోని మరో 2 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ప్రాజెక్టులో కలిపేశారు. అనుమతులు పొందిన విస్తీర్ణం కంటే రెట్టింపు స్థాయిలో ఆక్రమణలు జరగడం వెనుక అధికారుల అండదండలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

**2. ఏడీ స్కెచ్‌ను మింగేసిన 'అవినీతి' తిమింగలాలు!**

ఏడీ శ్రీనివాసులు ఇచ్చిన రెవెన్యూ స్కెచ్‌లో నిర్మాణాలు అటవీ భూమిలో జరుగుతున్నాయని తేటతెల్లమవుతోంది. మరి ఫారెస్ట్ అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారు? నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయి పరిశీలన చేయాల్సిన హెచ్ఎండీఏ అధికారులు ఏసీ గదుల్లో కూర్చుని ఫైళ్లు ఎలా క్లియర్ చేశారు? 'నమిశ్రీ' నుంచి ముట్టిన ముడుపుల మత్తులో అధికారులు అటవీ సంపదను పణంగా పెట్టారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**3. ఫోర్జరీ 'రాయుళ్ల'పై ఎఫ్ఐఆర్ ఉన్నా బరితెగింపు!**

ఈ వ్యవహారంలో ఫోర్జరీ పత్రాల బాగోతం బయటపడటంతో ఆర్డీఓ విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలకు ఆదేశించారు. సంస్థ ప్రతినిధులు అమరేందర్ రెడ్డి, ధర్మవీర్ రెడ్డిలపై ఇబ్రహీంపట్నం పీఎస్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. చట్టం తన పని తాను చేసుకుపోవాల్సింది పోయి.. ఇక్కడ రియల్టర్ల అక్రమ నిర్మాణాలు చకచకా సాగిపోతున్నాయి. పోలీసులకు దొరికినా, అధికారులకు ఆధారాలు ఇచ్చినా పనులు ఆపకపోవడం వెనుక ఉన్న 'అదృశ్య హస్తం' ఎవరిది?

**4. మున్సిపల్ అధికారుల 'లూటీ' రాజకీయం!**

నాగోల్ సర్కిల్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ముడుపుల మత్తులో కనీసం నోటీసులు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పాటిల్, చర్యలు ఎక్కడ? నాగోల్ సర్కిల్ డీసీ రవీందర్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి మధు తీరుపై బాధితులు మండిపడుతున్నారు. ఫిర్యాదులు అందినా "మాకు సంబంధం లేదు.. హెచ్ఎండీఏను అడగండి" అంటూ తప్పించుకోవడం ముమ్మాటికీ బాధ్యతారాహిత్యమే.


**5. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 'కాసుల' కటకట!**

ప్రాజెక్టు అక్రమమని ఆధారాలతో వార్తా కథనాలు వస్తున్నా, ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నా సరూర్ నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు ఆపకపోవడం విస్మయానికి గురి చేస్తోంది. భారీగా చేతులు మారిన ముడుపుల వల్లే అక్రమ డాక్యుమెంట్లకు చట్టబద్ధత కల్పిస్తున్నారా? ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టి, ప్రైవేటు వ్యక్తుల జేబులు నింపే ఈ దందాలో రిజిస్ట్రేషన్ శాఖ వాటా ఎంత?

**డిమాండ్:**

రంగారెడ్డి జిల్లా కలెక్టర్, నిఘా విభాగాలు, మరియు ముఖ్యంగా హైడ్రా (HYDRAA) చీఫ్ రంగనాథ్ గారు వెంటనే స్పందించి ఈ వెయ్యి కోట్ల భూకుంభకోణంపై విచారణ జరిపించాలి. మున్సిపల్ శాఖామాత్యులు సీఎం రేవంత్ రెడ్డి గారు ఈ అక్రమ సామ్రాజ్యంపై దృష్టి సారించి, బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## నియోజకవర్గాల పునర్విభజన అంటే రేవంత్‌కు భయమెందుకు? : లక్ష్మణ్



హైదరాబాద్, మార్చి 29 (భారత శక్తి): నియోజకవర్గాల పునర్విభజన అంటే సీఎం రేవంత్‌రెడ్డి జంకుతున్నారని రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ అన్నారు. చట్టసభల్లో 50శాతం సీట్లు పెంచుతున్నామంటే.. ఉత్తరాది, దక్షిణాది అని వక్రీకరించి మాట్లాడుతున్నారని విమర్శించారు. మహిళల సాధికారత కోసం చట్టసభల్లోనూ 33 శాతం రిజర్వేషన్ తీసుకొచ్చేలా మోదీ ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "పునర్విభజన చేస్తే ఉత్తరాదిలో లాభం.. దక్షిణాదిలో అన్యాయం జరుగుతుందని ప్రచారం చేస్తున్నారు. జనాభాకు అనుగుణంగా సీట్ల పెంపు జరిగితే.. ప్రజలకి లాభం చేకూరుతుందని ప్రతిపాదన తెస్తే ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారు? రాజకీయ అంశాల ఆధారంగా నియోజకవర్గాల పెంపు ఉండదు.. ప్రజా అవసరాలు, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డీలిమిటేషన్ ఉంటుంది. గత ప్రభుత్వం ఉమ్మడి ఏపీలో రైల్వేకి రూ.11 వందల కోట్లు ఇస్తే.. భాజపా ప్రభుత్వం ఏపీకి 9 వేల కోట్లు, తెలంగాణకి రూ.7 వేల కోట్లు కేటాయించింది. మూడు హైస్పీడ్ రైళ్లను కూడా హైదరాబాద్‌కు కేటాయించింది. డీలిమిటేషన్ వల్ల ఏ రకంగా అన్యాయం జరుగుతుందో రేవంత్‌రెడ్డి చెప్పాలి. పసలేని వితండ వాదనలు చేయొద్దు. స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో ఏకకాలంలో ఎన్నికలు జరిగాయి. ఇప్పుడు అదే మాట చెబితే ఎందుకు జడుస్తున్నారో తెలియడం లేదు. రాజకీయ అవసరాల కోసం కేంద్రం నిర్ణయాన్ని తప్పుబడితే తెలంగాణ ప్రజలు క్షమించరు" అని లక్ష్మణ్ అన్నారు.

## సీఎం తమ్ముడు, బావమరిదిపై విచారణకు సిద్ధమా? : హరీశ్‌రావు సవాల్



హైదరాబాద్, మార్చి 29 (భారత శక్తి): తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి (Revanth Reddy) బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు (Harish Rao) సవాల్ విసిరారు. "నా బావమరిది, తమ్ముడిపై సీఎం ఆరోపణలు చేశారు. సీఎం తమ్ముడు, బావమరిదిపై అవినీతి ఆరోపణలు ఉన్నాయి. నా బావమరిది, తమ్ముడిపై వచ్చిన ఆరోపణలపై విచారణకు సిద్ధం. సీఎం తమ్ముడు, బావమరిదిపై వచ్చిన ఆరోపణలపై విచారణకు సిద్ధమా? హౌసింగ్ కమిటీ కాదు.. సీబీసీఐడీ కాదు.. సిట్టింగ్ జడ్జితో విచారణ చేయిద్దాం హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణకు నేను సిద్ధం.. సీఎం సిద్ధమా? పొంగులేటిని కాపాడేందుకు వంద అబద్ధాలు ఆడి రేవంత్‌రెడ్డి దొరికిపోయారు. ఏ పని కోసం నేనెప్పుడూ పొంగులేటికి ఫోన్ చేయలేదు. పొంగులేటి కంపెనీ అవినీతికి పాల్పడిందని అందరికీ అర్థమైంది. తప్పు జరిగిందని సీఎం, మంత్రి అసెంబ్లీలోనే ఒప్పుకొన్నారు. సీఎం, పొంగులేటి మధ్య లావాదేవీలు ఉంటాయి. వాళ్లు భూములను చెరిసగం పంచుకుంటారు. సభా సంఘం వేస్తే అన్నీ బయటకు వస్తాయని భయపడుతున్నారు. కోటి ఎకరాలు నిషేధిత జాబితాలో చేర్చి బేరం కుదిరితే తొలగిస్తున్నారు" అని హరీశ్‌రావు ఆరోపించారు.

## ఐఐటిహెచ్ లో సండేస్ ఆన్ సైకిల్ కార్యక్రమాన్ని ప్రారంభించిన బ్యాడ్మింటన్ దిగ్గజం పుల్లల గోపీచంద్

- **ఆరోగ్య విద్యలో సైక్లింగ్, ఆఫ్ మారథాన్ మారథాన్ ఎంతో అవసరం**
- **పాల్గొన్న ఐఐటి హెచ్ డైరెక్టర్ బి ఎస్ మూర్తి**
- **ఉత్సాహంగా సైక్లింగ్ చేసిన విద్యార్థులు**








సంగారెడ్డి, మార్చి 29(భారత శక్తి ప్రతినిధి):కంది మండలం లోని ఐఐటి హైదరాబాద్ క్యాంపస్లో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో క్విట్ ఇండియా కార్యక్రమాన్ని బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ ఆదివారం ముఖ్యఅతిథిగా హాజరై ఐఐటీ డైరెక్టర్ బి.ఎన్ మూర్తితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో 10 మందికి పైగా సైక్లిస్టులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన భారతదేశమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా కొనసాగుతున్న పిలుపునకు అనుగుణంగా ఇండియన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమన్నారు. ఆఫ్ మారథాన్ మారథాన్ తోపాటు ఫిట్నెస్ సైక్లింగ్ ఆరోగ్యకర జీవనశైలికి ఎంతో అవసరం అన్నారు. 10 కిలోమీటర్ల నుంచి 20 కిలోమీటర్ల సైక్లింగ్ మార్గాలతో పాటు స్టేషన్లో జుంబ కమ్యూనిటీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన నిర్వాహకులను అభినందించారు. నిత్యజీవితంలో క్రీడలను భాగం చేసుకోవాలని సూచించారు. శారీరక కార్యకలాపాలతో పాటు దీర్ఘకాలిక శక్తి క్రమశిక్షణ క్రీడలతోనే అలవాటైవతాయన్నారు. అనంతరం ఐఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ బి ఎస్ మూర్తి మాట్లాడుతూ విద్యలో ఆరోగ్య విద్య కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులు సైక్లింగ్ చేస్తూ ఆరోగ్య జీవనశైలిని అలవర్చుకోవాలన్నారు. నిరంతరంగా క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. సండే ఆన్సర్ సైకిల్ వంటి కార్యక్రమాలు సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తల్లిదండ్రులు నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఆస్ట్రేలియా పెద్దల సభ బరిలో తెలుగు వ్యాపారవేత్త



కాన్‌బెర్రా: ఆస్ట్రేలియాలో ఈ ఏడాది నవంబరులో జరగబోయే పెద్దల సభ ఎన్నికల్లో తెలుగు మూలాలు కలిగిన వ్యక్తి బరిలో నిలవనున్నారు. మెల్‌బోర్న్‌కు చెందిన వ్యాపారవేత్త దినేశ్ గౌరిశెట్టి లిబరల్ పార్టీ తరఫున పోటీ చేయనున్నారు. విక్టోరియా రాష్ట్రంలోని వెస్ట్రన్ మెట్రోపాలిటన్ రీజియన్ నుంచి ఎంపీగా పోటీ చేసేందుకు అర్హత సాధించారు. ఈ స్థానం నుంచి పోటీ విషయంలో ఆ పార్టీ అంతర్గతంగా నిర్వహించిన ఎన్నికల్లో ప్రస్తుత ఎంపీ మోయిరా డీమింగ్‌పై దినేశ్ పైచేయి సాధించారు. తద్వారా 2026 నవంబర్‌లో విక్టోరియా రాష్ట్ర ఎన్నికల్లో లిబరల్ పార్టీ తరఫున పోటీ చేసే అవకాశం దక్కించుకున్నారు. మోయిరా డీమింగ్‌కు మాజీ ప్రధాని టోనీ అబాట్ వంటి పెద్దల మద్దతు ఉన్నప్పటికీ దినేశ్ గౌరిశెట్టి చేతిలో ఓటమి పాలవ్వడం గమనార్హం. తెలుగు మూలాలు కలిగిన దినేశ్.. కొన్నేళ్లుగా ఆస్ట్రేలియాలో స్థిరపడ్డారు. మెల్‌బోర్న్‌లోని భారతీయ కమ్యూనిటీలో ఆయనకు మంచి గుర్తింపు ఉంది. తెలుగు పండగలు, ఇతర ముఖ్యమైన రోజుల్లో స్థానికంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు.

## మణికొండలోని అపార్ట్‌మెంట్‌లో అగ్ని ప్రమాదం



మణికొండ, మార్చి 29 (భారత శక్తి): :రంగారెడ్డి జిల్లా నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని మణికొండలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. రిద్ధిస్ గ్రాండియర్ అపార్ట్‌మెంట్ మూడో అంతస్తులోని ఓ ఫ్లాట్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. దీంతో అపార్ట్‌మెంట్‌లోని వాళ్లంతా భయాందోళనలకు గురయ్యారు. ఫ్లాట్‌లోని వాషింగ్ మెషీన్‌కు షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. ప్రమాదాన్ని గమనించిన యజమాని తన భార్య, ఇద్దరు పిల్లల్ని వెంటనే బయటకు తీసుకెళ్లడంతో వారికి ప్రమాదం తప్పింది.

# గడ్డిఅన్నారం డివిజన్‌లో బీజేపీలో చేరికల సందడి





* బీజేపీ రాష్ట్ర అధ్యక్షుల సమక్షంలో ఘన కార్యక్రమం

ఎల్బీనగర్, మార్చి 29 (భారత శక్తి): గడ్డిఅన్నారం డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ చేరికల కార్యక్రమం అత్యంత విజయవంతంగా జరిగింది. డివిజన్ అధ్యక్షులు దాసరి జయప్రకాశ్ నాయకత్వంలో డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ బస్ స్టాప్ వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శరామచంద్ర రావుని గడ్డిఅన్నారం డివిజన్ మాజీ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు ఘనంగా స్వాగతం పలికి, మర్యాదపూర్వకంగా కండువా కప్పి సన్మానించారు. అనంతరం వారి సమక్షంలో టీమ్ వివేకానంద, షార్య ఉత్సవ మండల్ సభ్యులు, వివిధ కాలనీలకు చెందిన యువత, మహిళలు పెద్ద ఎత్తున బీజేపీలో చేరారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ.. బీజేపీ సిద్ధాంతాలు మరియు అభివృద్ధి లక్ష్యాలు ప్రజలలో విశ్వాసాన్ని పెంచుతున్నాయని, ముఖ్యంగా యువత పెద్ద సంఖ్యలో పార్టీలో చేరడం శుభపరిణామమని తెలిపారు. గడ్డిఅన్నారం ప్రాంతంలో బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి కృషి, ప్రజలతో ఉన్న బలమైన అనుబంధం వల్లే ఈ భారీ చేరికలు సాధ్యమయ్యాయని ప్రశంసించారు. అదేవిధంగా గడ్డిఅన్నారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కీర్తిశేషులు బద్దం సుభాష్ రెడ్డి సేవలను స్మరించుకుంటూ, వారు చూపిన మార్గంలో పార్టీ మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. గడ్డిఅన్నారం ప్రాంత అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం బీజేపీ కట్టుబడి పనిచేస్తుందని, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గుర్తింపు, అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి (అర్బన్) జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎల్బీనగర్ ఇన్చార్జ్ సామ రంగారెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మాజీ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, చిలుకూరి రాంరెడ్డి, చింతల సురేందర్ నాథ్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు బండి నిర్మల, సుధాకర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొని కొత్తగా చేరిన సభ్యులను అభినందించారు.




ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఈస్ట్ యాదవ్ నగర్, డాక్టర్స్ కాలనీ, హుడా కాలనీ, ఆర్కేపురం, తెలంగాణ పార్కుల యందు పరిశుభ్ర వాతావరణం గావించారు.ఈ కార్యక్రమంలో సరూర్ నగర్ డిప్యూటీ కమీషనర్ బోనగిరి శ్రీనివాస్, విఎస్ఎన్ శ్రీనివాస్, రామమూర్తి, శ్రీనివాస్, జనార్ధన్ రెడ్డి, సర్కిల్ సిబ్బంది ఎస్ఎస్ బుచ్చయ్య, జవాన్లు, ఎస్ఎఫ్ఏలు స్వామి, శ్రీనివాస్, సత్య రిసోర్స్ పర్సన్స్, కాలనీ ఆర్ డబ్ల్యూఏలు పాల్గొన్నారు.

ఎల్బీనగర్, మార్చి 29 (భారత శక్తి):

# ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

* గ్రామాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని హామీ
* ఏడాది కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం
* సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్ రావు



సిద్దిపేట, మార్చి 29 (భారత శక్తి) : ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ గ్రామాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని బొప్పాపూర్ గ్రామ సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్ రావు అన్నారు.సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండలం బొప్పాపూర్ గ్రామంలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల సమస్యకు పరిష్కారం లభించింది.ఆదివారం గ్రామ సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్ రావు ఆధ్వర్యంలో నలుగురు లబ్ధిదారులైన గవ్వల మమత, దుంపలపల్లి కల్పన, బొట్ల వజ్రవ్వ, ఈదుగల్ల బాబుల ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్ రావు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, ప్రజల సమస్యల పరిష్కారానికి తగిన ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించిన నిధులు ఉన్నప్పటికీ, లబ్ధిదారులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ గత ఏడాది కాలంగా ఇళ్ల నిర్మాణం ప్రారంభించలేకపోయారు. ఈ సమస్యను గమనించిన సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్ స్వయంగా ముందుకు వచ్చి, తన స్నేహితుల సహకారులతో కలిసి కేటాయించిన బడ్జెట్‌లోనే ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంతో లబ్ధిదారులలో ఆనందం వెల్లివిరిసిందన్నారు. వారి సొంత ఇంటి కల నెరవేరే దిశగా ఇది ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోనాపురం పద్మ , వార్డు సభ్యులు బండమీది క్రాంతి, పర్స పర్శరాములు, గవ్వల బుజ్జి, సీనియర్ నాయకులు అరిగే కృష్ణ, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# సరూర్ 'నగర్'లో పైసల మ్యుటేషన్!

* సీఎం '99 డేస్ యాక్షన్ ప్లాన్'కు అధికారుల తూట్లు
* పెండింగ్ ఫైళ్లలో నంబర్ 1.. వసూళ్లలోనూ సాటిలేరు
* డీసీ, ఏఎంసీల కనుసన్నల్లోనే కాసుల వేట.. జనం బేజారు

హైదరాబాద్, మార్చి 29 (భారత శక్తి) : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకగా చేపట్టిన '99 డేస్ యాక్షన్ ప్లాన్' ఆశయాలు సరూర్ నగర్ సర్కిల్ ఆఫీసు మెట్లు ఎక్కలేకపోతున్నాయి. ప్రజల సమస్యల పరిష్కారం కోసం మార్చి 7న నిర్వహించిన "ఫైల్ క్లియరెన్స్ డే"ని ఇక్కడి అధికారులు లైట్ తీసుకున్నారు. సాక్షాత్ సీఎం ఆదేశాలనే బేకాతర్ చేస్తూ, ఫైళ్ల క్లియరెన్స్‌ను కాసుల వేటగా మార్చుకున్నారు. మీసేవ ద్వారా వచ్చే దరఖాస్తులను నెలల తరబడి తొక్కిపెడుతూ, బాధితులు ఆఫీసుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతుంటే.. అటు డీసీ, ఇటు ఏఎంసీ ఒకరిపై ఒకరు సాకులు చెప్పుకుంటూ కాలక్షేపం చేస్తున్నారు.

**పెండెన్సీలో రికార్డు.. అంతా 'మామూలే'!**

మూడు మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలోని 60 సర్కిళ్లలో ఎక్కడా లేనంత పెండెన్సీ ఒక్క సరూర్ నగర్ సర్కిల్‌లోనే ఉండటం గమనార్హం. ఇతర సర్కిళ్లలో ఆస్తి పన్ను సవరణ దరఖాస్తులు 50 లోపు ఉంటే, ఇక్కడ ఏకంగా 191 దరఖాస్తులు లలో 60 దరఖాస్తులు ఆస్థి పన్ను సవరణ చేసినప్పటికీ పెండింగ్ అని చూపిస్తున్నాయి మిగిలిన దాదాపు 131 ఆస్తి పన్ను సవరణ దరఖాస్తులు పెండింగ్ లోనే వున్నాయి. ఆర్థిక సంవత్సరం ముగియడానికి మరో రెండు రోజులే సమయం ఉండటంతో, గత ఏళ్ల వడ్డీ భారం పడుతుందని సామాన్యులను భయభ్రాంతులకు గురిచేసి అనధికార వసూళ్లకు తెరలేపినట్లు ఆరోపణలు వస్తున్నాయి.

**మ్యుటేషన్లకూ ముడుపుల మందు!**

మ్యుటేషన్ల విషయంలోనూ సరూర్ నగర్ సర్కిల్ టాప్ ప్లేస్‌లో ఉంది. ఇక్కడ 59 మ్యుటేషన్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, మిగతా సర్కిళ్లలో ఈ సంఖ్య 10 నుంచి 20 లోపే ఉంది. ఆన్‌లైన్‌లో అప్లై చేసుకున్న సామాన్యులకు నెలలు' గడిచినా మోక్షం కలగడం లేదు కానీ, 'ప్రత్యేక చొరవ' (ముడుపులు) చూపిన వారికి మాత్రం ఒకటి రెండు రోజుల్లోనే ఫైల్ క్లియర్ అయిపోతుండటం అధికారుల అవినీతికి అద్దం పడుతోంది.

**డీసీ vs ఏఎంసీ.. సామాన్యుల బలి**

బాధితులు తమ గోడు చెప్పుకుందామని ఏఎంసీని కలిస్తే "డీసీ దగ్గరకు వెళ్లండి" అని, డీసీని కలిస్తే "నాకేం సంబంధం.. ఏఎంసీని అడగండి" అని బంతులాట ఆడుతున్నారు. ఏఎంసీ లాగిన్‌లో నెలల తరబడి ఆగిపోతున్న ఫైళ్లు, అక్కడి నుంచి కదిలినా డీసీ లాగిన్‌లో మళ్ళీ తిష్ట వేస్తున్నాయి. డీసీ స్థాయిలోనే అనధికారిక డిమాండ్లు ఉండటంతో దిగువ స్థాయి సిబ్బంది కూడా నోరు మెదపడానికి భయపడుతున్నట్లు చర్చ సాగుతోంది.

**బాసులను తప్పుదోవ పట్టిస్తూ..**

పైస్థాయి అధికారుల నుంచి నోటీసులు వచ్చినా, "అంతా సవ్యంగా ఉంది" అంటూ తప్పుడు నివేదికలు పంపి జోనల్ కమిషనర్‌ను సైతం బురిడీ కొట్టిస్తున్నట్లు తెలుస్తోంది. వాస్తవ పరిస్థితిని కప్పిపుచ్చి, విచారణ జరగకుండా మేనేజ్ చేయడంలో ఇక్కడి అధికారులు సిద్ధహస్తులనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఉన్న మర్మమేంటో అర్థం కావడం లేదు. ఇప్పటికైనా సర్కార్ స్పందించి అవినీతి అధికారులపై వేటు వేయాలని స్థానికులు కోరుతున్నారు.

# ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ ఉపాధ్యక్షుడిగా వై. నరేందర్ రెడ్డి ఎన్నిక

* ఘనంగా సన్మానించిన రంగారెడ్డి జర్నలిస్టులు



హైదరాబాద్, మార్చి 29 (భారత శక్తి): ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ ఉపాధ్యక్షుడిగా వై. నరేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ ) 11వ ప్లీనరీ సమావేశాలు విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రియ కళాక్షేత్రంలో రెండు రోజుల పాటు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆదివారం నాడు నూతన జాతీయ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ప్లీనరీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్,రాష్ట్ర మంత్రులు పార్థ సారథి, నిమ్మల రామకృష్ణ , టీడీపీ పార్లమెంటరీ నేత శ్రీకృష్ణ దేవరాయులు, ఎంపీ అప్పల నాయుడు,మాజీ కేంద్ర మంత్రి ఎమ్మెల్యే సుజనా చౌదరి, ఎమ్మెల్యేలు, రెండు తెలుగు రాష్ట్రాల మీడియా అకాడమీ చైర్మన్లు కే శ్రీనివాస్ రెడ్డి, ఆలపాటి సురేష్, మాజీ జాతీయ అధ్యక్షులు దేవులపల్లి అమర్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు విరహత్ అలీ, రామ్ నారాయణ, 25 రాష్ట్రాల నుండి ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.ఈ ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లాకు చెందిన ప్రముఖ జర్నలిస్ట్ నేత వై. నరేందర్ రెడ్డి జాతీయ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం జాతీయ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయనకు ఈ పదవి లభించడంతో తెలంగాణ ముఖ్యంగా రంగారెడ్డి జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. మొయినాబాద్ మండలం కనక మామిడి గ్రామానికి చెందిన నరేందర్ రెడ్డి గత అనేక దశబ్దాలుగా వివిధ ప్రముఖ దినపత్రికలలో పనిచేసి ప్రస్తుతం ముద్ర పత్రిక ఎడిటర్ గా పనిచేస్తున్నారు. అదేవిదంగా యూనియన్ లో అనేక సంవత్సరాలనుండి వివిధ పదవులు నిర్వహించి కీలక పాత్ర పోషిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కూడ పనిచేశారు.ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి,రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బాల్ రాజ్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా, జాతీయ కౌన్సిల్ సభ్యులు ప్రవీణ్ కుమార్, శివ కుమార్ , నాగేంద్ర చారి తదితరులు నరేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.నరేందర్ రెడ్డి ఎన్నికతో తెలంగాణ జర్నలిస్టుల ప్రతిష్ట మరింత పెరిగిందని వారు అభిప్రాయపడ్డారు. రంగారెడ్డి చరిత్రలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ లో కీలక బాధ్యత చేపట్టబోతున్న నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిదంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు బల్విందర్ సింగ్ జమ్మూ, సోమ సుందర్ లకు, ఈసి సభ్యులుగా ఎన్నికైన సత్యనారాయణ, శేఖర్, అజిత, శ్రీనివాస్ లకు కూడా శుభాకాంక్షలు తెలిపారు.

# మద్యం తాగి వేధిస్తున్న కుమారులపై తల్లిదండ్రులు ఫిర్యాదు

* రెండు రోజుల క్రితం సీపీ కార్యాలయానికి వెళ్లిన దంపతులు
* సీఐ ఆధ్వర్యంలో దుబ్బాక ఠాణాలో కౌన్సిలింగ్
* తల్లిదండ్రులను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
* దుబ్బాక సీఐ టి. రాజేష్




సిద్దిపేట, మార్చి 29 (భారత శక్తి) : తల్లిదండ్రులను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని దుబ్బాక సీఐ టి.రాజేష్ అన్నారు. నిత్యం మద్యం తాగి వచ్చి, తల్లిదండ్రులను తిడుతూ, చంపుతామని బెదిరిస్తున్న కుమారులపై తల్లిదండ్రులు ఫిర్యాదు చేసిన ఘటన దుబ్బాక పట్టణంలో ఆదివారం జరిగింది. దుబ్బాక సీఐ రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన కంచం కనకయ్య, రాజవ్వ దంపతులకు ముగ్గురు కుమారులు



నరేష్, స్వామి, ఎల్లం, ఒక కుమార్తె కవిత ఉన్నారు. వీరికి ఒక ఇల్లు తో పాటు ఆరు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది.రెండవ కుమారుడు స్వామి, మూడవ కుమారుడు ఎల్లం ప్రతిరోజూ మద్యం సేవించి, తల్లిదండ్రులను ఇష్టం వచ్చినట్లు దూషిస్తూ, ఇంట్లో నుంచి వెళ్లిపోవాలని, లేదంటే చంపుతామని బెదిరిస్తున్నట్టు తల్లిదండ్రులు వాపోయారు. గతంలో ఇలాంటి బెదిరింపులకు పాల్పడితే అప్పటి దుబ్బాక సీఐ వారి కుమారులను పోలీస్ స్టేషన్కు పిలిపించి, కౌన్సిలింగ్ కూడా ఇచ్చారు. అయినప్పటికీ కుమారుల వేధింపులు ఆగలేదు. ఈ క్రమంలో వారి వేధింపులు భరించలేక, ప్రాణభయంతో ఆ వృద్ధ తల్లిదండ్రులు బతుకుదెరువు కోసం నాలుగు రోజుల క్రితం సిద్దిపేటకు వెళ్లి, అక్కడి రోడ్లమీద నివాసమున్నారు. రెండు రోజుల క్రితం వృద్ధ తల్లిదండ్రులు స్థానికుల సహాయంతో సిద్దిపేట పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కొడుకుల వేధింపులు భరించలేకపోతున్నామని, తమకు ప్రాణహాని ఉందంటూ ఇద్దరు కుమారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు చేశారు. దీనితో సిద్దిపేట సిపి రష్మీ పెరుమాళ్ ఆదేశాల మేరకు ఆదివారం దుబ్బాక సర్కిల్ కార్యాలయంలో సిఐ టి.రాజేష్, ఎస్సై కీర్తి రాజు ఆధ్వర్యంలో వృద్ధ తల్లిదండ్రులను, వేధిస్తున్న ఇద్దరూ కొడుకులను పిలిపించి, వారికి కౌన్సిలింగ్ ఇప్పించారు.అనంతరం తల్లిదండ్రులను వారింటికి చేర్చారు. తల్లిదండ్రులను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కుమారులను హెచ్చరించారు.సిపి ఆదేశాల మేరకు ముగ్గురు కుమారులపై, కుమార్తెపై కేసు నమోదు చేసినట్లు సీఐ రాజేష్ తెలిపారు.

# ట్రంప్‌కు వ్యతిరేకంగా 'నో కింగ్స్' నిరసనలు.. దద్దరిల్లిన అమెరికా, యూరప్

అమెరికా, మార్చి 29 : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలకు, ఇరాన్‌తో యుద్ధానికి వ్యతిరేకంగా శనివారం అమెరికా, ఐరోపా వ్యాప్తంగా భారీ నిరసనలు వెల్లువెత్తాయి. "నో కింగ్స్" (రాజులు వద్దు) అనే నినాదంతో జరిగిన ఈ ర్యాలీలతో పలు నగరాలు దద్దరిల్లాయి. మిన్నెసోటా ఈ నిరసనలకు ప్రధాన కేంద్రంగా నిలిచింది. సెయింట్ పాల్‌లోని మిన్నెసోటా క్యాపిటల్ లాన్ వద్ద వేలాది మంది ప్రజలు గుమిగూడి తమ నిరసనను శాంతియుతంగా తెలియజేశారు. కొందరు ఆందోళనకారులు అమెరికా జెండాలను తలకిందులుగా పట్టుకుని దేశంలో నెలకొన్న సంక్షోభాన్ని సూచించారు. మిన్నెసోటాలో జరిగిన ప్రధాన కార్యక్రమంలో ప్రముఖ గాయకుడు బ్రూస్ స్ప్రింగ్‌స్టీన్ పాల్గొన్నారు. ట్రంప్ వలస విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజలకు సంఘీభావంగా ఆయన తన "స్ట్రీట్స్ ఆఫ్ మిన్నియాపాలిస్" పాటను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల పోరాటం దేశానికి ఆశను అందిస్తోందని, ఈ "ప్రతిగామి పీడకల"ను కొనసాగనివ్వబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గాయని జోన్ బేజ్, నటి జేన్ ఫోండా, సెనేటర్ బెర్నీ సాండర్స్ వంటి ప్రముఖులు కూడా పాల్గొన్నారు. దేశంలోని 50 రాష్ట్రాల్లో 3,100కు పైగా కార్యక్రమాలు జరగ్గా సుమారు 90 లక్షల మంది పాల్గొన్నట్టు నిర్వాహకులు అంచనా వేశారు. న్యూయార్క్ వంటి డెమోక్రాటిక్ నగరాల నుంచి ట్రంప్‌కు అధిక మద్దతు ఉన్న ఇడాహోలోని చిన్న పట్టణాల వరకు ఈ ర్యాలీలు జరగడం విశేషం. వాషింగ్టన్‌లో వందలాది మంది లింకన్ మెమోరియల్ నుంచి నేషనల్ మాల్ వరకు కవాతు నిర్వహించారు. అయితే, ఈ నిరసనలను వైట్‌హౌస్ కొట్టిపారేసింది. ఇవి కేవలం "లెఫ్టిస్ట్ ఫండింగ్ నెట్‌వర్క్" సృష్టించినవని, వీటికి ప్రజా మద్దతు లేదని అధికార ప్రతినిధి అబిగైల్ జాక్సన్ విమర్శించారు. నేషనల్ రిపబ్లికన్ కాంగ్రెస్ కమిటీ (NRCC) కూడా వీటిని "అమెరికా ద్వేషపూరిత ర్యాలీలు"గా అభివర్ణించింది. అమెరికా వెలుపల లండన్, పారిస్, రోమ్ వంటి నగరాల్లోనూ ట్రంప్ విధానాలకు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరిగాయి. రోమ్‌లో వేలాది మంది యుద్ధానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## గల్ఫ్ దేశాలకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు..
## కష్టకాలంలో అండగా నిలిచాయని ప్రశంస

ఢిల్లీ, మార్చి 29 (భారత శక్తి) : పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణంలో చిక్కుకుపోయిన భారతీయ పౌరులను సురక్షితంగా స్వదేశానికి తరలించడంలో సహాయం అందించిన గల్ఫ్ దేశాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధన్యవాదాలు తెలిపారు. కష్టకాలంలో భారతీయులకు అండగా నిలిచిన యూఏఈ, సౌదీ అరేబియా, ఖతార్, ఒమన్ దేశాల నాయకత్వానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతల కారణంగా విమాన సర్వీసులు నిలిచిపోయినప్పుడు, వేలాది మంది భారతీయులను తమ దేశాల మీదుగా స్వదేశానికి పంపేందుకు గల్ఫ్ దేశాలు చూపిన చొరవ మరువలేనిదని ప్రధాని అన్నారు. ఈ సంక్షోభ సమయంలో దుబాయ్, అబుదాబీ, మస్కట్ విమానాశ్రయాలు భారతీయుల తరలింపునకు కీలక కేంద్రాలుగా మారాయి. ముఖ్యంగా ఇరాన్ నుంచి భారతీయులను ఒమన్ మీదుగా తీసుకొచ్చేందుకు ప్రత్యేక అనుమతులు మంజూరు చేయడం వారి సహకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. గల్ఫ్ దేశాలతో భారత్‌కు ఉన్న బలమైన దౌత్య సంబంధాల వల్లే ఎలాంటి ఆటంకాలు లేకుండా వేలాది మందిని సురక్షితంగా తీసుకురాగలిగామని ప్రధాని మోదీ వివరించారు. "కష్టకాలంలో ఆదుకున్న గల్ఫ్ దేశాల నాయకులకు భారత్ ఎప్పటికీ రుణపడి ఉంటుంది" అని ఆయన వ్యాఖ్యానించారు. అదేవిధంగా, గల్ఫ్ ప్రాంతంలో నివసిస్తున్న లక్షలాది మంది భారతీయ కార్మికులు, వారి కుటుంబాల భద్రతను పర్యవేక్షిస్తున్న ఆయా దేశాల ప్రభుత్వాలకు కూడా ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు.

## కేసీఆర్, హరీశ్ లను సీబీఐ ఇంకా ఎందుకు అరెస్ట్ చేయలేదు?

హైదరాబాద్, మార్చి 29 (భారత శక్తి) : కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించినా.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావులపై కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం శాసనసభలో సూటిగా ప్రశ్నించారు. ఈ అంశాన్ని రాష్ట్ర బీజేపీ నేతలు కేంద్రం వద్ద ప్రస్తావించాలని ఆయన సూచించారు. సవాలు ఇచ్చి సభ నుంచి పారిపోవడం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు అలవాటుగా మారిందని ఆయన ఎద్దేవా చేశారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై వచ్చిన అవినీతి, అక్రమ మైనింగ్ ఆరోపణలపై సభా సంఘం (హౌస్ కమిటీ) వేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. సభ సజావుగా సాగేందుకు ప్రభుత్వం ఈ డిమాండ్‌కు అంగీకరించాలని బీజేపీ సభ్యుడు వెంకటరమణారెడ్డి సూచించారు. దీనిపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్, బీజేపీలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్‌కు ఏటీఎంగా మారిందని మేం మాత్రమే కాదు, దేశ ప్రధాని, కేంద్ర హోంమంత్రి సహా బీజేపీ నేతలందరూ ఆరోపించారు. కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో కేసీఆర్, హరీశ్‌రావులను జైల్లో పెడతామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గట్టిగా చెప్పారు. వారి మాటలను నమ్మే మేము కేసును సీబీఐకి అప్పగించాం. కానీ నెలలు గడుస్తున్నా కేసీఆర్, హరీశ్‌రావులపై కేంద్రం ఎలాంటి చర్యలూ తీసుకోలేదు" అని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కయ్యాయని, పార్లమెంట్ ఎన్నికల్లో సీట్లు, ఓట్లు పంచుకున్నాయని ఆయన ఆరోపించారు. ముందుగా కాళేశ్వరం కేసులో కేసీఆర్, హరీశ్‌రావులకు శిక్ష పడేలా చూసిన తర్వాత బీజేపీ నేతలు సలహాలు ఇస్తే బాగుంటుందని ఆయన చురక అంటించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావుపై సీఎం రేవంత్ సంచలన ఆరోపణలు చేశారు. "మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్‌లోని ప్రైవేట్ పరిశ్రమల యజమానులను హరీశ్‌రావు తమ్ముడు మహేశ్‌రావు బెదిరించి 'ధరణి' పోర్టల్ ద్వారా వందల ఎకరాల భూమిని తన పేరు మీదకు మార్చుకున్నారు. హరీశ్‌రావు ఒప్పుకుంటే ఈ విషయంపై సభా సంఘం వేయడానికి మేము సిద్ధంగా ఉన్నాం. కేటీఆర్, వెంకటరమణారెడ్డికి హరీశ్‌రావు నిజాయితీపరుడని నమ్మకం ఉంటే, ఈ విచారణకు అంగీకరించాలి," అని సవాల్ విసిరారు. మరోవైపు, అక్రమ మైనింగ్ ఆరోపణలపై సభను బీఆర్ఎస్ అడ్డుకోవడంపై అధికార పక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 2014 నుంచి జరిగిన అక్రమ మైనింగ్‌పై ఇప్పటికే సీబీసీఐడీ విచారణకు ఆదేశించి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకుందని తెలిపారు. ప్రభుత్వమే విచారణకు ఆదేశించిన తర్వాత మళ్లీ సభా సంఘం అవసరం లేదని శాసనసభ వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

## గల్ఫ్ ప్రాంతాన్ని సురక్షితంగా దాటిన రెండు భారత నౌకలు

మార్చి 29 : గల్ఫ్ ప్రాంతం నుంచి రెండు భారీ ఎల్పీజీ క్యారియర్లు సురక్షితంగా భారత్ తీరం వైపు ప్రయాణిస్తున్నాయి. బీడబ్ల్యూ టీవైఆర్, బీడబ్ల్యూ ఈఎల్ఎమ్ అనే ఈ నౌకల్లో సుమారు 94,000 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ ఉంది. ఈ మేరకు ఆదివారం కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. మంత్రిత్వ శాఖ వివరాల ప్రకారం, బీడబ్ల్యూ టీవైఆర్ నౌక మార్చి 31న ముంబైకి, బీడబ్ల్యూ ఈఎల్ఎమ్ నౌక ఏప్రిల్ 1న న్యూ మంగళూరుకు చేరుకోనున్నాయి. గల్ఫ్ ప్రాంతంలో పనిచేస్తున్న భారత నౌకలు, నావికుల భద్రతకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామని, గత 24 గంటల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రస్తుతం పశ్చిమ పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో 18 భారత నౌకలు, 485 మంది భారత నావికులు ఉన్నట్లు తెలిపింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ (డీజీ షిప్పింగ్), నౌకల యజమానులు, భారత రాయబార కార్యాలయాలతో కలిసి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోంది. ఇందుకోసం ఏర్పాటు చేసిన డీజీ షిప్పింగ్ కంట్రోల్ రూమ్ 24×7 పనిచేస్తోందని, ఇప్పటివరకు 942 మంది నావికులను సురక్షితంగా స్వదేశానికి తరలించడంలో సహాయపడిందని పేర్కొంది. గత 24 గంటల్లో నలుగురు నావికులను తరలించినట్టు తెలిపింది. భారత్‌లోని అన్ని ఓడరేవుల్లో కార్యకలాపాలు సాధారణంగానే కొనసాగుతున్నాయని, ఎక్కడా రద్దీ లేదని మంత్రిత్వ శాఖ వెల్లడించింది. విదేశాంగ శాఖ, ఇతర సముద్రయాన భాగస్వాములతో కలిసి నావికుల సంక్షేమం, నిరంతరాయ సముద్ర కార్యకలాపాల కోసం కృషి చేస్తున్నట్లు తెలిపింది. గల్ఫ్, పశ్చిమాసియా ప్రాంతంలోని భారతీయుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, సహాయం కోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు, 24×7 హెల్ప్‌లైన్‌లు పనిచేస్తున్నాయని విదేశాంగ శాఖ వివరించింది.

## కృష్ణా తీరం.. విహంగ విహారం.. ప్రకృతి ప్రేమికులకు పండుగే

విజయవాడ, మార్చి 29 (భారత శక్తి) : నల్లమల అటవీ ప్రాంతం ప్రకృతి, జీవవైవిధ్యానికి ప్రసిద్ధి. ఎత్తైన కొండలు, లోతైన లోయలు, విస్తరించిన పచ్చని అడవులు ఈ ప్రాంతానికి ప్రత్యేక ఆకర్షణను తీసుకువస్తోంది. పక్షుల కిలకిలరావాలు, వన్యప్రాణుల సంచారం ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటోంది. కృష్ణా నదీతీరంలో ఉన్న సోమశిల ఆలయ ప్రశాంత వాతావరణం సందర్శకులను కట్టిపడేస్తోంది. ఇక్కడి నుంచి శ్రీశైలం వరకు సాగు బోటు ప్రయాణం పర్యాటకులకు జీవితంలో మధురానుభూతిని కలిగిస్తోంది. నల్లమలలోని శ్రీశైలం పుణ్యక్షేత్రం భక్తుల ఆధ్యాత్మిక విశ్వాసాలకు కేంద్రంగా నిలుస్తోంది. ప్రకృతి, ఆధ్యాత్మికత కలిసిన ఈ ప్రాంతం పర్యాటకులకు విభిన్న అనుభవాన్ని అందిస్తోంది. నింగిని చీల్చుకుంటూ హెలికాప్టర్‌లో నల్లమల, కృష్ణానదీ తీరం మీదుగా సాగే ఈ ప్రయాణంలో ఆ దృశ్యాలను చూడాల్సిందే తప్ప మాటల్లో చెప్పడం కష్టమే. ఎప్పటికీ మనసులో నిలిచిపోయే అద్భుత అనుభూతిని అందివ్వనుంది.

**హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ సేవలు..**

తెలంగాణ టూరిజం, ఈజీ మై భాగస్వామ్యంతో ట్రిప్ హైదరాబాద్‌కు చెందిన ఆరాధ్య ట్రావెల్స్ సోమశిల, శ్రీశైలం వెళ్లేందుకు ప్రత్యేకంగా ఎయిర్ ప్యాకేజీని అందుబాటులోకి తీసుకువచ్చింది. తొలిసారిగా హైదరాబాద్ హెలికాప్టర్ సేవలు అందిస్తోంది. వాస్తవానికి హైదరాబాద్ నుంచి సోమశిల, శ్రీశైలం వెళ్లాలంటే కాస్త ఎక్కువ సమయమే పడుతుంది. తక్కువ సమయంలో ఆయా ప్రాంతాలను సందర్శించేందుకు వీలుగా హెలికాప్టర్ సేవలను ప్రారంభించింది. సోమశిల లలితా సోమేశ్వరుడి ఆలయంతో పాటు శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి జ్యోతిర్లింగ క్షేత్రాన్ని సందర్శించుకునేందుకు వీలుంటుంది. ఈ ప్యాకేజీలోని ఆలయాల్లో ప్రత్యేక వీఐపీ దర్శనం కల్పించనున్నారు.

**ఒకే రోజులో రెండు క్షేత్రాల దర్శనం..**

ప్రస్తుతం కంపెనీ రెండు వేర్వేరు ప్యాకేజీలను అందుబాటులోకి తీసుకువచ్చింది. కంపెనీ సింగిల్ డే, రెండురోజుల ప్యాకేజీలను అందిస్తోంది. సింగిల్ డే టూర్ ప్యాకేజీలో ఉదయం 5.30 వరకు హెలిప్యాడ్‌కు చేరుకోవాల్సి ఉంటుంది. ఉదయం 7 గంటల వరకు హెలికాప్టర్‌లో సోమశిలకు చేరుకుంటారు. అక్కడ లలిత సోమేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించుకుంటారు. కృష్ణా నది అందాలను వీక్షిస్తారు. మళ్లీ 8.30 గంటలకు బయలుదేరి శ్రీశైలానికి వెళ్తారు. అనంతరం భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనాలకు వెళ్తారు. ఆలయంలో వీఐపీ దర్శనం కల్పిస్తారు. మళ్లీ మధ్యాహ్నం 11.30 గంటలకు హెలికాప్టర్ తిరిగి బయలుదేరుతుంది. 12.30 గంటలకు హైదరాబాద్‌కు చేరుకోవడంతో పర్యటన ముగుస్తుంది. ఈ ప్రయాణంలోనే నల్లమల, కృష్ణా నది అందాలను మార్గంలో వీక్షించే అవకాశం ఉంటుంది. కంపెనీ సింగిల్ డేతో పాటు పలు ప్యాకేజీలను అందుబాటులో ఉంచింది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చేవారికి హైదరాబాద్‌లో ఈ ప్యాకేజీలో ఫైవ్ స్టార్ వసతిని సైతం అందిస్తోంది. సోమశిలలో కృష్ణా నదీతీరంలో మృగవాణి రిస్టార్‌లో బస ఏర్పాటు చేయనున్నారు. అలాగే, ఆలయాల్లో వీఐపీ దర్శనం కల్పించడంతో పాటు ప్రయాణానికి ప్రైవేటు వాహనాలను సైతం ఏర్పాటు చేస్తారు. సోమశిల, శ్రీశైలం ప్రాంతాల్లో నదీతీర, అటవీ ప్రాంతాల సమీపంలో వసతి కూడా ఉంటుంది. ప్రత్యేకంగా భోజన సదుపాయం సైతం ఉంటుంది. అవన్నీ ప్యాకేజీలోనే వర్తిస్తాయి.

## ఆ బాధ్యతను లోకేశ్ కు అప్పగిస్తున్నా

అమరావతి, మార్చి 29 (భారత శక్తి) : తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే పునాది అని, వారిని నిర్లక్ష్యం చేసే నాయకులను తాను ఉపేక్షించబోనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. "కార్యకర్తలను దూరంగా ఉంచే నేతలను నేను దూరంగా ఉంచుతా. కార్యకర్తలను ఇబ్బంది పెట్టే నాయకులు మాకు అవసరం లేదు" అంటూ తీవ్ర స్వరంతో హెచ్చరికలు జారీ చేశారు. పార్టీ గుర్తుపై గెలిచి ఎమ్మెల్యేలు, మంత్రులు అయిన ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన హితవు పలికారు. టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన సభలో చంద్రబాబు ప్రసంగించారు. ఈసారి వినూత్నంగా వేదికపై కార్యకర్తలను కూర్చోబెట్టి, సీనియర్ నేతలు సభికుల్లో కూర్చోవడం ద్వారా 'కార్యకర్తే అధినేత' అనే నినాదానికి ఆచరణాత్మక రూపాన్ని ఇచ్చారు.

*** ఎవరు బాగా పనిచేస్తే వారే ప్రజాప్రతినిధులు అవుతారు**

భవిష్యత్తులో పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికే పదవులు వస్తాయని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. "రాబోయే రోజుల్లో డీలిమిటేషన్ ప్రక్రియ ద్వారా 50 శాతం సీట్లు పెరగనున్నాయి. 33 శాతం మహిళా రిజర్వేషన్లు అమలు కాబోతున్నాయి. పార్టీ కోసం ఎవరు బాగా పనిచేస్తే వారే ప్రజాప్రతినిధులవుతారు. క్రమశిక్షణతో పనిచేసి పార్టీని బలోపేతం చేయండి" అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలను, నేతలను గుర్తించే కీలక బాధ్యతను పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కు అప్పగిస్తున్నట్టు చంద్రబాబు ప్రకటించారు. టీడీపీ కార్యకర్తలు, నాయకులు వ్యక్తిగత ప్రవర్తన నుంచి ప్రతి అంశంలోనూ పార్టీ బ్రాండ్‌ను నిలిపేలా ఆదర్శంగా ఉండాలని సూచించారు.

**చరిత్ర, వర్తమానం, భవిష్యత్ టీడీపీదే**

తెలుగుదేశం పార్టీ ప్రస్థానాన్ని చంద్రబాబు గుర్తుచేశారు. "టీడీపీ ఆవిర్భావం నుంచి ప్రతి అడుగూ సంచలనమే, ప్రతి నిర్ణయమూ ప్రజాక్షేమమే. నాడు ఇందిరా గాంధీ ప్రభుత్వం ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని అప్రజాస్వామికంగా బర్తరఫ్ చేస్తే, ప్రజలే రోడ్లపైకి వచ్చి ఉద్యమించి తిరిగి అధికారాన్ని కట్టబెట్టారు. 40 ఏళ్ల క్రితం టీడీపీ తెచ్చిన రూ.2కే కిలో బియ్యం పథకమే నేటి జాతీయ ఆహార భద్రతా చట్టానికి స్ఫూర్తి. మహిళలకు ఆస్తి హక్కు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు వంటివి మనమే దేశానికి పరిచయం చేశాం. డ్వాక్రా సంఘాలతో మహిళా సాధికారతకు బాటలు వేశాం. బీసీలకు రాజ్యాధికారం, ఎస్సీలకు వర్గీకరణ, ఎస్టీలు, మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేశాం" అని వివరించారు.

*** టీడీపీని ఫినిష్ చేస్తామన్నారు... వాళ్లే ఫినిష్ అయ్యారు**

పార్టీ ప్రస్థానంలో ఎన్నో సంక్షోభాలను, సవాళ్లను ఎదుర్కొన్నామని చంద్రబాబు అన్నారు. "టీడీపీని ఫినిష్ చేస్తామన్న వారే ఫినిష్ అయ్యారు. ఎంతోమంది కార్యకర్తలు త్యాగాలు చేశారు, ప్రాణాలు కోల్పోయారు. నాపై అలిపిరిలో హత్యాయత్నం జరిగింది. 201924 మధ్య కాలంలో నన్ను కూడా అక్రమంగా జైల్లో పెట్టారు. గత ప్రభుత్వ విధ్వంసంపై లోకేశ్ యువగళం పాదయాత్రను అడుగడుగునా అడ్డుకున్నారు. అయినా కార్యకర్తల అండతోనే ముందుకు సాగాం. ఇన్నేళ్ల ప్రస్థానం, నేటి ఈ అధికారం అంతా కార్యకర్తల త్యాగాల ఫలితమే" అని భావోద్వేగంగా ప్రసంగించారు.

## మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలి...

హైదరాబాద్, మార్చి 29 (భారత శక్తి) : తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై వచ్చిన అవినీతి, అక్రమ మైనింగ్ ఆరోపణల నేపథ్యంలో, ఆయనను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం నాడు అసెంబ్లీ సమీపంలోని గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేపట్టారు. అనంతరం ఈ అంశాన్ని శాసనసభలో కూడా ప్రస్తావించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, శాసనసభ ఉప నాయకుడు హరీశ్ రావు ఇతర ఎమ్మెల్యేలతో కలిసి ఈ నిరసనలో పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి కుటుంబానికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ అక్రమాలకు పాల్పడిందని ఆరోపిస్తూ, దీనిపై సభా సంఘం లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇదే విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు లేఖ రాశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ ఆధారాలతోనే హరీశ్ రావు ఈ కుంభకోణాన్ని బయటపెట్టారని అన్నారు. ఇతర కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం, మంత్రి కుటుంబ సంస్థపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కంపెనీతో మంత్రి భార్య, కుమారుడు, సోదరుడికి ప్రత్యక్ష సంబంధాలున్నాయని, 202022 మధ్య పొంగులేటి ఛైర్మన్‌గా ఉన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంత్రి పొంగులేటిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఈ వ్యవహారంలో సీఎంకు కూడా ప్రమేయం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సభా సంఘాన్ని ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో గవర్నర్‌కు ఫిర్యాదు చేసి, ఈ అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళతామని హెచ్చరించారు.

## తమిళనాడు ఎన్నికలు: యూత్ కోసం విజయ్ స్పెషల్ అజెండా

తమిళనాడు, మార్చి 29 (భారత శక్తి) : తమిళనాడు రాజకీయాల్లో తనదైన ముద్ర వేసేందుకు సిద్ధమైన నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్, యువతనే లక్ష్యంగా చేసుకుని కీలకమైన అడుగులు వేస్తున్నారు. ఆదివారం నుంగంబాక్కంలో జరిగిన ఓ కార్యక్రమంలో, రాష్ట్ర యువత భవిష్యత్తును మార్చేందుకు ఉద్దేశించిన 10 పాయింట్ల సమగ్ర యూత్ అజెండాను ఆయన ఆవిష్కరించారు. తాము అధికారంలోకి వస్తే ఈ హామీలను కచ్చితంగా అమలు చేస్తామని, ఇవి కేవలం వాగ్దానాలు కావని, ఒక 'గ్యారెంటీ' అని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ.. "ఇది కేవలం ఒక హామీ కాదు, ఇది టీవీకే గ్యారెంటీ... మీ సోదరుడు విజయ్ గ్యారెంటీ" అని యువతతో నేరుగా సామాజిక ఒప్పందం చేసుకుంటున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్యపై స్పందిస్తూ, విద్య, ఉపాధి, పాలన సంస్కరణలే తమ ప్రధాన లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

**విజయ్ ప్రకటించిన ముఖ్య హామీలు ఇవే:**

ప్రభుత్వ ఉద్యోగ నియామకాల కోసం 'తమిళనాడు రిక్రూట్‌మెంట్ అకౌంటబిలిటీ అండ్ ట్రాన్స్‌పరెన్సీ యాక్ట్' తీసుకొస్తామని విజయ్ తెలిపారు. దీని ద్వారా ప్రతి ఏటా ఉద్యోగాల భర్తీకి ఒక స్థిరమైన క్యాలెండర్ విడుదల చేసి, ఏడాదిలోగా నియామక ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు, 25 ఏళ్లు పైబడిన పట్టభద్రులకు నెలకు రూ. 4,000, డిప్లొమా, ఐటీఐ పూర్తి చేసినవారికి రూ. 2,500 చొప్పున నిరుద్యోగ భృతి అందిస్తామని హామీ ఇచ్చారు. ఉన్నత చదువులకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకి కాకూడదనే లక్ష్యంతో 'ఎడ్యుకేషన్ గ్యారెంటీ స్కీమ్' కింద రూ. 20 లక్షల వరకు ఎలాంటి పూచీకత్తు లేకుండా రుణాలు అందిస్తామన్నారు. అలాగే, ఏటా ఐదు లక్షల మంది యువతకు ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేసి, గ్రాడ్యుయేట్లకు రూ. 10,000, డిప్లొమా హోల్డర్లకు రూ. 8,000 స్టైఫండ్ ఇస్తామని చెప్పారు. అలాగే, కనీసం 75% స్థానికులకు ఉద్యోగాలు కల్పించే కంపెనీలను ప్రోత్సహించడానికి "తమిళ్ ఎంప్లాయ్‌మెంట్ క్రెడిట్ సిస్టమ్" ప్రవేశపెడతామని తెలిపారు. "మత్తుపదార్థాల రహిత తమిళనాడు"ను నిర్మించడం తమ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని విజయ్ స్పష్టం చేశారు. ఇందుకోసం కఠినమైన చట్టాలు తీసుకురావడంతో పాటు, పాఠశాలలు, కళాశాలల్లో యాంటీడ్రగ్ క్లబ్స్ ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తామన్నారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా స్థానిక సంస్థల్లో 'చీఫ్ మినిస్టర్స్ పీపుల్ సర్వీస్ అసోసియేట్స్'గా యువతను నియమించి, వారికి నెలకు రూ. 18,000 గౌరవ వేతనం ఇస్తామన్నారు.

# "మున్సిపల్ రూల్స్ 'అవుట్'.. మామూళ్ల లెక్కలే 'ఇన్': బి.ఎన్.రెడ్డి నగర్ లో టౌన్ ప్లానింగ్ బాగోతం!"



1సాగర్ హైవే పీపుల్ సంజీవని హాస్పిటల్ ప్రక్కన భారీ అక్రమ నిర్మాణం..

- హయత్ నగర్ సర్కిల్ 'టౌన్ ప్లానింగ్' .. బి.ఎన్. రెడ్డి నగర్ లో నిబంధనలు గాలికి!
- కోట్లు ఎగవేస్తున్న అక్రమ నిర్మాణదారులు.. లోపాయికారీ ఒప్పందాలతో అధికారుల అండదండలు
- కలెక్టర్ ఆర్డర్లు ఉన్నా పట్టించుకోని వైనం.. సెట్ బ్యాక్ లు లేవు, ఫైర్ సేఫ్టీ అసలే లేదు!

ఎల్బీనగర్, మార్చ్ 29 (భారతశక్తి) : ప్రభుత్వ నిబంధనలు అమలు చేయాల్సిన అధికారులే.. అక్రమార్కులకు కొమ్ముకాస్తుంటే, ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన కోట్ల రూపాయల ఆదాయం అధికారుల జేబుల్లోకి మళ్లుతోంది. జిహెచ్ఎంసి హయత్ నగర్ సర్కిల్ పరిధిలోని బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ ఇప్పుడు అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారింది. జీవో 118 ప్రకారం భూముల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించినా, కలెక్టర్ ద్వారా స్పష్టమైన ఆదేశాలు ఉన్నా.. స్థానిక నిర్మాణదారులు అనుమతులు తీసుకోవడానికి ససేమిరా అంటున్నారు. వీరికి టౌన్ ప్లానింగ్ అధికారుల ఆశీస్సులు మెండుగా ఉండటంతో ఇష్టారాజ్యంగా భవనాలు వెలుస్తున్నాయి. ఒకవేళ అనుమతులు తీసుకున్నా.. గృహ నిర్మాణ అనుమతులు తీసుకొని భారీ కమర్షియల్ నిర్మాణాలు చేపడుతున్నారు..

**అక్రమాల పుట్ట.. ఈ మూడు నిర్మాణాలు!**

డివిజన్ వ్యాప్తంగా పదుల సంఖ్యలో అక్రమ కట్టడాలు ఉన్నప్పటికీ, నిబంధనలను అత్యంత ఘోరంగా ఉల్లంఘిస్తూ ప్రాణాపాయ స్థితిని కలిగిస్తున్న మూడు ప్రధాన నిర్మాణాల వివరాలు 'మా' దృష్టికి వచ్చాయి.

1. ముత్తూట్ గోల్డ్ లోన్ ఎదురుగా (నెం. 63 980/B పక్కన): ఎన్జీవోస్ కాలనీ నుంచి బి.ఎన్.రెడ్డి వెళ్లే ప్రధాన రహదారిపై అపోలో ఫార్మసీ సమీపంలో ఎటువంటి అనుమతులు లేకుండానే నిర్మాణం యథేచ్ఛగా సాగుతోంది. అధికారుల కళ్లముందే ఇది జరుగుతున్నా 'మామూళ్ల' మత్తులో వారు జోగుతున్నారు.
2. విజయ్ కార్ వాషింగ్ సెంటర్ పక్కన (MIG C759): బాలయ్య బాబు బిర్యానీ సెంటర్ సమీపంలో భారీ సెల్లార్ తవ్వి నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపట్టారు. లోతైన సెల్లార్ తవ్వకాల వల్ల చుట్టుపక్కల భవనాలకు ముప్పు పొంచి ఉన్నా పట్టించుకునే నాథుడే లేడు.
3. సాగర్ హైవే పీపుల్ సంజీవని హాస్పిటల్ పక్కన (ప్లాట్ నం. 167): ఇది అక్రమాల్లో పరాకాష్ట. ఇక్కడ కేవలం G+2 రెసిడెన్షియల్ అనుమతి తీసుకుని, దానికి విరుద్ధంగా లోతైన సెల్లార్ తోడి 5 అంతస్తుల భారీ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నారు. కనీస సెట్ బ్యాక్ లు లేవు, ఫుట్ పాత్ ను ఆక్రమించారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కారు. రేపు ఏదైనా ప్రమాదం జరిగితే వందలాది మంది ప్రాణాలకు బాధ్యత ఎవరిది?

**అవినీతి 'విజయ' విహారం..**

* **వ్రాతపూర్వక ఫిర్యాదులు చేసినా... వంశీకృష్ణ 'మౌనం'!**



ఎన్జీవోస్ కాలనీ నుండి బి.యన్.రెడ్డి వెళ్లే దారిలో.. అపోలో ఫార్మసీ పక్కన ముత్తూట్ గోల్డ్ లోన్ ఆపోజిట్ 6-3-980/B ప్రక్కన



బాలయ్య బాబు బిర్యాని పక్కన విజయ్ కార్ వాషింగ్ సెంటర్ పక్కన సెల్లార్ త్రవ్వి అక్రమ నిర్మాణం చేపడుతున్నారు చర్యలు తీసుకోగలరు..

హయత్ నగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి విజయలక్ష్మి, డిప్యూటీ కమిషనర్ వంశీకృష్ణలకు స్థానిక ప్రజలు వందల సంఖ్యలో రాతపూర్వక ఫిర్యాదులు చేసినా ఫలితం శూన్యం. అక్రమ నిర్మాణదారులతో అధికారులు లోపాయికారీ ఒప్పందాలు చేసుకుని, క్షేత్రస్థాయి పరిశీలనను విస్మరిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వానికి పన్నుల రూపంలో రావాల్సిన కోట్ల రూపాయల ఆదాయాన్ని అక్రమార్కులతో కలిసి అధికారులు స్వాహా చేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**కమిషనర్ గారూ.. దృష్టి సారించండి!**

ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న ఈ అక్రమ వసూళ్ల పర్వంపై మల్కాజ్గిరి జోనల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి తక్షణమే స్పందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, అక్రమ నిర్మాణాలను కూల్చివేయడంతో పాటు, అక్రమార్కులకు సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## భారీ వాహనాలు సిటీలోకి నో ఎంట్రీ

* **మల్కాజిగిరి పోలీస్ కమీషనరేట్ పరిధిలో కొత్త నిబంధనలు**
* **ఏప్రిల్ 1 నుండి కఠినంగా నిబంధనలు అమలు**




ఎల్బీనగర్, మార్చి 29 (భారత శక్తి): మల్కాజ్గిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో భారీ వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధిస్తూ సిపి అవినాష్ మహంతి ఉత్తర్వులు జారీ చేశారు. డీసీఎం నీళ్ల ట్యాంకర్లు రెడిమిక్స్ వాహనాలు లారీలు, జేసీబీలు, ట్రాక్టర్లు, ప్రైవేట్ బస్సులు ఇతర భారీ వాహనాల రాకపోకలు ఉదయం 7.30 నుండి 11.30 గంటల మధ్య, మధ్యాహ్నం 3.30 నుండి రాత్రి 10.30 గంటల మధ్య రాకపోకలను నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రద్దీ తక్కువగా ఉండే మిగిలిన సమయంలోనే వాహనాలు ప్రయాణించడానికి అనుమతించారు. ఈ ఆంక్షలు స్కూల్ బస్సులు ఆర్టీసీ బస్సులకు వర్తించమని స్పష్టం చేశారు. బొల్లారం, తిరుమలగిరి, కార్ఖానా, బేగంపేట, బోయినపల్లి, గోపాలపురం, మారేడుపల్లి, తుకారాం గేట్, మల్కాజిగిరి, నేరేడ్మెట్, ఎల్బీనగర్, చైతన్యపురి, నాగోల్, ఉప్పల్, నాచారం, కుషాయిగూడ తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలోని అన్ని మార్గాల్లో భారీ వాహనాలకు అనుమతి ఉండదన్నారు. పదిమంది కంటే ఎక్కువ మంది ప్రయాణం చేసే ప్యాసింజర్ ఇతర గూడ్స్ వాహనాలు పివిఎన్, సిటిఓ వైఎంసీఏ, బైరామల్ గూడ ఫస్ట్ లెవెల్ రెండో లెవెల్ వంతెనల మీద అన్ని సమయాల్లో ప్రయాణాన్ని నిషేధించారు. వచ్చే ఏప్రిల్ 1వ తారీకు నుంచి ఈ నిబంధనలు అమల్లోకి వస్తాయని, అంబులెన్స్, ఫైర్ ఇంజన్లు అత్యవసర పరిస్థితుల్లో వినియోగించే ప్రభుత్వ వాహనాలకు ఈ నిబంధనలు వర్తించమని ఆయన ఉత్తర్వులు జారీ చేశారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

* **23 మందికి రూ. 17.20 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ: మధుయాష్కీ గౌడ్**



ఎల్బీనగర్, మార్చి 29 (భారత శక్తి) : పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన విధానమని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఎంతోమంది నిరుపేదలకు ఆర్థిక భరోసా కలుగుతుందని, ముఖ్యంగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందే సామాన్యులకు ఇది వరమని ఆయన పేర్కొన్నారు. ఆదివారం హయత్ నగర్ టీ నగర్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 23 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 17,20,000 విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు.

* **ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారికి అండగా..**

వివిధ అనారోగ్య సమస్యలతో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొంది, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పలువురు బాధితులు మధుయాష్కీని సంప్రదించగా, ఆయన సానుకూలంగా స్పందించి వారికి సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల పక్షాన ఉంటుందని, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే లక్ష్యంగా పని చేస్తోందని వివరించారు.

* **లబ్ధిదారుల వివరాలు:**

మొత్తం 23 మందికి మంజూరైన సహాయంలో ప్రధానంగా వనస్థలిపురానికి చెందిన నూకల కృష్ణమోహన్‌కు రూ. 5 లక్షల ఎల్ఓసీ (LOC) అందజేశారు.

* **మిగిలిన లబ్ధిదారుల వివరాలు ఇలా ఉన్నాయి:**

రూ. 60,000 పొందిన వారు: బోడ నరసింహ, గుర్రం భాస్కర్, ఈపూరి సత్యనారాయణ, పిట్టల అర్జున్ ముదిరాజ్, దొడ్డి భాగ్యలత, గుడాల నర్సింగ్ రావు, ఉగాది మల్లేష్, ఉగాది శివుడు, సుజాత పట్నాయక్, వేముల నర్సమ్మ, వాడపల్లి రాజు, షేక్ హలీమా, తోట చిన్నయ్య, మేడిశెట్టి వెంకయ్య. ఇతర లబ్ధిదారులు: రామాచారి (రూ. 50,000), కొత్త కుర్మ అభిలాష్ (రూ. 46,000), కొప్పుల ప్రేమమ్మ (రూ. 27,000), మారగోని కుమార్ గౌడ్ (రూ. 56,500), మాదాసు రాము (రూ. 50,000), మణెమ్మ (రూ. 49,000), తాళ్ల నర్సింగ్ గౌడ్ (రూ. 40,500), చక్రపాణి (రూ. 50,000). ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాంగ్రెస్ పార్టీ డివిజన్ల అధ్యక్షులు మకుటం సదాశివుడు, చెన్నగోని రవీందర్ గౌడ్, బుడ్డ సత్యనారాయణ, కుట్ల నర్సింహ యాదవ్, లింగాల కిషోర్ గౌడ్ పాల్గొన్నారు. అలాగే మహిళా కాంగ్రెస్ ఎల్బీనగర్ అధ్యక్షురాలు స్వర్ణ మాధవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నేలపాటి రామారావు, గణేష్ నాయక్, దేవాలయ కమిటీల డైరెక్టర్లు కంచర్ల కవిత, భవాని శంకర్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ మరియు నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, షరీఫ్, వినయ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.




## నేడు మిరుదొడ్డిలో రక్తదాన శిబిరం

* **యువత, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పిలుపు**
* **నైపుణ్య యూత్ ఆర్గనైజేషన్, సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ నిర్వహకులు**

సిద్దిపేట, మార్చి 29 (భారత శక్తి) : నేడు (సోమవారం) నిర్వహించే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలనీ నైపుణ్య యూత్ ఆర్గనైజేషన్, సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ నిర్వహకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రంలోని సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజు, గ్రామ సర్పంచ్ మహేశ్వరి దేవరాజు పత్రిక విలేకర్లతో మాట్లాడారు. మండలంలోని రామాలయం కల్యాణ మండపంలో నైపుణ్య యూత్ ఆర్గనైజేషన్, సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సోమవారం ఉదయం 9 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాలని వారు కోరారు. అత్యవసర సమయాల్లో మనం చేసే రక్తదానం ఒక యూనిట్ ముగ్గురి ప్రాణాలను కాపాడుతుందన్నారు. రక్తదానం చేయడం ద్వారా ఇతరుల ప్రాణాలను కాపాడడమే కాకుండా, దాతకు కూడా ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. నిర్దిష్ట వ్యవధిలో రక్తదానం చేయడం శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడుతుందన్నారు. రక్తదానం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చని, రక్తదానం మనిషి చేయగలిగే అత్యంత గొప్ప సేవ అని వారు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం అనేక ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, ప్రసవాలు వంటి సందర్భాల్లో రక్తం అవసరం అవుతుందని, ఆ అవసరాలను తీర్చడానికి స్వచ్ఛంద రక్తదాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లేశం, ఐలయ్య, విజయ్ కుమార్, సదానందం, పూస రాజు, సుధాకర్, యం రాజు తదితరులున్నారు.

## డ్వాక్రా మహిళల జాతీయ విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో పరీక్షలు

* **జవహర్ నగర్ సిఓ రాగిరోళ్ళ లక్ష్మీదేవి**



జవహర్ నగర్, మార్చ్ 29 (భారత్ శక్తి) : మహిళా సంఘాల్లో ఉన్న నిరక్షరాస్యులు అయిన వయోజన మహిళలను అక్షరాస్యులుగా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేకంగా ఉల్లాస్ (అండర్స్టాండింగ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ) పథకాన్ని అమలులోకి తెచ్చిందని జవహర్ నగర్ సి ఓ రాగిరోల్ల లక్ష్మీదేవి తెలిపారు. జాతీయ సార్వత్రిక విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా డ్వాక్రా మహిళలకు రాత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డ్వాక్రా సంఘ సి ఓ లక్ష్మీదేవి హాజరై మాట్లాడుతూ, దేశంలో ఉన్న ప్రతి మహిళ అక్షరజ్ఞానం కలిగి ఉండాలనే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ పథకాన్ని విద్యాశాఖ సెర్ఫ్ ఉమ్మడి భాగస్వామ్యంతో ఈ పథకాన్ని కొనసాగిస్తున్నారన్నారు. దశలవారీగా అమలు చేసే ఉల్లాస్ పథకంలో ముందుగా మహిళా సంఘాల్లో నిరక్షరాస్యలను గుర్తించి అక్షరాస్యులుగా చేయడంతో పాటు రెండో దశలో మధ్యలో బడి మానివేసిన వారిని గుర్తించి ఓపెన్ స్కూల్ ద్వారా నేరుగా పదవ తరగతితో పాటు వారికి ఆసక్తిని బట్టి ఆసక్తి ఉంటే ఓపెన్ ఇంటర్ డిగ్రీ చదివిస్తారు. ఆ తర్వాత వారికి స్కిల్ డెవలప్మెంట్ టెక్నికల్ కోర్సులు నేర్పించి ఉపాధి అవకాశాలు కల్పించే ప్రత్యేక కార్యక్రమమే ఈ ఉల్లాస్ పథకం. ఈ పథకాన్ని విద్యాశాఖ సేర్ఫ్ ఉమ్మడి భాగస్వామ్యంతో ఈ పథకాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. ఉల్లాస్ పథకంలో ముందుగా మహిళా సంఘాల్లో నిరక్షరాస్యలను గుర్తించి అక్షరాసులుగా చేయడంతో పాటు రెండో దశలో మధ్యలో బడి మానేసిన వారిని గుర్తించి ఓపెన్ స్కూల్ ద్వారా నేరుగా పదవ తరగతితో పాటు వారి ఆసక్తిని బట్టి వివిధ కోర్సుల్లోకి పంపిస్తారని తెలిపారు. అనంతరం 60 మంది డ్వాక్రా సంఘ మహిళలకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఎల్ఎఫ్ శోభా రెడ్డి, ఆర్పీలు పాములపర్తి సుజాత, కే పద్మ, లీలావతి, వడ్లకొండ రాజేశ్వరి, మంజుల, కళావతి, డ్వాక్రా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.